ప్రకటనల కోసం సంప్రదించండి
98483 28698

తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక

Estd : 2002

# జనంసాక్షి

www.janamsakshi.org

ఆదివారం 05.07.2026 | సంపుటి : 12 సంచిక : 346 | పేజీలు : 12 వెల : రూ. 4/-

RNI NO.TELTEL / 2013 /50370

హైదరాబాద్ | Simultaneously Published from Hyderabad & Karimnagar | ఎడిటర్ : ఎం.ఎం. రహమాన్






## నిన్న పెట్రోల్..నేడు డీజిల్

- 15% ఐసోబ్యుటనాల్ కలపడంపై కేంద్రం దృష్టి!
- చమురు దిగుమతుల భారాన్ని తగ్గించేందుకు కేంద్రం మరో ప్రయత్నం

న్యూఢిల్లీ(జనంసాక్షి):చమురు దిగుమతుల భారాన్ని తగ్గించేందుకు కేంద్రం మరో ప్రయత్నం చేస్తోంది. డీజిల్‌లో 15 శాతం ఐసోబ్యుటనాల్ కలపడంపై దృష్టి సారించింది. దేశంలో ఇంధన భద్రతను మెరుగుపరిచేందుకు, రవాణా రంగంలో కర్బన ఉద్గారాలను తగ్గించేందుకు ఇది దోహదపడుతుందని కేంద్రం భావిస్తోంది. ఈ మేరకు ప్రత్యామ్నాయ ఇంధన వ్యూహంపై కేంద్ర రోడ్డు, రవాణా శాఖ మంత్రి మిగతా 2లో..



## జూలై 20 నుంచి పార్లమెంట్

- ఆగస్ట్ 13 వరకు కొనసాగనున్న సమావేశాలు
- కేంద్రమంత్రి కిరణ్ రిజిజు వెల్లడి

న్యూఢిల్లీ,జులై4(జనంసాక్షి):పార్లమెంట్ వర్షాకాల సమావేశాల షెడ్యూల్ ఖరారయ్యింది. ఈ మేరకు పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి కిరణ్ రిజిజు సోషల్ మీడియా ఎక్స్‌లో పేర్కొన్నారు. జూలై 20 నుంచి ఆగస్టు 13 వరకు సమావేశాలు జరగనున్నట్లు తెలిపారు. కేంద్ర ప్రభుత్వ సిఫారసు మేరకు పార్లమెంట్ 2026 వర్షాకాల సమావేశాలను నిర్వహించేందుకు రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఆమోదం తెలిపారు. దేశ ప్రాధాన్యత కలిగిన కీలక అంశాలపై మిగతా 2లో..

20 ఏళ్ల క్రితం

# మిరిచ్చిన ఆశీర్వాదం ముఖ్యమంత్రిని చేసింది



- మిడ్జిల్‌లో నాటిన మొక్క..మహావృక్షమైంది
- నన్ను భుజానికెత్తుకుని ఆదరించింది
- మండలాన్ని అన్ని విధాలా అభివృద్ధి చేస్తాం

**మహబూబ్ నగర్ బ్యూరో ,జూలై4(జనంసాక్షి):** మిడ్జిల్ మండల కేంద్రంలో జిల్లా మాజీ చైర్మన్ స్వర్గీయ ధ్యాప గోపాల్‌రెడ్డి విగ్రహావిష్కరణ, బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహావిష్కరణ అనంతరం నిర్వహించిన బహిరంగ సభ‌లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి భావోద్వేగ ప్రసంగం చేశారు. ఆనాడు మిడ్జిల్ మండల ప్రజలు నాటిన మొక్క ఇవాళ మహా వృక్షమై, ప్రజలకు చేవ చేస్తోందని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. తొలిసారిగా 2006 జులై 4న మిడ్జిల్ ప్రజలు ఆశీర్వదించారని గుర్తు చేసుకు న్నారు. 20 ఏళ్ల రాజకీయ జీవితం పూర్తయిన సందర్భంగా నాగర్‌కర్నూల్ జిల్లా మిడ్జిల్ లో నిర్వహించిన కృతజ్ఞత సభలో సీఎం మాట్లాడారు. తన రాజకీయ ప్రయాణంలో కీలకమైన మండల ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. మిడ్జిల్, కల్వకుర్తి ప్రాంతాలకు గతంలోనూ గొప్ప గొప్ప నాయకులు ఉండేవారు. మిగతా 2లో..

- ప్రజాసేవ భాగ్యం దక్కడం అదృష్టం
- పాలమూరు నుంచి ఎందరో మహానుభావులు వచ్చారు
- గత బీఆర్ఎస్ పాలకులు రాష్ట్రాన్ని అప్పుల్లో ముంచారు
- కేసీఆర్‌కు 1000 ఎకరాల ఫామ్‌హౌస్ ఎలా వచ్చింది?
- మిడ్జిల్ రాజకీయ కృతజ్ఞతా సభలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రసంగం



### నిజామైన ప్రజానాయకుడు

- ప్రజల కోసం పరితపించే మనసు ఆయన సొంతం
- నిరంతరం వారి సంక్షేమమే లక్ష్యంగా పనిచేస్తున్న వ్యక్తి

సీఎంపై రేవంత్‌పై భట్టి ప్రశంసలు 2 లో..

## అప్పులపై భట్టివి తప్పుడు లెక్కలు

- ఆర్థికమంత్రిగా అబద్ధాలు మాట్లాడటం సరికాదు
- ఆయన గోబెల్స్ ప్రచారాన్ని నమ్మొద్దు
- రంకెలు వేసినంత మాత్రాన అంకెలు మారవు
- బీఆర్ఎస్ చేసిన అప్పు రూ.4.14 లక్షల కోట్లే..
- మీడియా సమావేశంలో మండిపడ్డ హరీశ్ రావు



**హైదరాబాద్,జూలై4(జనంసాక్షి):**బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన మొత్తం అప్పు రూ.5.16 లక్షల కోట్లు అని ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క చెప్పిన మాటలు అవాస్తవమని మాజీ మంత్రి, ఆ పార్టీ ఎమ్మెల్యే హరీశ్‌రావు అన్నారు. కాంగ్రెస్ చేసిన రూ.15 వేల కోట్ల అప్పును కూడా బీఆర్ఎస్ ఖాతాలో చూపారని విమర్శించారు. రంకెలు వేసినంత మాత్రాన అంకెలు మారిపోవంటూ ఘాటుగా స్పందించారు. హైదరాబాద్ లో ఆయన మీడియాతో మాట్లాడుతూ.. బీఆర్ఎస్ ప్రభుత్వం దిగిపోయేనాటికి చెల్లించాల్సిన మొత్తం అప్పు రూ.4.14 లక్షల కోట్లు మాత్రమే. కల్యాణ లక్ష్మి, కేసీఆర్ కిట్ వంటి పథకాలను కేసీఆర్ అమలు చేశారు. నిధులు లేవని కేసీఆర్ ఏనాడూ సంక్షేమ పథకాలను ఆపలేదు. ఎన్నో చేస్తామని ఆనాడు కాంగ్రెస్ నేతలు బాండ్లు రాసిచ్చారు. కాంగ్రెస్ నేతల అనుభవం స్కామ్‌లు చేసేందుకే ఉపయోగపడుతోందని విమర్శించారు. తెలంగాణ రాష్ట్ర అప్పులపై డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క అసత్యాలు చెబుతున్నారని, హామీల నుంచి ప్రజల దృష్టి మళ్లించేందుకే గోబెల్స్ ప్రచారం చేస్తున్నారని హరీశ్ రావు అన్నారు. రాష్ట్రంలో లేని అప్పులను ఉన్నట్టుగా చూపిస్తూ కాంగ్రెస్ నేతలు మిగతా 2లో..

## ప్రపంచం స్తంభించినా ఇంధన సంక్షోభాన్ని అధిగమించాం



- యుద్ధం వేళ ప్రజలను భయపెట్టే యత్నాలు జరిగాయి
- అయినా సమర్థంగా సవాళ్లను అధిగమించగలిగాం
- రాజస్థాన్‌లో గ్రీన్ రిఫైనరీని ప్రారంభించిన మోదీ

జయపుర(జనంసాక్షి):పశ్చిమాసియా సంక్షోభం వేళ దేశంలో ఇంధన సంక్షోభాన్ని విజయవంతం ఎదుర్కొన్నట్లు ప్రధాని మోడీ అన్నారు.రాజస్థాన్‌లోని బాలోత్రా జిల్లా పచ్‌పద్రాలో దేశంలోని తొలి గ్రీన్‌ఫీల్డ్ సమగ్ర రిఫైనరీ–పెట్రోకెమికల్ కాంప్లెక్స్‌ను మోడీ ప్రారంభించారు. సుమారు రూ.1.06 లక్షల కోట్ల విలువైన పెట్రోకెమికల్స్, రైల్వేలు, రహదారులు, మెట్రో, పునరుత్పాదక ఇంధనం, విద్యుత్ ప్రసార ప్రాజెక్టులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు కూడా నిర్వహించారు. ఈ సందర్భంగా మోడీ మాట్లాడుతూ.. దేశ ఇంధన భద్రత, పశ్చిమాసియా యుద్ధం సమయంలో భారత్ ఎదుర్కొన్న సవాళ్లు, వాటిని అధిగమించిన విధానంపై కీలక వ్యాఖ్యలు చేశారు. పశ్చిమాసియా యుద్ధం కారణంగా ప్రపంచ ఇంధన మార్కెట్లు తీవ్రంగా దెబ్బతిన్నాయని ప్రధాని తెలిపారు. ఈ సమయంలో భారత్‌లో ఇంధన కొరత వస్తుందని కొందరు ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేశారని ప్రతిపక్షాలను ఉద్దేశించి ఆరోపించారు. ఏప్రిల్ నుంచి జూన్ మధ్యకాలంలో అంతర్జాతీయంగా ముడి చమురు ధరలు భారీగా పెరగడంతో ప్రభుత్వ చమురు మార్కెటింగ్ సంస్థలు రూ.75 వేల కోట్లకు పైగా నష్టాన్ని భరించాయని తెలిపారు యుద్ధం సమయంలో ముడి చమురు ధర బ్యారెల్‌కు 70 డాలర్ల నుంచి 120 డాలర్లకు పెరిగిందన్నారు. కొన్ని దేశాల్లో పెట్రోల్, డీజిల్ ధరలు 40-50 శాతం పెరగడమే కాకుండా రేషన్ విధానం కూడా మిగతా 2లో..

### ఆస్ట్రేలియాకు వస్తే మోదీని చంపేస్తాం

ఆ దేశ పర్యటన వేళ ప్రధానికి ఆన్‌లైన్‌లో బెదిరింపులు! 2 లో..

## జేబులు లేని దుస్తులు.. సెల్‌ఫోన్లపై నిషేధం



- అయోధ్య విరాళాల చోరీ నేపథ్యంలో దిద్దుబాటు చర్యలు
- ఇకపై లెక్కింపులో కఠిన నిబంధనలు
- లెక్కింపు సిబ్బందికి సెల్‌ఫోన్ల నిషేధం
- జేబులు లేని దుస్తులు వేసుకునేలా ఆదేశాలు
- నిరంతరం సీసీ టీవీల పర్యవేక్షణలో నేలపై లెక్కింపు కార్యక్రమం

అయోధ్య,జూలై4(జనంసాక్షి): అయోధ్య రామ మందిరంలో విరాళాల చోరీపై దర్యాప్తు కొనసాగుతోంది. ఈ నేపథ్యంలో శ్రీరామ జన్మభూమి తీర్థ క్షేత్ర ట్రస్ట్ విరాళాల లెక్కింపు వ్యవస్థలో కఠిన నిబంధనలు అమలు చేయాలని నిర్ణయించింది. విరాళాల లెక్కింపు వ్యవస్థలో శ్రీరామ జన్మభూమి తీర్థ క్షేత్ర ట్రస్ట్ కఠిన నిబంధనలను అమల్లోకి తెచ్చింది. విరాళాలు లెక్కించే సమయంలో సిబ్బంది మొబైల్ ఫోన్లు, కెమెరాలు, బ్యాగులు, ఇతర వ్యక్తిగత వస్తువులు ఉపయోగించడంపై పూర్తి స్థాయిలో నిషేధం విధించింది. టేబుళ్లు, కుర్చీల మిగతా 2లో..

### బద్రీనాథ్ ఆలయంలోనూ ఆర్థిక అవకతవకలు

భైరవ సేన సంస్థ ఆరోపణలు • విచారణకు ఆదేశించిన ఆలయ కమిటీ 2 లో..



## క్యూర్ పరిధిలో అర్బన్ హౌసింగ్‌కు అత్యంత ప్రాధాన్యత

- రెవెన్యూ, రిజిస్ట్రేషన్ శాఖలకు ఆధునిక శాశ్వత భవనాలు నిర్మించాలి
- ప్రభుత్వ ప్రాధాన్యతల అమలులో సమన్వయంతో పనిచేయాలి
- అభివృద్ధి కార్యాక్రమాల్లో వేగం పెంచాలి
- అధికారులకు మంత్రి పొంగులేటి దిశానిర్దేశం

**హైదరాబాద్,జూలై4(జనంసాక్షి):**రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలలో వేగం పెంచాలని, ప్రభుత్వ ప్రాధాన్యతలకు అనుగుణంగా పనిచేయాలని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అధికారులను ఆదేశించారు. క్యూర్ పరిధిలో అఫర్డబుల్ ఎల్‌ఐజి అర్బన్ హౌసింగ్ స్కీమ్, సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలకు శాశ్వత భవనాల నిర్మాణంపై శనివారం సచివాలయంలోని తన కార్యాలయంలో అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆలోచనలకు అనుగుణంగా పేదల సొంతింటి కలను నెరవేర్చాలన్న సంకల్పంతో గ్రామీణ ప్రాంతాలలో చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ల పథకం విజయవంతమైంది. ఇది దేశానికే ఆదర్శంగా నిలిచింది. ఇదే స్ఫూర్తిని క్యూర్ పరిధిలో చేపట్టబోయే అఫర్డబుల్ ఎల్‌ఐజి అర్బన్ హౌసింగ్ పై కూడా చూపించాలన్నారు. క్యూర్ పరిధిలో పేదల జీవనోపాధికి ఇబ్బంది లేకుండా నియోజకవర్గాన్ని యూనిట్‌గా తీసుకొని పేదలు ప్రస్తుతం నివసిస్తున్న ప్రాంతాలకు సమీపంలో ఇండ్లు నిర్మించాలని ప్రభుత్వం నిర్ణయించింది. ప్రభుత్వ ఆలోచనల మేరకు రెవెన్యూ , హౌసింగ్ విభాగాల అధికారులు సమిష్టిగా సమన్వయంతో మిగతా 2లో..



## ఇరాన్ సుప్రీం ఖమేనీ అంత్యక్రియలు ప్రారంభం

### భారత బృందంలో బీహార్ గవర్నర్, కేంద్రమంత్రి

టెహ్రాన్,జులై4(జనంసాక్షి):అమెరికా దాడుల్లో మృతిచెందిన ఇరాన్ సుప్రీం లీడర్ అయతుల్లా అలీ ఖమేనీ అంత్యక్రియలు శనివారం అధికారికంగా ప్రారంభమయ్యాయి. అమెరికా–ఇజ్రాయెల్ సంయుక్త దాడుల్లో ఈ ఏడాది ఫిబ్రవరి 28న మరణించిన 86 ఏళ్ల ఖమేనీకి చివరి వీడ్కోలు పలికేందుకు వేలాదిగా ప్రజలు టెహ్రాన్ నగరానికి తరలివచ్చారు. దేశ జెండాతో కప్పిన ఖమేనీ పార్థివదేహాన్ని నల్ల తలపాగా ఉంచిన శవపేటికలో పెట్టి అంతిమ సందర్శనకు ఉంచారు. అమెరికా దాడుల్లో ప్రాణాలు కోల్పోయిన ఖమేనీ కుటుంబ సభ్యుల పార్థివదేహాలనూ ఆయన పక్కనే ఉంచారు. అందులో ఖమేనీ 14 నెలల మనవరాలి చిన్న శవపేటిక మిగతా 2లో..

## ఖమేనీ అంత్యక్రియల కోసం వీకాఫ్ ఇచ్చాం



- 'ఇరాన్‌ను మేం చిత్తుగా ఓడించాం
- దాంతో వారు రాజీకోసం తీవ్రంగా ప్రయత్నిస్తున్నారు
- ఖమేని అంత్యక్రియల వేళ ట్రంప్ వివాదాస్పద వ్యాఖ్యలు

**వాషింగ్టన్(జనంసాక్షి):**ఈ సమయంలో అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఇరాన్‌ను రెచ్చగొట్టేలా వ్యాఖ్యలు చేశారు. "ఇరాన్‌ను మేం చిత్తుగా ఓడించాం. దాంతో వారు రాజీకోసం తీవ్రంగా ప్రయత్నిస్తున్నారు. మనం మంచివాళ్లం కాబట్టి.. అంత్యక్రియల కోసం వీకాఫ్ ఇచ్చాం" అని సౌత్ డకోటాలో నిర్వహించిన కార్యక్రమంలో మాట్లాడారు.కాగా అలీ ఖమేనీ అంత్యక్రియల్లో కుమారుడు మొజ్తాబా ఖమేనీ కనిపించకపోవడం చర్చనీయాంశమైంది. యుద్ధం ప్రారంభమైన దగ్గరినుంచి బయటి ప్రపంచానికి కనిపించని ఆయన.. ఇప్పుడు తండ్రి అంత్యక్రియలకూ రాకపోవడం గమనార్హం. పశ్చిమాసియాలో నెలకొన్న అస్థిరతలతో భద్రతాపరమైన ఆందోళనలు కొనసాగుతున్నాయి. ఈ నేపథ్యంలోనే ఆయన తండ్రి అంత్యక్రియలకు దూరంగా ఉండాలని నిర్ణయించుకున్నారని సమాచారం.కాగా .ఫిబ్రవరి 28న అమెరికా–ఇజ్రాయెల్ నిర్వహించిన సంయుక్తదాడుల్లో 86 ఏళ్ల ఖమేనీతో పాటు ఆయన కుటుంబసభ్యులు ప్రాణాలు కోల్పోయిన సంగతి తెలిసిందే. నాలుగు నెలల అనంతరం మిగతా 2లో..

## పార్టీ పేరు మార్చుకోండి

- కవితకు ఎన్నికల సంఘం ఆదేశాలు
- అలాంటి ప్రసక్తి లేదు
- అవసరమైతే సుప్రీంను ఆశ్రయిస్తామన్న పార్టీ అధ్యక్షురాలు

**హైదరాబాద్,జులై4(జనంసాక్షి):** కల్వకుంట్ల కవిత స్థాపించిన 'తెలంగాణ రక్షణ సేన' టీఆర్ఎస్ పార్టీకి కేంద్ర ఎన్నికల సంఘం షాక్ ఇచ్చింది. కవిత కొత్త పార్టీ పేరును మార్చాలంటూ ఈసీ ఆదేశాలు జారీ చేసింది. తెలంగాణ రక్షణ సేన పేరుపై ప్రజల నుంచి అభ్యంతరాలు వెల్లువెత్తుతున్నాయని ఎలక్షన్ కమిషన్ పేర్కొంది. 15 రోజుల్లో మూడు ప్రత్యామ్నాయ పేర్లు సమర్పించాలని ఆదేశించింది. లేని పక్షంలో దరఖాస్తును మూసివేస్తామని హెచ్చరించింది. టీఆర్ఎస్ పేరును కొనసాగించేందుకు వీల్లేదంటూ కవితకు ఈసీ లేఖ రాసింది. పేరు వివాదంతో కవిత కొత్త పార్టీ రిజిస్ట్రేషన్‌కు తీవ్ర అడ్డంకులు ఏర్పడ్డాయి. దీంతో మిగతా 9లో..

ఇరాన్ దౌత్య బృందం హత్యకు ఇజ్రాయెల్ కుట్ర ..

## అవాస్తవం

- ఎప్పటిలాగే అమెరికా మీడియా నకిలీ వార్తను ప్రచురించింది
- వాస్తవాలను పక్కనబెట్టి కల్పిత కథనాలు రాసింది
- వార్తలను ఖండించిన ప్రధాని నెతన్యాహు



**టెల్‌అవీవ్,జూలై4(జనంసాక్షి):** స్పందించిన పశ్చిమాసియాలో శాంతి స్థాపన కోసం తుది ఒప్పందం ఖరారు దిశగా ప్రయత్నాలు జరుగుతోన్న వేళ.. ఇరాన్ ఉన్నతస్థాయి ప్రతినిధులే లక్ష్యంగా ఇజ్రాయెల్ హత్యా యత్నాలకు పాల్పడే అవకాశం ఉన్నట్లు వచ్చిన వార్తలు తీవ్ర చర్చనీయాంశమయ్యాయి. దీనిపై ఇజ్రాయెల్ తాజాగా స్పందించింది. అవి అవాస్తవమంటూ ఖండించింది. "ఎప్ప టిలాగే అమెరికా మీడియా నకిలీ వార్తను ప్రచురించింది. వాస్తవాలను పక్కనబెట్టి కల్పిత కథనాలు రాసింది" అని ఇజ్రాయెల్ ప్రధాని బెంజిమిన్ నెతన్యాహు కార్యాలయం దుయ్యబట్టింది. అమెరికా–ఇరాన్ మధ్య పరోక్ష చర్చలు కొనసాగుతున్న సమయంలో.. ఇరాన్ విదేశాంగ మంత్రి అబ్బాస్ మిగతా 9లో..

జనంసాక్షి
www.janamsakshi.org
ఆదివారం
05.07.2026

# మీరిచ్చిన ఆశీర్వాదం.. ముఖ్యమంత్రిని చేసింది

20 ఏళ్ల క్రితం..



హైదరాబాద్ రాష్ట్రానికి తొలి సీఎంగా చేసిన బూర్గుల రామకృష్ణారావు మహబూబ్‌నగర్ బిడ్డే. ఎంపీగా, కేంద్రమంత్రిగా దేశానికి సేవలందించిన జైపాల్‌రెడ్డి ఈ జిల్లా బిడ్డే. 2006లో జడ్పీటీసీ స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేసిన నన్ను ఇక్కడి ప్రజలు అక్కున చేర్చుకున్నారు. నాది ఈ నియోజకవర్గం కాకపోయినా.. నమ్మకంతో గెలిపించారు. మీరు నాపై పెట్టిన నమ్మకమే.. ఇవాళ నన్ను ఈ స్థాయికి తీసుకొచ్చిందని అన్నారు. మహబూబ్‌నగర్ జిల్లాలోని పలు మండలాలు 2006లో డార్క్ మండలాలుగా ఉండేవి. నా రాజకీయ జీవితంలో కీలకమైన మిడ్జిల్ మండలానికి ఏదైనా చేయాల్సిన బాధ్యత నాపై ఉంది. ఈ మండలాన్ని దత్తత తీసుకోవాలని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కను కోరుతున్నానని ప్రకటించారు. నేను ఏనాడూ పదవి, అధికారాన్ని దుర్వినియోగం చేయలేదు. వందేళ్లుగా కులగణన జరగలేదు. రాష్ట్రంలో కులగణన చేపట్టి దేశానికే దిక్సూచిగా నిలిచాం. దొర దురహంకారాన్ని మరోసారి బొందపెట్టాల్సిన అవసరం ఉందన్నారు. తెలంగాణ కోసం పోరాడిన గద్దర్ అన్నను దొర గడీ ముందు గంటల కొద్దీ నిలబెట్టారు. రాష్ట్రంలో పదేళ్లపాటు పేదలకు సొంతింటి కల నెరవేరలేదు. ఈ ప్రభుత్వం గ్రామగ్రామాన ఇందిరమ్మ ఇళ్లు నిర్మించి పేదల కలను సాకారం చేస్తోంది. రూ.70వేల కోట్ల అప్పు ఉన్న రాష్ట్రాన్ని రూ.8.50 లక్షల కోట్ల అప్పుల స్థాయికి దిగజార్చారు. కేసీఆర్ ఏ గ్రామంలోనైనా డబుల్‌బెడ్ రూమ్ ఇళ్లు ఇచ్చారా? మూడెకరాల భూమి ఇచ్చారా? కోటి ఎకరాలకు నీరు ఇచ్చారా?ఇంటికో ఉద్యోగం ఇచ్చారా? అంటూ ప్రజలను ప్రశ్నించారు. ఇసుక దోపిడీకి అడ్డువచ్చిన నేరెళ్ల దళితులను లారీలతో తొక్కించారు. పదేళ్లు తన కుటుంబానికి, బంధువులకు తప్ప.. ఎవరికైనా ఉద్యోగాలు, పదవులు వచ్చాయా అని అన్నారు. కేసీఆర్ కుటుంబం దోపిడీలు, దొంగతనాలు మళ్లీ మొదలు కావడానికి ప్రజాపాలన పోవాలా? కేసీఆర్‌కు గజ్వేల్‌లో వెయ్యి ఎకరాల ఫామ్‌హౌస్ ఎలా వచ్చిందన్నారు. కేటీఆర్, కవిత, హరీశ్‌రావుకు రూ.వేల కోట్ల విలువైన భూములు, ఫామ్‌హౌస్‌లు ఎక్కడి నుంచి వచ్చాయని రేవంత్‌రెడ్డి ప్రశ్నించారు. మిడ్జిల్ డార్క్ మండల కాదు.. వెలుగు రేఖ అని నిరూపించాలన్నారు. 2006లో జెడ్పీటీసీగా తనపై పోటీ చేసిన రబ్బానీకి ప్రభుత్వ పదవి ఇస్తామని చెప్పారు. పేదల మధ్య పెరిగిన తనకు పేదల కష్టాలు, సమస్యలు తెలుసని అన్నారు. కానీ దొరలకు గ్రామాల్లోని సమస్యలను పరిష్కరించాలనే ఆలోచన ఉండదన్నారు. అన్ని గ్రామాల్లో సమస్యలు పరిష్కారమైతే దేశం అభివృద్ధి చెందుతుందన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటి సిఎం భట్టి విక్రమార్క,ఎంపి మల్లు రవి, జితేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

### ప్రజల గుండెల్లో సుస్థిర స్థానం ఏర్పరచుకుంటా..

**20 ఏళ్ల రాజకీయ ప్రస్థానంపై సీఎం రేవంత్ భావోద్వేగ పోస్ట్**

హైదరాబాద్,జులై4(జనంసాక్షి):ఇరవై ఏళ్ల రాజకీయ ప్రస్థానం తన జీవితంలో ప్రత్యేక అధ్యాయమని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అభివర్ణించారు. తన రెండు దశాబ్దాల రాజకీయ ప్రస్థానం గురించి ఎక్స్‌లో భావోద్వేగ పోస్ట్ చేశారు. ఈ 20సంవత్సరాల ప్రయాణం ఎన్నో విజయాలు, మరెన్నో సవాళ్లు... ప్రజా సమస్యలపై నిరంతర పోరాటం...అధికారంలో ఉన్నా, ప్రతిపక్షంలో ఉన్నా ప్రజలతోనే తన అనుబంధాన్ని కొనసాగించినట్లు తెలిపారు. మిడ్జిల్‌లో సాధారణ రాజకీయ కార్యకర్తగా ప్రారంభమైన తన ప్రయాణం, ఇవాళ రాష్ట్ర ముఖ్యమంత్రిగా, ప్రజల గుండెల్లో 'రేవంతన్న'గా నిలిచే స్థాయికి చేరడం వెనుక ప్రజల విశ్వాసమే కారణమని సీఎం పేర్కొన్నారు. లక్షల అక్షరాలతో రాసినా... కోట్ల పదాలతో చెప్పినా... ఈ రెండు దశాబ్దాల ప్రజా జీవితం ఒక మధుర జ్ఞాపకమని పేర్కొన్న రేవంత్ రెడ్డి... ప్రతి సందర్భంలో, ప్రతి సంఘటనలో, ప్రతి సంఘర్షణలో తనతో కలిసి నడిచిన ప్రజలు, కార్యకర్తలు, ఆత్మీయులు, మిత్రులు, శ్రేయోభిలాషులకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ఇదే స్ఫూర్తితో ప్రజలకు మరింత సేవ చేయాలనే సంకల్పంతో ముందుకు సాగుతానని రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. తెలంగాణ పునర్నిర్మాణంలో శ్రామికుడిగా, ప్రజల ఆకాంక్షలను నెరవేర్చే సేవకుడిగా తన బాధ్యతను నిర్వర్తిస్తానని హామీ ఇచ్చారు. ముఖ్యమంత్రిగా మాత్రమే కాకుండా...'రేవంతన్న'గా ప్రజల హృదయాల్లో తన స్థానాన్ని మరింత సుస్థిరం చేసుకుంటానని భావోద్వేగంగా పేర్కొన్నారు.

### నిజమైన ప్రజానాయకుడు

నాగర్‌కర్నూలు,జులై4(జనంసాక్షి): తనను ఆదరించిన ప్రజల దీవెన పొందాలని, వారికి కృతజ్ఞతలు తెలపాలని వచ్చిన సిఎం రేవంత్ రెడ్డిది పెద్ద మనసని డిప్యూటి సిఎం భట్టి విక్రామార్క అన్నారు. ప్రజలకు సేవ చేయాలన్న తపన, పేదలను ఆదుకోవాలన్న ఆకాంక్ష రేవంత్ రెడ్డిలో ఉన్నాయని అన్నారు. రేవంత్‌ను దగ్గరగా చూసిన వ్యక్తిగా ఆయనలో ఉదాత్తమైన ఆశయాలు ఉన్నాయన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి 20 ఏళ్ల రాజకీయ ప్రస్థానాన్ని పూర్తి చేసుకున్న సందర్భంగా మిడ్జిల్‌లో ఏర్పాటు చేసిన భారీ బహిరంగ సభలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మాట్లాడారు. రెండు దశాబ్దాల క్రితం తనను జడ్పీటీసీగా దీవించిన ఈ ప్రాంత ప్రజల చెంతకు, నేడు రాష్ట్ర ముఖ్యమంత్రిగా మారి కృతజ్ఞతలు చెప్పుకోవడానికి రావడం రేవంత్ రెడ్డి ఉన్నతమైన సంస్కారానికి నిదర్శనమని కొనియాడారు. కేవలం అధికారుల సలహాలకే పరిమితం కాకుండా, పేదోడి కష్టాలు స్వయంగా తెలిసిన నాయకుడిగా రేవంత్ రెడ్డి క్షేత్రస్థాయిలో అద్భుతమైన ప్రజాపాలన అందిస్తున్నారని, ప్రకృతి కూడా ఆశీర్వదించేంత మంచి సంకల్పంతో ఆయన నిరంతరం ప్రజల కోసమే పరితపిస్తున్నారని భట్టి విక్రమార్క పేర్కొన్నారు. రాష్ట్రంలో ఆకలి లేని సమాజమే లక్ష్యంగా కోటి పదిహేను లక్షల కుటుంబాలకు సన్నబియ్యం పంపిణీ చేయాలని ముఖ్యమంత్రి తీసుకున్న నిర్ణయం చారిత్రాత్మకమని, అలాగే 27 లక్షల మంది విద్యార్థులకు పాఠశాలల్లో పౌష్టికాహారం అందించడం ప్రజల పట్ల ఆయనకున్న నిబద్ధతను చాటుతోందని భట్టి విక్రమార్క వివరించారు. నిరుపేదలకు అండగా ఇందిరమ్మ ఇళ్లు, మహిళల ఆర్థిక స్వావలంబన కోసం అక్కాచెల్లెమ్మలకు వడ్డీ లేని రుణాలు అందిస్తూ ప్రజా సంక్షేమమే అజెండాగా ఈ ప్రభుత్వం ముందుకు సాగుతోందన్నారు. గత పాలకుల హయాంలో నిరంతరం భయంతో బతికిన తెలంగాణ ప్రజలకు, నేడు నిజమైన స్వేచ్ఛా స్వతంత్ర జీవనాన్ని ప్రసాదించిన ధీశాలి రేవంత్ రెడ్డి అని డిప్యూటీ సీఎం కొనియాడారు.

## నిన్న పెట్రోల్..నేడు డీజిల్

నితిన్ గడ్కరీ వ్యాఖ్యానించారు."డీజిల్‌తో ఇథనాల్‌ను నేరుగా కలపడం సాధ్యం కాదు. అందుకే ఇథనాల్ నుంచి ఐసోబ్యుటనాల్ తయారీకి కృషి చేస్తున్నాం. ఇది డీజిల్‌కు ప్రత్యామ్నాయంగా మారుతుంది. డీజిల్‌లో 15 శాతం ఐసోబ్యుటనాల్ కలపడంపై ప్రభుత్వం పనిచేస్తోంది. ఇంధనం స్వయం సమృద్ధికి ఇది కీలక అడుగుగా మారనుంది" అని ఆయన అన్నారు. ఇందుకు సంబంధించిన పైలట్ ప్రాజెక్టు కూడా ప్రోత్సాహకర ఫలితాలు ఇచ్చిందన్నారు. 100 శాతం ఇథనాల్, ఐసోబ్యుటనాల్‌తో నడిచే రెండు రకాల ఇంధనాలను తయారు చేశామని, ఇందుకు ఇంజిన్‌లు కూడా సపోర్టు చేస్తాయన్నారు. కాగా, భవిష్యత్తు జీవ ఇంధనంగా ఐసోబ్యుటనాల్ మాంనుందని సంబంధిత అధికారులు ఆశిస్తున్నారు. ఇతర బయో ఫ్యూయెల్స్ కంటే తక్కువ కర్బన ఉద్గారాలు వెలువడటం, ఇంజిన్ నాణ్యత మెరుగవ్వడమే ఇందుకు కారణం. దీంతో దేశీయంగా జీవ ఇంధనాల డిమాండ్ పెరగడంతో ముడి చమురు దిగుమతులను తగ్గించుకోవచ్చు. విదేశీ మారక ద్రవ్యం ఆదా అవుతుంది. పంట వ్యర్థాల నుంచి ఐసోబ్యుటనాల్‌ను ఉత్పత్తి చేయొచ్చు కాబట్టి.. రైతులూ అదనపు ఆదాయాన్ని ఆర్జిస్తారు.

## జూలై 20 నుంచి పార్లమెంట్

అర్థవంతమైన చర్చలు, సమగ్ర చర్చోపచర్చలు, నిర్ణయాలు తీసుకునేందుకు ఈ సమావేశాలు వేదిక కానున్నాయని కేంద్ర ప్రభుత్వం తెలిపింది. ఇక ఈ సమావేశాల్లో పలు కీలక బిల్లులను ప్రభుత్వం ప్రవేశపెట్టే అవకాశముండగా దేశ ఆర్థిక వ్యవస్థ, జాతీయ భద్రత, అభివృద్ధి కార్యక్రమాలు, ప్రజా సంక్షేమం, ఇతర సమకాలీన అంశాలపై కూడా ఇరు సభల్లో విస్తృతంగా చర్చలు జరిగే అవకాశం ఉంది. అలాగే ప్రతిపక్ష పార్టీలు కూడా వివిధ ప్రజా సమస్యలను సభలో ప్రస్తావించే అవకాశముంది. ఇటీవలి పరిణామాలు, దేశీయ, అంతర్జాతీయ అంశాలతో పాటు పలు రాష్ట్రాలకు సంబంధించిన సమస్యలను కూడా ప్రతిపక్ష పార్టీలు ఈ సమావేశాల్లో ప్రస్తావించే అవకాశం ఉందని రాజకీయ వర్గాలు భావిస్తున్నాయి. మరోవైపు ప్రభుత్వం కూడా తన కీలక విధానాలు, సంస్కరణలు, అభివృద్ధి కార్యక్రమాలకు సంబంధించిన అంశాలను సభ ముందుకు తీసుకురానుంది. స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు ముందు ముగియనున్న ఈ సమావేశాల్లో పలు కీలక నిర్ణయాలు, చర్చలు జరిగే అవకాశముందని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. వర్షాకాల సమావేశాల్లో ఎన్డీఏ ప్రభుత్వం పలు కీలక బిల్లులను ప్రవేశపెట్టేందుకు సిద్ధమవుతోంది. ముఖ్యంగా రెండు రాజ్యాంగ సవరణ బిల్లులను తీసుకురానున్నట్లు తెలుస్తోంది. 131వ రాజ్యాంగ సవరణ బిల్లు మహిళా రిజర్వేషన్, నియోజకవర్గాల పునర్విభజనను సవరణలతో మళ్లీ ప్రవేశపెట్టే అవకాశం ఉంది. ఈ బిల్లులో లోక్‌సభ, రాష్ట్ర అసెంబ్లీల సభ్యుల సంఖ్యను 50 శాతం పెంచే ప్రతిపాదన కూడా ఉండొచ్చని సమాచారం. ఇక ప్రతిపక్షాలు కేంద్ర ప్రభుత్వాన్ని పలు అంశాలపై నిలదీయడానికి సిద్ధమవుతున్నాయి. ముఖ్యంగా నీట్ ప్రశ్నాపత్రం లీక్ వ్యవహారం, అయోధ్య రామమందిర విరాళాల దుర్వినియోగం ఆరోపణలు, పెట్రోల్, డీజిల్ ధరల పెరుగుదల, ద్రవ్యోల్బణం, నిరుద్యోగ సమస్య వంటి అంశాలపై కేంద్రాన్ని ఇరుకున పెట్టేందుకు వ్యూహరచన చేస్తున్నట్లు సమాచారం. దీంతో ఈసారి పార్లమెంట్ వర్షాకాల సమావేశాలు హాట్ హాట్‌గా జరిగే సూచనలు కనిపిస్తున్నాయి.

## క్యూర్ పరిధిలో అర్బన్ హౌసింగ్‌కు అత్యంత ప్రాధాన్యత

పనిచేయాలని సూచించారు. వీలైనంత త్వరితగతిన పేదలకు ఇళ్లు అందించే విధంగా స్థానిక పరిస్థితులకు అనుగుణంగా ఇప్పటికే ఖరారైన స్థలాలలో పొజిషన్ తీసుకొని ఇళ్ల నిర్మాణాలకు అవసరమైన కార్యాచరణను వేగవంతంగా రూపొందించాలి. ఇంకా కొన్ని నియోజకవర్గాలలో స్థలాలను గుర్తించి తక్షణమే ఖరారు చేయాలి. క్యూర్ పరిధిలోని 26 నియోజకవర్గాలకు గాను ప్రతి నియోజకవర్గంలో తొలి విడతలో 500 ఇళు నిర్మిస్తున్నాం. ఈ ఇళ్లకు సంబంధించి టెండర్లను వీలైనంత త్వరలో ఖరారు చేస్తాం అని అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా పది ఆర్డీవో, 107 తహశీల్దార్, స్టాంప్స్ / రిజిస్ట్రేషన్‌కు సంబంధించి రెండు డిఐజి , నాలుగు జిల్లా సబ్ రిజిస్ట్రార్ 52 సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలకు శాశ్వత భవనాలు నిర్మిస్తున్నాం. ఈ భవనాలన్నీ ఒకే డిజైన్‌లో ఉంటాయన్నారు. ఈ భవనాలన్నీ ఒకే నమూనాలో, ఆధునిక సదుపాయాలతో, ప్రజలకు సౌకర్యవంతంగా ఉండేలా నిర్మిస్తున్నాం. భవిష్యత్ అవసరాలను దృష్టిలో ఉంచుకుని విద్యుత్ ఆదా, పర్యావరణ పరిరక్షణ లక్ష్యాలతో సోలార్ పార్కింగ్ సదుపాయాలు కల్పిస్తాం' అని మంత్రి పొంగులేటి తెలిపారు. ఈ సమావేశంలో హౌసింగ్ కార్యదర్శి వి.పి. గౌతమ్, స్టాంప్స్ / రిజిస్ట్రేషన్ ఐజీ రాజీవ్ గాంధీ హనుమంతు తదితరులు పాల్గొన్నారు.

## ఇరాన్ సుప్రీం ఖమేనీ అంత్యక్రియలు ప్రారంభం

అందరి మనసులను కలచివేస్తోంది. ఆ చిన్నారి శవపేటిక పక్కనే ఆమె ఫొటోను కూడా ఉంచారు. వారం రోజుల అంతిమ సంస్కారాల్లో భాగంగా శుక్రవారం సాయంత్రమే ఖమేనీ పార్థివదేహం టెహ్రాన్‌కు చేరుకుంది. దీంతో గ్రాండ్ మొసల్లా ప్రాంగణం వెలుపల భారీ సంఖ్యలో అభిమానులు, మద్దతుదారులు బారులు తీరారు. శనివారం ఉదయం గ్రాండ్ మొసల్లా ద్వారాలు తెరవగానే వేలాది మంది లోపలికి ప్రవేశించి ఖమేనీకి కన్నీటి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎర్ర జెండాలు చేతబట్టి వచ్చిన మద్దతుదారులు అమెరికాకు వ్యతిరేకంగా నినాదాలు చేసారు. వారి నినాదాలతో గ్రాండ్ మొసల్లా ప్రాంగణం మార్మోగిపోతోంది. 'నా ప్రియమైన నాయకుడికి వీడ్కోలు చెప్పేందుకు వచ్చాను. ఇలాంటి రోజు వస్తుందని ఎన్నడూ ఊహించ లేదు. ఈ విషాదాన్ని చూడకముందే నేను చనిపోయి ఉంటే బాగుండేది' అంటూ ఓ యువకుడు భావోద్వేగానికి గురయ్యాడు. కాగా, రాబోయే మూడు రోజుల్లో ఒక్క టెహ్రాన్‌లోనే 1.5 నుంచి 2 కోట్ల మంది వరకు ఖమేనీ అంత్యక్రియల్లో పాల్గొనే అవకాశం ఉందని ఇరాన్ అధికారులు అంచనా వేస్తున్నారు.మరోవైపు ఇరాన్ పార్లమెంట్ స్పీకర్, అమెరికాతో చర్చలకు ప్రధాన ప్రతినిధిగా వ్యవహరించిన మహమ్మద్ బాఘర్ ఘాలిబాఫ్ సహా పలువురు ప్రముఖులు ఖమేనీకి నివాళులర్పించారు. తాజా దాడుల్లో మరణించిన రివల్యూషనరీ గార్డ్స్ మాజీ చీఫ్ స్థానంలో నియమితులైన అహ్మద్ వాహిదీ కూడా అంతిమ సంస్కారాల్లో పాల్గొన్నారు. భారత్ తరఫున బిహార్ గవర్నర్ సయ్యద్ అటా హస్నైన్, విదేశాంగ శాఖ సహాయ మంత్రి పబిత్ర మార్గరిటా ఈ కార్యక్రమాలకు హాజరయ్యారు. కాగా, సోమవారం వరకు ఖమేనీ పార్థివదేహాన్ని టెహ్రాన్‌లో ప్రజల సందర్శనార్థం ఉంచనున్నారు. అనంతరం నగరంలో భారీ అంతిమయాత్ర నిర్వహిస్తారు. మంగళవారం నాడు పవిత్ర నగరమైన ఖోమ్‌కు, బుధవారం ఇరాక్‌లోని పవిత్ర ప్రాంతాలకు తీసుకెళ్తారు. గురువారం నాడు ఈశాన్య ఇరాన్‌లోని ఖమేనీ స్వస్థలమైన మష్హద్‌లో ప్రభుత్వ లాంఛనాలతో అంత్యక్రియలు నిర్వహించనున్నారు.

## ఖమేనీ అంత్యక్రియల కోసం వీకాఫ్ ఇచ్చాం

వీరి అంతిమసంస్కారాలను నిర్వహిస్తున్నారు. ఇరాన్, ఇరాక్‌లోని ఐదు నగరాల్లో ఏడు రోజులు పాటు ఈ అంత్యక్రియలు జరగనున్నాయి. ఖమేనీ పార్థివ దేహాన్ని ఆయన సొంత పట్టణం ఇరాన్‌లోని మషహద్‌లో ఈనెల 9న ఖననం చేయనున్నారు. ఈ రోజు ఆయన భౌతికకాయాన్ని ప్రజల సందర్శనార్థం ఉంచారు. ఆయనకు శ్రద్ధాంజలి ఘటించేందుకు వేలాది మంది తరలివచ్చారు. వారంతా ప్రతీకారానికి గుర్తుగా ఎర్రజెండాలను పట్టుకొని.. 'డెత్ ఆఫ్ అమెరికా' అంటూ నినాదాలు చేసినట్లు మీడియా కథనాలు వెల్లడించాయి. కాగా.. ఖమేనీతో సన్నిహితంగా పనిచేసిన నాయకులు ఉద్వేగానికి గురయ్యారు. విదేశాంగమంత్రి అబ్బాస్ అరాగ్చీ, పార్లమెంట్ స్పీకర్ ఘాలిబఫ్ ఆయన్ను గుర్తుచేసుకొని కన్నీళ్లు పెట్టుకున్నారు.

## అప్పలపై భట్టివి తప్పుడు లెక్కలు

గోబెల్స్ ప్రచారం చేస్తున్నారని ఆయన మండిపడ్డారు. ప్రభుత్వం ఎదుర్కొంటున్న వైఫల్యాల నుంచి, తమపై జరుగుతున్న డ్యామేజ్ నుంచి తప్పించుకునేందుకే భట్టి విక్రమార్క ఇప్పుడు కొత్త డ్రామాలకు తెరలేపారని, అందులో భాగమే ఇలా మాట్లాడుతున్నారని హరీశ్ రావు ఎద్దేవా చేశారు. ఎన్నికల ముందు ప్రజలను ఆకట్టుకోవడానికి కాంగ్రెస్ నేతలు అడ్డగోలుగా హామీలు ఇచ్చారు. అధికారంలోకి వచ్చాక వాటిని అమలు చేయలేక చేతులెత్తేస్తూ ఇలాంటి కుంటిసాకులను చెబుతున్నారు. ప్రజలను నమ్మించి ఓట్లు రాబట్టుకునేందుకే ఆనాడు గ్యారంటీ కార్డులు పంచారు. తీరా ఇప్పుడు వాటిని అమలు చేయాల్సి వచ్చేసరికి రోజుకో మాట, పూటకో సాకు చెబుతూ కాలయాపన చేస్తున్నారు. కాంగ్రెస్ నేతలు కోపంతో ఊగిపోయినంత మాత్రాన వాస్తవాలు మారిపోవు. ఇచ్చిన హామీల నుంచి ప్రజల దృష్టిని మళ్లించేందుకే కాంగ్రెస్ ఈ విధమైన రాజకీయ ఎత్తుగడలు వేస్తోందని అన్నారు.

## తెలంగాణకు 'ఆరెంజ్' అలర్ట్

– నేడ, రేపు పలు జిల్లాలకు అతి భారీ వర్ష సూచన

హైదరాబాద్: రాష్ట్రంలో శని, ఆదివారాల్లో ఆదిలాబాద్, కుమురంభీం ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, నిజామాబాద్, జగిత్యాల, పెద్దపల్లి జిల్లాల్లో అక్కడక్కడ భారీ నుంచి అతిభారీ వర్షాలు కురిసే అవకాశాలు ఉన్నాయని వాతావరణ శాఖ హెచ్చరించింది. ఈ జిల్లాలకు 'ఆరెంజ్' రంగు హెచ్చరికలు జారీ చేసింది. రాజన్న సిరిసిల్ల, కరీంనగర్, జయశంకర్ భూపాలపల్లి, ములుగు, భద్రాద్రి కొత్తగూడెం, మహబూబాబాద్, మెదక్, కామారెడ్డి జిల్లాల్లో పలు చోట్ల భారీ వర్షాలు కురుస్తాయని పేర్కొంది. వాయవ్య బంగాళాఖాతం పరిసర ప్రాంతం, ఒడిశా–పశ్చిమబెంగాల్ తీరాల్లో అల్పపీడనం ఏర్పడినట్లు వాతావరణ శాఖ సూచించింది. మరోవైపు శుక్రవారం రాష్ట్రంలో పలు జిల్లాల్లో ఓ మోస్తరు వర్షాలు కురిశాయి. ఈ నెల రెండో వారంలో మాత్రమే రాష్ట్ర వ్యాప్తంగా సాధారణం కన్నా అధికంగా వర్షాలు కురిసే అవకాశాలు ఉన్నాయని వాతావరణ శాఖ తెలిపింది. ఈ నెల 3 నుంచి 9 వరకు సాధారణ స్థాయిలో వర్షాలు కురుస్తాయని, 10 నుంచి 16 మధ్య సాధారణం కన్నా ఎక్కువగా వానలు పడతాయని పేర్కొంది.

## సీఎం రేవంత్‌కు బండి శుభాకాంక్షలు

హైదరాబాద్,జులై4(జనంసాక్షి): ప్రజా జీవితంలో రెండు దశాబ్దాలు పూర్తి చేసుకున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కేంద్ర మంత్రి బండి సంజయ్ శుభాకాంక్షలు తెలియజేశారు. శనివారం మీడియాతో మాట్లాడుతూ.. కేసీఆర్, రేవంత్‌రెడ్డి ఇద్దరూ కూడా కష్టపడి పైకొచ్చినవారే అని అన్నారు. సీఎం రేవంత్ 6 గ్యారంటీలు అమలు చేయాలని కోరారు. సర్ పేరుతో కాంగ్రెస్ ప్రభుత్వం కుట్ర చేస్తోందని ఆరోపించారు.హిందువుల ఓట్లను తొలగించే కుట్ర జరుగుతోందని కేంద్ర మంత్రి విమర్శించారు. ఇదే జరిగితే తెలంగాణలో హిందువులే మైనారిటీలయ్యే ప్రమాదం ఉందన్నారు. మజ్లిస్‌తో కుమ్మక్కై హిందువుల ఓట్లు తొలగించే కుట్ర జరుగుతోందని మండిపడ్డారు. అధికారులకు ప్రభుత్వం సహకరించడం లేదని బండి సంజయ్ పేర్కొన్నారు.

## సీమాంతర ఉగ్రవాదంపై కేంద్రం ఉక్కుపాదం

సీమాంతర ఉగ్రవాదంపై కేంద్రం ఉక్కుపాదం మోపుతోంది. దానిలో భాగంగా పాకిస్థాన్ కేంద్రంగా నడుస్తోన్న జైషే మహమ్మద్, లష్కరే తయ్యిబా, అనుబంధ ఉగ్రసంస్థలకు చెందిన 23 మంది ఆపరేటివ్స్‌ను ఉగ్రవాదులుగా ప్రకటించింది. చట్టవిరుద్ధ కార్యకలాపాల నిరోధక చట్టం కింద వారిని ఉగ్రవాదులుగా పరిగణించినట్లు కేంద్ర హోంమంత్రిత్వ శాఖ శనివారం నోటిఫై చేసింది జమ్మూకశ్మీర్‌లో దాడులకు ప్రణాళికలు, డ్రోన్లతో ఆయుధాల సరఫరా, చొరబాట్లు, టెర్రర్ రిక్రూట్‌మెంట్ వంటి వాటిల్లో వారికి ప్రమేయం ఉందని పేర్కొంది.ఉపా చట్టం ప్రకారం.. ఒక వ్యక్తికి ఉగ్రవాద కార్యకలపాల్లో ప్రమేయం ఉందని భావిస్తే, వారిని ఉగ్రవాదిగా ప్రకటించే అధికారం కేంద్రానికి ఉంది. దాంతో వారి లావాదేవీలను నిలిపివేయడానికి, ఆస్తులను జప్తు చేయడానికి జాతీయ దర్యాప్తు సంస్థకు వీలు కలుగుతుంది. 2019లో చేసిన సవరణలతో వ్యక్తులను ఉగ్రవాదులుగా ప్రకటించడానికి అవకాశం ఏర్పడింది. అందుకు ముందు గ్రూప్‌లను మాత్రమే ఉగ్రవాద సంస్థల జాబితాలో చేర్చేవారు. కాగా, ఈ 23 మందితో కలిపి ప్రకటిత ఉగ్రవాదుల సంఖ్య 80కి చేరింది.

## ఉల్లి రైతులకు తీపికబురు

న్యూఢిల్లీ,జూలై4(జనంసాక్షి): ఉల్లి రైతులకు కేంద్ర ప్రభుత్వం శుభవార్త చెప్పింది. ఉల్లి కనీస మద్దతు ధరను 13 శాతం మేర పెంచింది. తాజా పెంపుతో క్వింటాలు ఉల్లి ధర రూ.1,875 నుంచి రూ.2,125కు పెరిగింది. ఉల్లి సేకరణను పెంచేందుకు, రైతులకు లాభం చేకూర్చేందుకు కేంద్రం ఈ నిర్ణయం తీసుకుంది. ఈ పెంపు తక్షణం అమల్లోకి వస్తుందంటూ తాజాగా ప్రకటన విడుదల చేసింది. ఈ సీజన్‌లో కేంద్రం ఉల్లి ధరను పలుమార్లు పెంచింది. ఉల్లి బఫర్ స్టాక్ సేకరణ మందకొడిగా సాగుతున్న నేపథ్యంలో కేంద్రం ఉల్లి కనీస మద్దతు ధరను పలుమార్లు పెంచింది. జాతీయ మీడియా కథనాల ప్రకారం, జూన్ 1 నాటికి కేవలం 2 వేల టన్నుల ఉల్లినే ప్రభుత్వం సేకరించగలిగింది. దీంతో, పలుమార్లు ధరలను పెంచింది. ఉల్లి ధర కేజీకి రూ.12.7 నుంచి రూ.15.80కు పెంచుతూ మే 22న ఆదేశాలు జారీ చేసింది. జూన్ 13న ధరను కేజీకి రూ.16.50కు పెంచింది. జూన్ 20న కిలో ఉల్లిపాయల ధరను రూ.18.75కు పెంచింది. వ్యవసాయ శాఖ అంచనాల ప్రకారం, 2025–26లో ఉల్లిపాయల ఉత్పత్తి 307.33 లక్షల టన్నులకు చేరుకుంటుందది. 2024–25 మధ్య కాలంలో 307.67 లక్షల టన్నుల ఉల్లిపాయల సేకరణ జరిగింది.

## ముంబైకి రెడ్ అలర్ట్

**ముంబై:**మహారాష్ట్రలో జోరు వానలు కొనసాగుతున్నాయి. భివాండీ, ముంబయిని భారీ వర్షాలు ముంచెత్తుతున్నాయి. గత 24 గంటల్లో ముంబయిలోని పలు ప్రాంతాల్లో 10 సెం.మీ. మేర వర్షపాతం నమోదైనట్లు వాతావరణ విభాగం తెలిపింది. రహదారులు చెరువులను తలపిస్తున్నాయి. ఇవాళ భారీ వర్షం కురిసే అవకాశం ఉందని ఐఎండీ రెడ్ అలర్ట్ జారీ చేసింది. ఈ నేపథ్యంలో పాఠశాలలు, కళాశాలలకు మధ్యాహ్నం నుంచి సెలవు ప్రకటించారు. అత్యవసరమైతేనే బయటకు రావాలని బృహన్ ముంబయి కార్పొరేషన్ సూచించింది.

## ప్రపంచం స్థంభించినా ఇంధన సంక్షోభాన్ని అధిగమించాం

న్‌లో గ్రీన్ రిఫైనరీని ప్రారంభించిన ప్రధాని మోడీ అమలు చేశారని చెప్పారు. అయితే భారత్‌లో మాత్రం ఒక్కరోజు కూడా ఇంధన కొరత తలెత్తలేదని స్పష్టం చేశారు. సంక్షోభానికి ముందు భారత్ కేవలం 25–26 దేశాల నుంచే ఇంధనం దిగుమతి చేసుకునేదని.. కానీ యుద్ధం ప్రారంభమైన తర్వాత భారత దౌత్యపరమైన ప్రయత్నాల వల్ల 40కిపైగా దేశాల నుంచి చమురు, ఇంధనం దిగుమతి చేసుకున్నామని ప్రధాని వెల్లడించారు. దేశ ప్రయోజనాలు, ప్రజల సంక్షేమమే భారత్‌కు అత్యంత ప్రాధాన్యం అనే సందేశాన్ని ప్రపంచానికి ఇచ్చామని అన్నారు. దేశవ్యాప్తంగా పైప్ ద్వారా సహజ వాయువు కనెక్షన్లను వేగంగా విస్తరించామని, 11 లక్షలకుపైగా కుటుంబాలకు కొత్త పీఎన్‌జీ కనెక్షన్లు అందించామని ప్రధాని వెల్లడించారు.మార్కెట్ అంచనాల ప్రకారం గృహ వినియోగ ఎల్పీజీ సిలిండర్ ధర రూ.2,000 వరకు చేరే అవకాశం ఉన్నప్పటికీ.. ప్రస్తుతం రూ.950 లోపే అందిస్తున్నామని పేర్కొన్నారు. పశ్చిమాసియా యుద్ధం 21వ శతాబ్దంలోనే అతిపెద్ద ఇంధన సంక్షోభానికి కారణమైందన్నారు. సమస్యను ముందుగానే అంచనా వేసి సరైన నిర్ణయాలు తీసుకున్నాం. దేశ వనరులను సమర్థంగా వినియోగించాం. దౌత్య శక్తిని సానుకూలంగా ఉపయోగించాం. అందుకే భారత్ ఈ సంక్షోభాన్ని విజయవంతంగా అధిగమించిందని చెప్పారు. ఇర పచ్‌పద్రా రిఫైనరీతో భారత్ ప్రపంచంలో నాలుగో అతిపెద్ద రిఫైనింగ్ దేశంగా మరింత బలోపేతమవుతోందని ప్రధాని తెలిపారు. ఈ సమగ్ర ర్గి÷నైరీకి ఏడాదికి 2.4 మిలియన్ మెట్రిక్ టన్నుల పెట్రోకెమికల్ ఉత్పత్తి సామర్థ్యం ఉందన్నారు. ఇది దేశ ఇంధన భద్రతను పెంచడంతో పాటు పెట్రోకెమికల్ రంగంలో స్వయం సమృద్ధికి దోహదపడుతుందని.. వేలాది మందికి ఉపాధి అవకాశాలు కల్పిస్తుందని కేంద్ర ప్రభుత్వం పేర్కొంది. అదనంగా జైపూర్ మెట్రో రెండో దశ, రైల్వే డబ్లింగ్ ప్రాజెక్టులు, జాతీయ రహదారులు, బికానేర్ సోలార్ పార్కులు, విద్యుత్ ప్రసార లైన్లు సహా పలు అభివృద్ధి ప్రాజెక్టులను కూడా ప్రధాని దేశానికి అంకితం చేశారు.

### భారత్, అమెరికా భాగస్వామ్యం కొత్త శిఖరాలకు చేరాలి: మోదీ

అమెరికాకు స్వాతంత్ర్యం వచ్చి 250 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా భారత ప్రధాని నరేంద్ర మోదీ కీలక వ్యాఖ్యలు చేశారు. ఈ సందర్భంగా అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌తో పాటు ఆ దేశ ప్రజలకు యావత్ భారతావని తరఫున హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. ఈ చారిత్రక సందర్భంలో భారత్ అమెరికా సంబంధాలు కేవలం వ్యూహాత్మక భాగస్వామ్యానికి మాత్రమే పరిమితం కావని, ప్రజాస్వామ్య విలువలు, రూల్ ఆఫ్ లా, ప్రజల సామర్థ్యంపై ఉన్న విశ్వాసం రెండు దేశాల్ని మరింత దగ్గర చేసిందని పేర్కొన్నారు. ఈ మేరకు సోషల్ మీడియా ప్లాట్‌ఫాం ఎక్స్‌లో పోస్ట్ చేశారు..

## ఆస్ట్రేలియాకు వస్తే మోదీని చంపేస్తాం

న్యూఢిల్లీ(జనంసాక్షి):ప్రధానమంత్రి నరేంద్ర మోదీ మరో రెండు రోజుల్లో మూడు దేశాల పర్యటనకు వెళ్లనున్నారు. జులై 6 నుంచి ఇండోనేసియా, ఆస్ట్రేలియా, న్యూజిలాండ్‌లో ఆయన పర్యటన కొనసాగనుంది. ఈ క్రమంలో ఆస్ట్రేలియాకు వస్తే.. భారత ప్రధానిని చంపుతామంటూ సోషల్ మీడియాలో ఓ వ్యక్తి బెదిరింపులకు పాల్పడినట్లు తెలిసింది. దీంతో ఆస్ట్రేలియా ఫెడరల్ పోలీసులు దర్యాప్తు చేపట్టినట్లు స్థానిక మీడియా వెల్లడించింది.విదేశీ పర్యటనలో భాగంగా జులై 8న ప్రధాని మోదీ ఆస్ట్రేలియా చేరుకుంటారు. జులై 9న అక్కడ జరిగే 'మెల్‌బోర్న్ మీట్స్ మోదీ' కార్యక్రమంలో పాల్గొంటారు. ఈ ఈవెంట్‌కు సంబంధించి సోషల్ మీడియాలో పెట్టిన పోస్టు కింద ప్రధాని మోదీని లక్ష్యంగా చేసుకొని ఓ వ్యక్తి బెదిరింపు కామెంట్లు చేశాడు. దీనిపై ఇప్పటికే దర్యాప్తు చేపట్టిన ఆస్ట్రేలియా ఫెడరల్ పోలీసులు.. ఆ బెదిరింపు పోస్టునకు సంబంధించిన ఐపీ అడ్రస్‌ను గుర్తించారు. ఈ నేపథ్యంలో మోదీ కార్యక్రమానికి భద్రతను మరింత కట్టుదిట్టం చేయనున్నట్లు సమాచారం.

## జేబులు లేని దుస్తులు.. సెల్‌ఫోన్లపై నిషేధం

దగ్గర కాకుండా.. సిబ్బంది నేలపై కూర్చునే విరాళాలను లెక్కించాలని ఆదేశించింది. డ్రెస్ కోడ్‌ను తప్పని సరి చేసింది. సిబ్బంది జేబులు లేని డార్క్ బ్లూ యూనీఫామ్ మాత్రమే ధరించాలని ఆదేశించింది.విరాళాలు లెక్కించే సమయంలో సిబ్బంది మొబైల్ ఫోన్లు, కెమెరాలు ఉపయోగించడాన్ని నిషేధించింది. అదే విధంగా సదరు సిబ్బంది ఎలాంటి జేబులు లేని ప్రత్యేకమైన దుస్తులను ధరించాలని ఆదేశాలు జారీ చేసింది. ఇకపై, హుండీ లెక్కింపు హాలులోకి సిబ్బంది ప్రవేశించడానికి ముందు వారికి రెండంచెల భద్రతా తనిఖీలు నిర్వహించనున్నారు. విరాళాల లెక్కింపు విధానంలో కూడా సమూల మార్పులు చేసినట్లు అధికారులు వెల్లడించారు. ఇకనుంచి సిబ్బంది బల్లలు, కుర్చీల వద్ద కాకుండా, నేలపై కూర్చొని విరాళాలను లెక్కిస్తారని తెలిపారు. నగదు, ఇతర విలువైన వస్తువులు దాచుకొనేందుకు అవకాశం లేకుండా ఉండేలా సిబ్బందికి జేబులు లేని ముదురు నీలం రంగు యూనిఫాం ఇవ్వనున్నారు. ఈ కేసు దర్యాప్తులో భాగంగా 'శ్రీరామ జన్మభూమి తీర్థ క్షేత్ర ట్రస్ట్' ఖాతాలపై ఆడిట్ నిర్వహించడానికి సిట్ సిద్ధమవుతున్నట్లు అధికారులు వెల్లడించారు. గత ఐదేళ్లలో ఆలయ నిర్మాణానికి అయిన ఖర్చులు, ఆలయానికి వచ్చిన విరాళాలు, నిధులను వారు సమీక్షించనున్నారు. దొంగలించిన నగలను ఎవరూ గుర్తు పట్టకుండా ఉండడానికి నిందితులు వాటిని కరిగించి.. బంగారు బిస్కెట్లుగా మార్చుకొని ఉంటారని అధికారులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. విశ్వసనీయ వర్గాల సమాచారం ప్రకారం.. విరాళాలు లెక్కించే సిబ్బందిని కౌంటింగ్ హాలులోకి పంపడానికి ముందు రెండు సార్లు సెక్యూరిటీ స్క్రీనింగ్ చేయనున్నారు. విరాళాలు లెక్కించే హాలు 24 గంటల పాటు నిరంతరం సీసీటీవీ కెమెరాల నిఘాలో ఉంటుంది. గతంలో లాగా ఫుటేజ్ డిలీట్ అవ్వకుండా ఉండేలా డేటా స్టోరేజ్ గడువును కూడా పెంచారు. కాగా, ప్రత్యేక విచారణ బృందం సూచనల మేరకు శ్రీరామ జన్మభూమి తీర్థ క్షేత్ర ట్రస్ట్ ఈ కఠినమైన నిబంధనలను అమలులోకి తెచ్చింది.

## బద్రీనాథ్ ఆలయంలోనూ ఆర్థిక అవకతవకలు

**డెహ్రాడూన్,జులై4(జనంసాక్షి):**

అయోధ్య రామ మందిరంలో విరాళాల దుర్వినియోగం ఆరోపణలు దేశవ్యాప్తంగా చర్చనీయాంశమైన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలోనే తాజాగా బద్రీనాథ్ ధామ్‌లోనూ ఇలాంటి పుకార్లు జోరందుకున్నాయి. ఈ ఆరోపణలను తీవ్రంగా పరిగణించిన బద్రీనాథ్–కేదార్‌నాథ్ ఆలయ కమిటీ అంతర్గత విచారణకు ఆదేశించింది. ఈ మేరకు బీకేటీసీ ప్రెసిడెంట్ హేమంత్ ద్వివేది మాట్లాడుతూ.. 'నిధుల దుర్వినియోగం జరిగిందంటూ సామాజిక మాధ్యమాల్లో ఆరోపణలు వెల్లువెత్తున్నందున విచారణ కమిటీ ఏర్పాటుచేయాలని నిర్ణయించాం. ఈ వ్యవహారానికి సంబంధించి విధుల్లో ఉన్న ఉద్యోగుల వివరాలనూ కోరాం' అని తెలిపారు. కాగా.. బద్రీనాథ్ ఆలయంలో ఆర్థిక అవకతవకలు జరిగాయని భైరవ సేన అనే ఓ సంస్థ ఆరోపించింది. ఆలయ కమిటీ ఛైర్మన్ వ్యక్తిగత సహాయకుడికి సంబంధమున్న నిధుల దుర్వినియోగం ఆరోపణలపై పారదర్శకంగా విచారణ చేపట్టాలని డిమాండ్ చేసింది. అయితే.. దీనిపై ప్రెసిడెంట్ ద్వివేది స్పందిస్తూ.. సోషల్ మీడియాలో తన వ్యక్తిగత కార్యదర్శిగా పేర్కొన్న వ్యక్తి బీకేటీసీలో ఓ ఉద్యోగి మాత్రమేనన్నారు. ఆయన గతంలో ముగ్గురు మాజీ ఛైర్మన్ల వద్ద పనిచేశారని ఆయన స్పష్టం చేశారు. ఈ విషయమై బీకేటీసీ ప్రధాన కార్యనిర్వాహక అధికారి సోహన్ సింగ్ రంగడ్ మాట్లాడుతూ.. 'నిధుల దుర్వినియోం ఆరోపణలు రావడంతో వెంటనే ఆలయ ప్రాంగణంలోని సీసీటీవీ కెమెరాలను పరిశీలించాం. కానీ ఆ ఫుటేజీ స్పష్టంగా లేకపోవడంతో పూర్తివివరాలు తెలియరాలేదు. అయినప్పటికీ ఈ విషయం అత్యంత సున్నితమైనదిగా భావించి, ఛైర్మన్‌కు నివేదించాం' అని చెప్పారు. ఛైర్మన్ ఆదేశాలతో సదరు ఉద్యోగుల వివరాలు సేకరించడం సహా వారిపై పూర్తిస్థాయిలో విచారణ చేపట్టేందుకు అంతర్గత కమిటీని ఏర్పాటు చేసేందుకు ప్రతిపాదించామన్నారు. విచారణలో ఎవరైనా తప్పుచేసినట్లు రుజువైతే.. వారిపై బీకేటీసీ చట్టం–1939, ఉద్యోగుల ప్రవర్తనా నియమావళి ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని అధికారులు స్పష్టం చేశారు. ఈ అంశం కోట్లాది మంది భక్తుల విశ్వాసానికి సంబంధించినది కావడంతో నిరాధార ఆరోపణలు, తప్పుదోవ పట్టించే ప్రచారాలకు ప్రజలు దూరంగా ఉండాలని ఆలయ కమిటీ విజ్ఞప్తి చేసింది.

# బోర్ల నుంచి ఉబికి వస్తున్న నీరు

▫ రైతుల్లో ఆనందం



కాళేశ్వరం , జూలై 4 (జనంసాక్షి) : జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండలం కాళేశ్వరం గ్రామపంచాయతీ పరిధిలోని పూసుకుపల్లి శివారులో అరుదైన దృశ్యం కనిపించింది. స్థానిక రైతులు కుమ్మరి సమ్మయ్య, సలపాల సంతోష్, గాడిపెల్లి మొండి, బొల్లం చిన్న రాజన్న లు ఇటీవల మూడు బోర్లు వేయగా వాటికి మోటార్లు అమర్చకుండానే నీరు స్వయంగా ఉబికి వస్తోంది. ఇటీవల కురిసిన స్వల్ప వర్షాల అనంతరం ఒక్కసారిగా బోర్ల నుంచి నీరు పైకి రావడంతో రైతులు ఆశ్చర్యంతో పాటు ఆనందం వ్యక్తం చేశారు. భూగర్భ జలమట్టం పెరగడం వల్లే ఈ పరిస్థితి ఏర్పడిందని స్థానికులు భావిస్తున్నారు. బోర్ల నుంచి నిరంతరాయంగా నీరు ఉబికి రావడం వ్యవసాయానికి ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని రైతులు తెలిపారు. ఈ ఘటనను చూసేందుకు పరిసర గ్రామాల ప్రజలు అక్కడికి చేరుకుని ఆసక్తిగా తిలకిస్తున్నారు.

# ఆన్‌లైన్ గ్యాంబ్లింగ్ వ్యసనంతో మహిళ కిడ్నాప్, దోపిడీ, హత్యాయత్నం

▫ నిందితుడిని అరెస్ట్ చేసిన కరీంనగర్ పోలీసులు




కరీంనగర్ బ్యూరో, జులై 4 (జనంసాక్షి) : ఆన్‌లైన్ గ్యాంబ్లింగ్‌లో భారీగా డబ్బులు నష్టపోయి అప్పుల ఒత్తిడితో మహిళను కిడ్నాప్ చేసి, బంగారు ఆభరణాలు దోచుకుని హత్యాయత్నానికి పాల్పడిన నిందితుడిని కరీంనగర్ పోలీసులు అరెస్ట్ చేసినట్లు పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం తెలిపారు. జూలై 1న టవర్ సర్కిల్ లేబర్ అడ్డా వద్ద కూలీ పనికి వేచి ఉన్న గంగాధర లక్ష్మి (55) అదృశ్యమైన ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టిన పోలీసులు, గొల్లపల్లి గ్రామానికి చెందిన ధమ్మ దినేష్ రెడ్డి (21)ను నిందితుడిగా గుర్తించారు. జియో లాటరీ వంటి ఆన్‌లైన్ గ్యాంబ్లింగ్, కలర్ ట్రేడింగ్ గేమ్స్‌లో సుమారు రూ.4 లక్షలు నష్టపోయి, లోన్ యాప్‌ల అప్పుల ఒత్తిడితో నేరానికి పాల్పడినట్లు విచారణలో తేలింది. నిందితుడు బాధితురాలిని ర్యాపిడో బైక్‌పై నుస్తులాపూర్ శివారుకు తీసుకెళ్లి దాడి చేసి రెండు బంగారు పుస్తెలు, ఐదు బంగారు గుండ్లు, ఒక చెవిపోగు, 20 గ్రాముల వెండి మట్టెలను దోచుకున్నాడు. అనంతరం ఆమెను వ్యవసాయ బావిలోకి తోసి హత్యాయత్నం చేశాడు. అయితే బాధితురాలు బావిలోని తాడును పట్టుకుని ప్రాణాలు నిలబెట్టుకోగా, మరుసటి రోజు రైతులు రక్షించి ఆసుపత్రికి తరలించారు. సాంకేతిక ఆధారాలు, సీసీ కెమెరా ఫుటేజ్, సెల్‌ఫోన్ విశ్లేషణ ఆధారంగా మార్కెట్ సమీపంలోని అమరవీరుల స్థూపం వద్ద నిందితుడిని అదుపులోకి తీసుకున్నారు. అతని వద్ద నుంచి మొబైల్ ఫోన్లు, మోటార్ సైకిల్, రూ.5,000 నగదు, వెండి మట్టెలను స్వాధీనం చేసుకున్నారు. విక్రయించిన బంగారు ఆభరణాలను నగల వ్యాపారి వేణు మనోహర చారి వద్ద నుంచి స్వాధీనం చేసుకున్నారు. ప్రజలు ఆన్‌లైన్ గ్యాంబ్లింగ్, బెట్టింగ్ యాప్‌లకు దూరంగా ఉండాలని, అపరిచితులను నమ్మి ఒంటరిగా వెళ్లవద్దని పోలీసులు సూచించారు. ఈ కేసును ఛేదించిన ఏసీపీ వెంకటస్వామి, ఇన్స్పెక్టర్లు కె. రామచందర్ రావు, తిరుమల్, ఎస్సైలు సుమన్, చేరాలు, భాస్కర్, హెడ్ కానిస్టేబుల్ జ్ఞానేశ్వర్, కానిస్టేబుళ్లు లక్ష్మీపతి, రాజ్‌కుమార్, ప్రశాంత్‌లను పోలీస్ కమిషనర్ అభినందించారు.

# వర్షాకాలంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

▫ మహబూబాబాద్ శాసనసభ్యులు డాక్టర్ భూక్య మురళి నాయక్



మహబూబాబాద్ బ్యూరో, జూలై.04(జనం సాక్షి): శనివారం మహబూబాబాద్ పట్టణంలోని స్థానిక శాసనసభ్యుల క్యాంప్ కార్యాలయంలో మహబూబాబాద్ శాసనసభ్యులు డాక్టర్ భూక్య మురళి నాయక్ అధ్యక్షతన నియోజకవర్గ పరిధిలోగల జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి, ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో గల వైద్యాధికారులకు, వైద్య సిబ్బందితో వర్షాకాలంలో సంభవించే వ్యాధులపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వర్షాకాలంలో దోమలు కుట్టకుండా పుట్టకుండా నీరు నిల్వ ఉండకుండా జాగ్రత్తలపై ప్రతి శుక్రవారం డ్రై డే పాటించాలని, మలేరియా, డెంగ్యూ లాంటి జ్వరాలు సంభవించకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచిస్తూ, గర్భిణీ స్త్రీలకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై, నమోదు కాగానే ఐరన్ ఫోలిక్ మాత్రలతో పాటు వ్యాక్సినేషన్ ఇవ్వాలని, గర్భిణీ స్త్రీల చెకప్ లతోపాటు, రక్తహీనత గల ప్రమాదకర గర్భిణీ స్త్రీలను గుర్తించి రికార్డు చేసుకొని ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రికి తరలించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ రవి రాథోడ్, మెడికల్ అడ్వైజరీ బోర్డు మెంబర్స్ భీమవరం ప్రకాష్ రెడ్డి, మధుర బోయిన యాకయ్య, ఉమా పాల్గొన్నారు.

# కొణిజేటి రోశయ్య ఆశయ సాధనకు అందరూ కృషి చేయాలి

▫ టీపీసీసీ ప్రధాన కార్యదర్శి అంతర్జాతీయ ఆర్య వైశ్య ఫెడరేషన్ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్, రాష్ట్ర అధ్యక్షుడు ఉప్పల శ్రీనివాస్ గుప్త





హైదరాబాద్ (జనంసాక్షి) : కొణిజేటి రోశయ్య ఆశయ సాధనకు అందరూ కృషి చేయాలని టీపీసీసీ ప్రధాన కార్యదర్శి అంతర్జాతీయ ఆర్య వైశ్య ఫెడరేషన్ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్, రాష్ట్ర అధ్యక్షుడు ఉప్పల శ్రీనివాస్ గుప్త అన్నారు. మాజీ ముఖ్యమంత్రి, దివంగత మహానేత, ప్రజాహిత పరిపాలనకు ప్రతీకగా నిలిచిన కొణిజేటి రోశయ్య 93వ జయంతి సందర్భంగా లక్డీకాపూల్‌లోని ఆయన విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించి హైదరాబాద్‌లోని రవీంద్ర భారతిలో భాషా సాంస్కృతిక శాఖ తెలంగాణ ప్రభుత్వం, కొణిజేటి రోశయ్య మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహించిన జయంతి సభకు మాజీ ఎంపీ కేవీపీ రామచంద్రరావు, మంత్రులు పొన్నం ప్రభాకర్, వివేక్ అలాగే పీసీసీ అధ్యక్షుడు, ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్‌తో కలిసి ఉప్పల శ్రీనివాస్ గుప్త హాజరయ్యారు. ఈ సందర్భంగా రోశయ్య గారి చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి ఘనంగా నివాళు లర్పించారు. అనంతరం సభలో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ, రోశయ్య రాజకీయాల్లో నిజాయితీ, నిబద్ధత, నిరాడంబరతకు ప్రతీకగా నిలిచారని పేర్కొన్నారు. ఎన్నో దశాబ్దాల పాటు ప్రజా జీవితంలో ఉంటూ రాష్ట్ర అభివృద్ధి, ప్రజా సంక్షేమం కోసం ఆయన చేసిన సేవలు చిరస్మరణీయమని కొనియాడారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఆర్య వైశ్యులకు అన్ని విధాలా కృషి చేస్తున్నట్లు తెలిపారు. ఎన్నో యేండ్ల ఆకాంక్ష ఆర్య వైశ్య కార్పొరేషన్ ఏర్పాటు చేయడం జరిగింది అని రోశయ్య గారి విగ్రహం ఏర్పాటు చేయడం జరిగింది అని అమీర్ పేట లో హాస్పిటల్ కి ఆయన పేరు పెడుతున్నట్లు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. అధికారంలో ఉన్నా, ప్రతిపక్షంలో ఉన్నా ప్రజల ప్రయోజనాలనే ప్రధాన లక్ష్యంగా పెట్టుకుని పనిచేసిన గొప్ప నాయకుడిగా రోశయ్య గారు చరిత్రలో నిలిచిపోతారని ఉప్పల శ్రీనివాస్ గుప్త గారు అన్నారు. రాజకీయాల్లో విలువలు, ప్రజా ధనం పట్ల బాధ్యత, పరిపాలనలో పారదర్శకత వంటి అంశాల్లో ఆయన నేటి తరానికి ఆదర్శమని తెలిపారు. అనంతరం పద్మ శ్రీ అవార్డు గ్రహీత గరికపాటి నరసింహారావు దంపతులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో బెల్లంపల్లి ఎమ్మెల్యే వినోద్, ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్ గారు, టూరిజం అండ్ కల్చరల్ మెనిజింగ్ డైరెక్టర్ వాణి, మాజీ కార్పొరేషన్ చైర్మెన్ కోలేటి దామోదర్ గుప్త, మాజీ ఎమ్మెల్యే గణేష్ గుప్త ఆర్య వైశ్య కార్పొరేషన్ ఛైర్పర్సన్ కాల్వ సుజాత, అమరవాది లక్ష్మి నారాయణ, రోశయ్య కుటుంబ సభ్యులు పెద్ద కుమారుడు శివ సుబ్బ రావు, మూర్తి మనమడు హర్ష, ఇంటర్నేషల్ వైశ్య ఫెడరేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# వరంగల్లో పొలిటికల్ హీట్..

▫ బిజెపి శ్రేణులను అడ్డుకున్న పోలీసులు

▫ శ్రీ భద్రకాళి దేవాలయం వద్ద ఉద్రిక్తత



వరంగల్ బ్యూరో, జూలై 04 (జనం సాక్షి) : వరంగల్ నగరంలో వివిధ రాజకీయ పార్టీల ఓపెన్ ఛాలెంజ్ల తో ఒక్కసారిగా హీటెక్కింది. దీనికి వేదిక చారిత్రక శ్రీ భద్రకాళి దేవాలయం అయ్యింది. శుక్రవారం రోజున కాకతీయ అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ పూర్వ చైర్మన్ మర్రి యాదవ రెడ్డి కూడా వేలం పాటల్లో అవినీతి అక్రమాలు జరిగాయి అంటూ ఆరోపించారు. అంతేకాకుండా తాను తడి బట్టలతో భద్రకాళి అమ్మవారి గుడి వద్దకు వచ్చి ప్రమాణం చేస్తానని, ప్రస్తుత కూడా చైర్మన్ ఇనుగాల వెంకట్రాం రెడ్డి కూడా వచ్చి అమ్మవారి వద్ద ప్రమాణం చేయాలని ఛాలెంజ్ విసిరారు. ఈ క్రమంలో తడి బట్టలతో ఉన్న యాదవ రెడ్డిని పోలీసులు అరెస్ట్ చేశారు. అనంతరం వెంకట్ రామ్ రెడ్డి కూడా తడి బట్టలతో ఆలయానికి వచ్చిన సందర్భంలో ఉద్రిక్తత వాతావరణం ఏర్పడింది. పవిత్రమైన భద్రకాళి దేవాలయాన్ని అపవిత్రం చేశారంటూ తాజాగా శనివారం భారతీయ జనతా పార్టీ శ్రేణులు పసుపు నీళ్లతో శుద్ధి చేసే కార్యక్రమం చేపట్టారు. ఉదయం 9 గంటలకు కార్యక్రమం ఉండగా బిజెపి శ్రేణులను భద్రకాళి ఆలయం ప్రధాన గేటు వద్దనే ఆపి అరెస్టు చేసేందుకు పోలీసులు పెద్ద ఎత్తున మోహరించారు. ఈ క్రమంలో అక్కడికి వచ్చినటువంటి బిజెపి నేతలను, కార్యకర్తలను ముందుగానే అడ్డుకొని మడ్డవాడ పోలీస్ స్టేషన్కు తరలించారు. తర్వాత బిజెపి వరంగల్ జిల్లా అధ్యక్షులు గంట రవికుమార్ ఆధ్వర్యంలో కార్యకర్తలు నాయకులు అక్కడికి చేరుకోగా ఉద్రిక్తత పరిస్థితి ఏర్పడింది. పోలీసులు వారిని అడ్డుకునే ప్రయత్నం చేయగా బలవంతంగా లోపటికి వెళ్లి తమ వద్ద ఉన్నటువంటి పసుపు నీళ్లతో కలిపిన బిందెతో ఆలయం సమీపంలో శుద్ధి చేశారు. ఈ క్రమంలో వారిని పోలీసులు అరెస్టు చేసి మట్టెవాడ పోలీస్ స్టేషన్కు తరలించారు. ప్రతిరోజు వచ్చే భక్తులు ఈ సంఘటనను చూసి అయోమయానికి గురయ్యారు. ఆలయం వద్ద ఇలాంటి రాజకీయ సంస్కృతి, ఉద్రిక్తతలు మంచివి కావని అభిప్రాయపడ్డారు. రెండు రోజులుగా భద్రకాళి ఆలయం వద్ద చోటు చేసుకున్న ఇలాంటి పరిస్థితులు ఇకముందు రాకుండా సంబంధిత అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని భక్తులు కోరుతున్నారు.

# నేడు కన్నేపల్లి పంపు హౌజ్‌కు బీఆర్ఎస్ బృందం

▫ హాజరుకానున్న పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్



జయశంకర్ భూపాలపల్లి బ్యూరో/ కాళేశ్వరం, (జనంసాక్షి): జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండలం కాళేశ్వరం ప్రాజెక్టులో భాగమైన కన్నేపల్లి పంపు హౌజ్‌ను నేడు(ఆదివారం) బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సందర్శించనున్నారు. గోదావరిలో ప్రస్తుతం వృధాగా సముద్రంలోకి వెళ్తున్న నీటిని వాడుకోవాలని, కన్నేపల్లి పంపు హౌజ్ మోటార్లు వెంటనే ఆన్ చేయాలని కాంగ్రెస్ ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చేందుకు బిఆర్ఎస్ బృందం కన్నేపల్లికి వెళ్లనుంది. కన్నేపల్లి పంపు హౌజ్ వద్ద ప్రస్తుతం వృధాగా పోతున్న జలాలను పరిశీలించనున్న కేటీఆర్, అక్కడి పరిస్థితులను స్థానిక నేతలతో కలిసి సమీక్షించనున్నారు. ఎల్‌నినో ప్రభావంతో ఈ సంవత్సరం వర్షాలు తక్కువగా కురవడంతో గోదావరి బేసిన్‌లోని ప్రధాన రిజర్వాయర్లు కేవలం 23 శాతం మాత్రమే నిండి ఉన్నాయి. దీంతో రాష్ట్రంలో తాగునీటి, సాగునీటి అవస రాలకు ఇబ్బందులు తలెత్తే అవకాశం ఉందని నిపు ణులు హెచ్చరిస్తున్నారు. ప్రస్తుతం మేడిగడ్డ బరాజ్ వద్ద గోదావరి నదిలో 15 వేల క్యూసెక్కుల ప్రవాహం నమోదవుతోంది. రానున్న రోజుల్లో ఎగువ ప్రాంతాల నుంచి వరద వచ్చే అవకాశం ఉండటంతో ఈ ప్రవాహం 60 వేల క్యూసెక్కులకు పైగా పెరుగుతుందని అంచనా. మేడిగడ్డ బరాజ్ మరమ్మతుల కారణంగా ఆధారపడలేని పరిస్థితి ఉంది. ఈ తరుణంలో కాళేశ్వరం ప్రాజెక్టులోని కన్నేపల్లి పంపు హౌజ్ ద్వారా నీటిని మళ్లించి పంపింగ్ చేసే అవకాశం ఉందని ఇంజనీర్లు చెబుతున్నారు. కన్నేపల్లి మోటార్లు ఆన్ చేస్తే గోదావరిలో ఇప్పుడు లభిస్తున్న ప్రవాహాన్ని నేరుగా ఎత్తిపోసి వ్యవసాయానికి, తాగునీటి అవసరాలకు ఉపయోగించవచ్చని వారు అభిప్రాయపడు తున్నారు. దీనివల్ల లక్షల ఎకరాలకు సాగునీరు, గ్రామాలకు తాగునీరు అందించే అవకాశం ఉంటుంది. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం వివిధ కారణాలతో కన్నేపల్లి మోటార్లు ఆన్ చేయడంలో జాప్యం చేస్తోందని బిఆర్ఎస్ నాయకులు ఆరోపిస్తు న్నారు. నీరు వృధాగా పోతున్నా ప్రభుత్వం పట్టించుకోవడం లేదని విమర్శించారు. ప్రజా ప్రయోజనాల దృష్ట్యా వెంటనే మోటార్లు ప్రారంభించాలని డిమాండ్ చేస్తున్నారు. ఈ నేపథ్యంలోనే కన్నేపల్లి పంపు హౌజ్ వద్ద వాస్తవ పరిస్థితులను ప్రజలకు తెలియజేసేం దుకు, ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చేందుకు బిఆర్ఎస్ వర్కింగ్ అధ్యక్షులు కేటీఆర్ నేతృత్వంలో పార్టీ బృందం నేడు కన్నేపల్లికి రానున్నట్లు పార్టీ నాయకులు తెలిపారు. క్షేత్ర స్థాయి పరిశీలన అనంతరం ప్రభుత్వానికి తగిన విజ్ఞప్తులు చేస్తామని, అవసరమైతే పెద్ద ఎత్తున ఉద్యమం చేస్తామని పార్టీ శ్రేణులు రంగం సిద్ధం చేసుకుంటున్నారు.



# పెరుగుతున్న గోదావరి నీటిమట్టం

కాళేశ్వరం, జూలై 4 (జనంసాక్షి) : జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని ప్రముఖ త్రివేణి సంగమ క్షేత్రం కాళేశ్వరం వద్ద గోదావరి నీటిమట్టం పెరుగుతుంది. ఎగువన కురుస్తున్న భారీ వర్షాల కారణంగా ప్రాణహిత నదికి వరద నీరు వచ్చి చేరడంతో కాళేశ్వరం వద్ద నీటిమట్టం క్రమక్రమంగా పెరుగుతుంది. ప్రస్తుతం ఘాటుకు దిగువన పది అడుగుల దూరంలో గోదావరి ప్రవాహం ఉంది. అయితే భారీ వర్షాల కారణంగా ఒకటి రెండు రోజుల్లో నీటిమట్టం పెరిగి పుష్కర ఘాట్ మెట్ల పైకి చేరే అవకాశం ఉంది. గోదావరి నదీ ప్రవాహం 6 మీటర్ల కు చేరి ఇంకా పెరిగే అవకాశం ఉంది. ఎల్ నినో ప్రభావం దృష్ట్యా జూన్ నెలలో కురవాల్సిన వర్షాలు జూలై లో కురుస్తుండడంతో ఈ సంవత్సరం వర్షపాతం తక్కువగా నమోదయ్యే అవకాశం ఉంది.

# కాల్పుల్లో వైద్యురాలు మృతి

**బీజేపీ ఎమ్మెల్యేకు నాలుగేళ్లు జైలు శిక్ష**

న్యూఢిల్లీ (జనంసాక్షి) : సెలబ్రెటీ కాల్పుల్లో ఒక వైద్యురాలు మరణించారు. ఈ సంఘటనకు సంబంధించి బీజేపీ ఎమ్మెల్యేపై కేసు నమోదైంది. విచారణ జరిపిన కోర్టు ఆయనకు నాలుగేళ్లు జైలు శిక్ష విధించింది. ఈ నేపథ్యంలో ఆయన ఎమ్మెల్యే సభ్యత్వం కోల్పోయే అవకాశమున్నది. 2018 డిసెంబర్ 31న నూతన సంవత్సర వేడుకల సందర్భంగా ఢిల్లీలోని వసంత్ కుంజ్‌లోని ఫామ్‌హౌస్‌లో బీహార్‌కు చెందిన రాజూ కుమార్ సింగ్ కాల్పులు జరిపారు. ఆ కాల్పుల్లో డాక్టర్ అర్చన గుప్తాకు బుల్లెట్ గాయమైంది. ఆమెను ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ మరణించారు. కాగా, ఢిల్లీ పోలీసులు ఈ సంఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేశారు. రాజూ కుమార్ సింగ్‌పై ఛార్జ్‌షీట్ దాఖలు చేశారు. ఢిల్లీలోని రౌస్ అవెన్యూ కోర్టులో 8 ఏళ్లుగా ఈ కేసుపై విచారణ కొనసాగింది. ఆయనను దోషిగా నిర్ధారించిన కోర్టు తాజాగా శిక్షలు ఖరారు చేసింది.

# రోడ్డు భద్రత, ప్రజా సేవలో నిబద్ధతతో పనిచేయాలి

▫ తెలంగాణ రవాణా శాఖ అడిషనల్ కమిషనర్ సి. రమేష్

▫ 15 మంది ఏఎంవీఐల పాసింగ్ అవుట్ పరేడ్ ఘనంగా నిర్వహణ



హైదరాబాద్, జూలై 4 (జనంసాక్షి) : రోడ్డు భద్రత, ప్రజా సేవలో నిబద్ధతతో పనిచేయాలని తెలంగాణ రవాణా శాఖ అడిషనల్ కమిషనర్ సి. రమేష్ అన్నారు. ఆర్‌బీవీఆర్‌ఆర్ తెలంగాణ పోలీస్ అకాడమీలో ఐదు నెలలపాటు శిక్షణ పొందిన 15 మంది అసిస్టెంట్ మోటార్ వెహికల్ ఇన్‌స్పెక్టర్ల (ఏఎంవీఐ) శిక్షణ ముగింపు సందర్భంగా శనివారం అకాడమీ సెమినార్ హాల్‌లో పాసింగ్ అవుట్ పరేడ్ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి తెలంగాణ రవాణా శాఖ అడిషనల్ కమిషనర్ సి. రమేష్ ముఖ్య అతిథిగా హాజరై శిక్షణ పూర్తి చేసిన అధికారులకు అభినందనలు తెలియజేస్తూ సర్టిఫికెట్లు ప్రదానం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారతదేశంలోనే అత్యుత్తమ పోలీస్ శిక్షణా సంస్థగా గుర్తింపు పొందిన ఆర్‌బీవీఆర్‌ఆర్ తెలంగాణ పోలీస్ అకాడమీలో శిక్షణ పొందడం ప్రతి ఏఎంవీఐకి ఒక గొప్ప అవకాశం అని అన్నారు. రోడ్డు భద్రతను పెంపొందించడం, ప్రమాదాలను తగ్గించడం, ప్రజల ప్రాణాలను కాపాడడం ప్రతి రవాణా శాఖ అధికారి ప్రధాన బాధ్యత అని పేర్కొన్నారు. అధికారులు తమ ఉద్యోగ జీవితంలో విలువలు, నిజాయితీ, క్రమశిక్షణ, వృత్తిపరమైన ప్రతిష్ఠను కాపాడుకోవాలని సూచించారు. కాలానుగుణంగా సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకుంటూ తమ పరిజ్ఞానాన్ని నిరంతరం పెంపొందించుకోవాలని, ప్రజలకు రోడ్డు నిబంధనలు, ట్రాఫిక్ నియమాలు, ట్రాఫిక్ సిగ్నల్స్‌పై విస్తృత అవగాహన కల్పించాలని పిలుపునిచ్చారు. సోషల్ మీడియాను బాధ్యతాయుతంగా వినియోగించాలని, ఉద్యోగ జీవితంలో సీనియర్ అధికారుల మార్గదర్శకత్వం, అనుభవం ఎంతో ఉపయోగపడుతుందని తెలిపారు. ఈ శిక్షణా కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించడంలో తెలంగాణ పోలీస్ అకాడమీ డైరెక్టర్ అభిలాష్ బిస్త్, రవాణా శాఖ కమిషనర్ ఇలంబర్తి అందించిన సహకారం ప్రశంసనీయమని అడిషనల్ కమిషనర్ సి. రమేష్ పేర్కొన్నారు. ఐదు నెలల శిక్షణలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన శిక్షణార్థులకు ట్రోఫీలు అందజేశారు. ఆల్‌రౌండర్, ఇండోర్ విభాగంలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన జానకిరాం (ఏఎంవీఐ)కి, ఔట్‌డోర్ విభాగంలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన స్రవంతి (ఏఎంవీఐ)కు అడిషనల్ కమిషనర్ సి. రమేష్ ట్రోఫీలు ప్రదానం చేసి అభినందించారు. కార్యక్రమం ప్రారంభంలో కోర్స్ డైరెక్టర్ వేమా శ్రీనివాసరెడ్డి స్వాగతోపన్యాసం చేస్తూ, శిక్షణార్థులు ఐదు నెలలపాటు అత్యంత క్రమశిక్షణ, అంకితభావం, నిబద్ధతతో శిక్షణను విజయవంతంగా పూర్తి చేశారని కొనియాడారు. భవిష్యత్తులో ప్రజలకు ఉత్తమ సేవలు అందించాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా అడిషనల్ కమిషనర్ సి. రమేష్, అకాడమీ డిప్యూటీ డైరెక్టర్ కె.ఆర్.కె. ప్రసాద్ ఆధ్వర్యంలో అడిషనల్ కమిషనర్ సి రమేష్ ను శాలువాతో సత్కరించి జ్ఞాపికను అందజేశారు. అలాగే డీటీవో రవీంద్ర కుమార్ డిప్యూటీ డైరెక్టర్ శ్రీరామమూర్తి, ఆర్టీవో రఘునందన్ గౌడ్ అసిస్టెంట్ డైరెక్టర్ యార్లగడ్డ రాంబాబు అకాడమీ జ్ఞాపికలతో సత్కరించారు. కార్యక్రమంలో అసిస్టెంట్ డైరెక్టర్ యార్లగడ్డ రాంబాబు ముఖ్య అతిథికి స్వాగతం పలకగా, రఘునందన్ గౌడ్ వందన సమర్పణ చేశారు. ఈ కార్యక్రమంలో అకాడమీ డిప్యూటీ డైరెక్టర్లు పి ఎస్ ఆర్ మూర్తి, కె.ఆర్.కె. ప్రసాద్, అసిస్టెంట్ డైరెక్టర్ లు వేమా శ్రీనివాసరెడ్డి, యార్లగడ్డ రాంబాబు, ఆర్టీవో రఘునందన్ గౌడ్, డీటీవో రవీంద్ర కుమార్, ఎంవీఐ శీతల్, డీఎస్పీ రామారావు, ఆదూరి శ్రీనివాసరావు, కృష్ణ, తిరుపతి, జగదీశ్వర్, రవాణా శాఖ అధికారులు, తెలంగాణ పోలీస్ అకాడమీ ఇండోర్, ఔట్‌డోర్ ఫ్యాకల్టీ సభ్యులు, శిక్షణార్థులు మరియు వారి కుటుంబ సభ్యులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# హత్య కేసులో ఏడుగురు అరెస్ట్



మహబూబాబాద్ బ్యూరో, జూలై 04(జనం సాక్షి): సింగారం గ్రామంలో సంచలనం సృష్టించిన మాజీ ఉప సర్పంచ్ పిట్టల యాకయ్య హత్య కేసును మహబూబాబాద్ రూరల్ పోలీసులు విజయవంతంగా ఛేదించారు. సాంకేతిక ఆధారాలు, పక్కా విచారణతో హత్యకు ప్లాన్ చేసిన యాకయ్య భార్యతో సహా మొత్తం ఏడుగురు నిందితులను అరెస్ట్ చేసినట్లు రూరల్ పోలీసులు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.

పోలీసుల కథనం ప్రకారం సింగారం గ్రామానికి చెందిన పిట్టల యాకయ్యకు, అతని భార్య పిట్టల యశోద (53)కు మధ్య కొంతకాలంగా కుటుంబ తగాదాలు నడుస్తున్నాయి. యాకయ్యకు వేరే మహిళతో వివాహేతర సంబంధం ఉందనే అనుమానంతో యశోద అతనిపై కక్ష పెంచుకుంది. దీనికి తోడు, తమ కుటుంబానికి చెందిన కొన్ని ఎకరాల భూమిని యాకయ్య ఆ మహిళ పేరిట మార్చడానికి ప్రయత్నించాడు. దీంతో భర్తను వదిలించుకోవాలని యశోద నిర్ణయించుకుంది. భర్తను హతమార్చడానికి యశోద అదే గ్రామానికి చెందిన గంగుల కృష్ణతో కలిసి కుట్ర పన్నింది. యాకయ్యను చంపేందుకు రూ. 4 లక్షల సుపారీ (డబ్బులు) ఇచ్చేలా ఒప్పందం కుదుర్చుకుంది. వీరి ప్లాన్ ప్రకారం సుపారీ కిల్లర్లు నీలకుర్తి మోహన్ రెడ్డి, తుమ్మిడి నర్సమ్మ,గంగారబోయిన వెంకన్న, సుంచు శివలు యాకయ్య ఇంటి ఆవరణలోకి చొరబడ్డారు. అక్కడ నిద్రిస్తున్న యాకయ్య తలపై ఇనుప రాడ్‌తో బలంగా బాది దారుణంగా హత్య చేశారు. అనంతరం ఎవరికీ అనుమానం రాకుండా యాకయ్య మెడలోని బంగారు గొలుసును దొంగిలించి పరారయ్యారు. ఈ కుట్రలో మార్తా కృష్ణమూర్తి అనే మరో వ్యక్తి కూడా సహకరించాడు. ఘటనపై కేసు నమోదు చేసుకున్న పోలీసులు మొబైల్ కాల్ డేటా, సీసీటీవీ ఫుటేజ్, శాస్త్రీయ ఆధారాలను సేకరించారు. నిందితులను అదుపులోకి తీసుకుని విచారించగా అసలు నిజం బయటపడింది. హత్యకు పాల్పడిన ఏడుగురు నిందితులను పోలీసులు అరెస్ట్ చేశారు. హత్యకు వాడిన ఒక ఇనుప రాడ్, 7 మొబైల్ ఫోన్లు, పరారీకి ఉపయోగించిన 2 మోటార్ సైకిళ్లు,దొంగిలించిన ఒక బంగారు గొలుసు స్వాధీనపర్చుకున్నారు. ఈ కేసును అత్యంత వేగంగా, చాకచక్యంగా ఛేదించిన డీఎస్పీ తిరుపతి రావు, రూరల్ సీఐ ఎన్. అంజలి, రూరల్ ఎస్సైలు పి. రాజు, కె. రవికిరణ్, కురవి ఎస్సై బి. సతీష్,పోలీస్ సిబ్బందిని మహబూబాబాద్ జిల్లా ఎస్పీ ప్రత్యేకంగా అభినందించారు.

సంపాదకీయం

# రేవంత్ టీ20 మ్యాచ్..!

జూలై 4, 2006న మహబూబ్‌నగర్ జిల్లా మిడ్జిల్ మండలంలో స్వతంత్ర అభ్యర్థిగా జడ్పీటీసీ ఎన్నికల్లో గెలిచిన ఎనుముల రేవంత్ రెడ్డి, సరిగ్గా 20 ఏళ్ల తర్వాత, జూలై 4, 2026న తెలంగాణ ముఖ్యమంత్రిగా తన రాజకీయ జీవితంలో రెండు దశాబ్దాలు పూర్తి చేసుకున్నారు. ఉస్మానియా విశ్వవిద్యాలయంలో ఏబీవీపీ కార్యకర్తగా మొదలైన రేవంత్, జడ్పీటీసీ సభ్యుడిగా రాజకీయాల్లోకి వచ్చారు. 2007లో స్వతంత్రుడిగా ఎమ్మెల్సీగా ఎన్నికయ్యారు. తర్వాత తెలుగుదేశం పార్టీలో చేరి 2009, 2014లలో కొడంగల్ నుంచి రెండుసార్లు ఎమ్మెల్యేగా గెలిచారు, టీడీపీ తెలంగాణ శాఖ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా పనిచేశారు. 2017లో టీడీపీని వీడి కాంగ్రెస్‌లో చేరారు. 2018 అసెంబ్లీ ఎన్నికల్లో ఓడిపోయినా, 2019లో మల్కాజ్‌గిరి నుంచి లోక్‌సభకు ఎన్నికయ్యారు. 2021లో టీపీసీసీ అధ్యక్ష బాధ్యతలు చేపట్టారు. 2023 అసెంబ్లీ ఎన్నికల్లో సుదీర్ఘ రాజకీయ అనుభవం, తెలంగాణ ఉద్యమ చరిత్ర కలిగిన బీఆర్ఎస్‌ను ఓడించి కాంగ్రెస్‌ను అధికారంలోకి తెచ్చి, డిసెంబర్ 7, 2023న తెలంగాణ రెండో ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేశారు - తెలంగాణకు తొలి కాంగ్రెస్ సీఎంగా చరిత్ర సృష్టించారు.

కేబినెట్ ర్యాంకు మంత్రిగా గానీ, ప్రతిపక్ష నాయకుడిగా గానీ ఎలాంటి పదవి చేపట్టకుండా నేరుగా ముఖ్యమంత్రి పీఠాన్ని అందుకోవడం రేవంత్ ప్రస్థానంలో ప్రత్యేకంగా చెప్పుకోదగ్గ అంశం. సుదీర్ఘ చరిత్ర, బలమైన సంస్థాగత వ్యవస్థ ఉన్న ప్రత్యర్థి పార్టీని ఎదుర్కొని అధికారంలోకి రావడం ఆయన రాజకీయ చాతుర్యానికి, ప్రజాకర్షణకు నిదర్శనంగా నిలుస్తుంది.

తెలుగు రాజకీయాల్లో సాధారణంగా వారసత్వ నేపథ్యం ఉన్నవారే అధికార పీఠాలను అధిరోహించడం కనిపిస్తుంటుంది. ఈ నేపథ్యంలో, ఎలాంటి రాజకీయ వారసత్వం లేకుండా, ఒక సాధారణ కార్యకర్త స్థాయి నుంచి మెట్టు మెట్టుగా ఎదిగి ముఖ్యమంత్రి పదవి వరకు చేరుకోవడం రేవంత్ రెడ్డి ప్రస్థానాన్ని విశిష్టంగా నిలబెడుతుంది. జడ్పీటీసీ నుంచి ఎమ్మెల్సీ, ఎమ్మెల్యే, ఎంపీ, పార్టీ అధ్యక్షుడు, ఆపై ముఖ్యమంత్రి వరకు సాగిన ఈ 20 ఏళ్ల ప్రయాణం పట్టుదలకు, నిరంతర శ్రమకు ఉదాహరణగా చెప్పుకోవచ్చు.

రేవంత్ రెడ్డి రాజకీయ ప్రస్థానం తెలంగాణ రాజకీయాల్లో ఒక విశేషమైన అధ్యాయం. కేవలం రెండు దశాబ్దాల్లో ఒక స్వతంత్ర జడ్పీటీసీ సభ్యుడి స్థాయి నుంచి రాష్ట్ర ముఖ్యమంత్రి పదవి వరకు సాగిన ఈ ఎదుగుదల, ఆయన రాజకీయ నైపుణ్యానికి, ప్రజలతో అనుసంధానానికి నిదర్శనం.

# ద్వేష ప్రసంగాలు

## బహుళత్వ సమాజానికి అంతర్గత ముప్పు



ఒక ప్రసంగం కొన్ని నిమిషాల నిడివి కానీ దాని ప్రభావం మాత్రం సమాజంలో నెలలు, సంవత్సరాల పాటు నిప్పులా రగులుతూనే ఉంటుంది. నవభారత నిర్మాణంలో నేడు ద్వేష ప్రసంగం అనేది కేవలం మాటల గొడవగా మిగలడం లేదు. అది దేశ పౌరుల మధ్య ఉన్న నమ్మకాన్ని, పరస్పర గౌరవాన్ని, అంతిమంగా న్యాయవ్యవస్థపై ఉన్న విశ్వాసాన్ని అంతర్గతంగా దెబ్బతీసే ఒక సామాజిక విషంగా మారుతోంది. ఇటీవలి గణాంకాలు, అత్యున్నత న్యాయస్థానం తీర్పులు, వివిధ విధాన పత్రాలను పరిశీలిస్తే ఈ మహమ్మారి సమాజంలో ఎంత లోతుగా వేళ్లూనుకుందో స్పష్టమవుతోంది.

**గణాంకాలు చెబుతున్న భయానక వాస్తవాలు:**
అమెరికాకు చెందిన సెంటర్ ఫర్ ది స్టడీ ఆఫ్ ఆర్గనైజ్డ్ హేట్ విభాగమైన ఇండియా హేట్ ల్యాబ్ 2026 జనవరిలో విడుదల చేసిన వార్షిక నివేదిక దేశంలో మారుతున్న సామాజిక పరిస్థితులకు అద్దం పడుతోంది. ఈ నివేదిక ప్రకారం, 2025 లెక్కింపు కాలంలో దేశవ్యాప్తంగా మతపరమైన మైనారిటీలను లక్ష్యంగా చేసుకుని ఏకంగా 1,318 ద్వేష ప్రసంగ ఘటనలు చోటుచేసుకున్నాయి. దేశంలోని 21 రాష్ట్రాలు, ఒక కేంద్రపాలిత ప్రాంతంతో పాటు జాతీయ రాజధాని ఢిల్లీ పరిధిలో ఇవి నమోదయ్యాయి. దీనర్థం దేశంలో సగటున రోజుకు నాలుగు ద్వేష ప్రసంగ ఘటనలు జరుగుతున్నాయి. ఈ గణాంకాలను విశ్లేషిస్తే, 2024తో పోలిస్తే 13 శాతం, 2023తో పోలిస్తే ఏకంగా 97 శాతం మేర ఈ ధోరణి పెరగడం గమనార్హం. ఈ నివేదికలోని భౌగోళిక విశ్లేషణ ప్రకారం, అత్యధికంగా ఉత్తరప్రదేశ్‌లో 266 ఘటనలు నమోదు కాగా, మహారాష్ట్ర (193), మధ్యప్రదేశ్ (172), ఉత్తరాఖండ్ (155) తర్వాతి స్థానాల్లో నిలిచాయి. మొత్తం ఘటనల్లో దాదాపు 88 శాతం అధికార బీజేపీ పాలిత రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల్లోనే జరిగినట్టు నివేదిక పేర్కొంది. అయితే, ఏడు ప్రతిపక్ష పాలిత రాష్ట్రాల్లో సైతం 154 ఘటనలు వెలుగుచూశాయి. గత ఏడాదితో పోలిస్తే ఇక్కడ 34 శాతం తగ్గుదల కనిపించినప్పటికీ, ఈ సమస్య ఏ ఒక్క రాజకీయ పార్టీకో లేదా ఒక ప్రాంతానికో పరిమితం కాలేదని, ఇదొక దేశవ్యాప్త జాడ్యంగా మారుతోందని నిపుణులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. మరోవైపు, పౌర హక్కుల సంస్థలైన అసోసియేషన్ ఫర్ ప్రొటెక్షన్ ఆఫ్ సివిల్ రైట్స్ , క్విల్ ఫౌండేషన్ సంయుక్తంగా రూపొందించిన పత్రాల ప్రకారం 2024 జూన్ నుంచి 2025 జూన్ మధ్య దేశంలో 947 ద్వేష సంబంధిత ఘటనలు జరిగాయి. అయితే, వీటిలో కేవలం 13 శాతం ఘటనలపై మాత్రమే పోలీసులు ప్రథమ సమాచార నివేదిక నమోదు చేయడం గమనార్హం. ఇది క్షేత్రస్థాయిలో బాధితులకు న్యాయం అందడంలో ఉన్న వ్యవస్థాగత లోపాలను, ఉదాసీనతను ఎత్తిచూపుతోంది.

**డిజిటల్ వినాశనం: సామాజిక మాధ్యమాల పాత్ర**
ప్రస్తుత సాంకేతిక యుగంలో ద్వేషాన్ని వేగంగా వ్యాప్తి చేయడానికి సామాజిక మాధ్యమాలు ప్రధాన సాధనాలుగా మారుతున్నాయి. నివేదికల ప్రకారం, నమోదైన 1,278 ఘటనల తాలూకు వీడియోలు మొదట సోషల్ మీడియా వేదికల్లోనే ప్రత్యక్షమయ్యాయి. ఇందులో కేవలం ఫేస్‌బుక్ ద్వారానే 942 వీడియోలు, యూట్యూబ్ ద్వారా 246 వీడియోలు విపరీతంగా షేర్ అయ్యాయి. ఇది సదరు డిజిటల్ దిగ్గజాల కంటెంట్ నియంత్రణ వైఫల్యాన్ని స్పష్టం చేస్తోంది. దీనికి తోడు, దేశంలో ఉద్రిక్తతలు తలెత్తినప్పుడు ఈ వ్యాప్తి మరింత తీవ్రమవుతోంది. ఉదాహరణకు, ఏప్రిల్ 2025లో జరిగిన పహల్గామ్ ఉగ్రదాడి తర్వాత కేవలం 16 రోజుల వ్యవధిలోనే దేశవ్యాప్తంగా 98 ద్వేష ప్రసంగ ఘటనలు నమోదు కావడం గమనార్హం. జాతీయ స్థాయి సంఘటనలను ఆసరాగా చేసుకుని సమాజంలో వేగంగా విభజన తీసుకురావడానికి కొన్ని శక్తులు డిజిటల్ వేదికలను ఏ విధంగా వాడుకుంటున్నాయో అనడానికి ఇది నిదర్శనం.

**సామాజిక సామరస్యానికి గండి:**
*ద్వేష ప్రసంగం సృష్టించే అతిపెద్ద నష్టం భౌతికమైనది కాదు, అది మానసికమైనది. ఒక నిర్దిష్ట సమూహాన్ని సమాజానికి శత్రువుగా చిత్రించడం దీని వెనుక ఉన్న ప్రధాన వ్యూహం. వివిధ కుట్ర సిద్ధాంతాలు, అవమానకరమైన పోలికలను పదేపదే ప్రజల్లోకి వదలడం ద్వారా, కాలక్రమేణా అవి సాధారణ పౌరుల మనసుల్లో నిజాలుగా నాటుకుపోతాయి. ఇది కేవలం మాటలకే పరిమితం కాదని, వాస్తవ హింసకు మరియు మారణహోమానికి దారితీసే ముందస్తు సంకేతమని అంతర్జాతీయ పరిశోధకులు హెచ్చరిస్తున్నారు. భారతదేశం వంటి **3,000**కు పైగా కులాలు, **19,500**కు పైగా మాతృభాషలు, విభిన్న సంస్కృతులు కలిగిన బహుళత్వ సమాజంలో, ఇలాంటి విభజన రేఖలు దేశ సమగ్రతకే ప్రమాదకరం. దీర్ఘకాలంలో ఈ అశాంతి దేశ ఆర్థికాభివృద్ధిని, విదేశీ పెట్టుబడులను, పర్యాటక రంగాన్ని మరియు అంతర్జాతీయంగా దేశ ప్రతిష్టను తీవ్రంగా దెబ్బతీస్తుంది.*

**చట్టపరమైన రక్షణలు - అమలులో వైఫల్యాలు:**
భారత రాజ్యాంగంలోని అధికరణ 19(1)(ఏ) పౌరులకు వాక్ స్వాతంత్ర్యాన్ని కల్పిస్తున్నప్పటికీ, అది నిరంకుశమైనది కాదు. దేశ సార్వభౌమత్వం, ప్రజా శాంతి, నైతికతను కాపాడటం కోసం అధికరణ 19(2) ద్వారా సహేతుకమైన ఆంక్షలను విధించే అధికారం ప్రభుత్వాలకు ఉంది. గతంలో ఉన్న ఐపీసీ సెక్షన్ 153ఏ, 295ఏ స్థానంలో అమల్లోకి వచ్చిన కొత్త భారతీయ న్యాయ సంహిత 2023 లోని సెక్షన్ 196 ప్రకారం మతం, జాతి, భాష, ప్రాంతం ఆధారంగా వైషమ్యాలను ప్రేరేపించడం తీవ్రమైన నేరం. దీనికి గరిష్ఠంగా మూడేళ్ల జైలు శిక్ష, ఒకవేళ ఈ ప్రసంగాలు పూజా స్థలాల్లో జరిగితే ఐదేళ్ల వరకు కఠిన శిక్ష విధించే అవకాశం ఉంది. అయితే, చట్టాలు ఎంత కఠినంగా ఉన్నా క్షేత్రస్థాయిలో వాటి అమలు నామమాత్రంగానే సాగుతోంది. నేషనల్ క్రైమ్ రికార్డ్స్ బ్యూరో గణాంకాల ప్రకారం, ఈ తరహా కేసుల్లో నిందితులకు శిక్ష పడే రేటు కేవలం 20.2 శాతం మాత్రమే. అంటే ఐదు కేసుల్లో నాలుగు కేసులు చట్టపరమైన తార్కిక ముగింపునకు నోచుకోవడం లేదు. అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు ఇటీవల (2026 ఏప్రిల్) ఒక కీలక పిటిషన్‌ను విచారిస్తూ, దేశంలో ద్వేష ప్రసంగాలు, పుకార్ల సమస్య పెరగడానికి చట్టాల కొరత కారణం కాదని, ఉన్న చట్టాలను సరిగ్గా అమలు చేయకపోవడమేనని నిర్మొహమాటంగా స్పష్టం చేసింది. లా కమిషన్ 267వ నివేదిక సూచనల మేరకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చట్ట సవరణలు పరిశీలించవచ్చని పేర్కొంది. గతంలో తీశీన్ అబ్దుల్లా వర్సెస్ యూనియన్ ఆఫ్ ఇండియా కేసులోఎలాంటి ముందస్తు ఫిర్యాదు లేకపోయినా పోలీసులు స్వయంగా (సుమోటో) కేసులు నమోదు చేయాలని ఆదేశించినప్పటికీ, ఆచరణలో ఆ ఉత్తర్వులు నత్తనడకనే సాగుతున్నాయి. ఈ నేపథ్యంలో, కర్ణాటక ప్రభుత్వం 2025లో ప్రత్యేకంగా హేట్ స్పీచ్ అండ్ హేట్ క్రైమ్స్ ప్రివెన్షన్ బిల్లును ప్రతిపాదించడం దేశంలోనే ఒక వినూత్న ప్రయోగంగా నిలిచింది.

**భిన్న కోణాలు - అంతర్జాతీయ సవాలు:**
ఈ నివేదికలు, గణాంకాలపై దేశంలో భిన్న స్వరాలు కూడా వినిపిస్తున్నాయి. కొన్ని స్వచ్ఛంద సంస్థల నివేదికలు రాజకీయ ప్రేరేపితమైనవని, వాటి పరిశోధనా పద్ధతుల్లో లోపాలు ఉన్నాయని కొందరు వాదిస్తున్నారు. రాజకీయ విమర్శలను లేదా దేశ భద్రతకు సంబంధించిన కఠిన వ్యాఖ్యలను కూడా ద్వేష ప్రసంగాలుగా ముద్ర వేయడం వల్ల పౌరుల ప్రాథమిక వాక్ స్వాతంత్ర్యం హరించుకు పోయే ప్రమాదం ఉందనే ఆందోళన అధికార వర్గాల నుంచి వ్యక్తమవుతోంది. న్యాయపరంగా చూస్తే, అవమానం, అసంతృప్తి వంటి పదాల నిర్వచనాలు ఆత్మాశ్రయంగా ఉండటంతో చట్టాలు దుర్వినియోగం అయ్యే అవకాశం లేకపోలేదు. వాక్ స్వాతంత్ర్యానికి, ద్వేష ప్రసంగానికి మధ్య ఉన్న లక్ష్మణ రేఖను స్పష్టంగా నిర్వచించడం నేటికీ న్యాయవ్యవస్థకు ఒక సవాలుగా మిగిలింది. అంతేకాకుండా, ఇది కేవలం భారతదేశానికే పరిమితమైన సమస్య కాదు. అమెరికా, యూరప్, మయన్మార్ వంటి దేశాల్లో సైతం సామాజిక మాధ్యమాల ద్వారా వ్యాపించిన ద్వేషం జాతి, మత ఘర్షణలకు దారితీసిన ఉదాహరణలు ఉన్నాయి. ఐక్యరాజ్యసమితి సైతం ద్వేష ప్రసంగాన్ని ప్రజాస్వామ్య వ్యవస్థలకు, ప్రపంచ శాంతికి మరియు సుస్థిర అభివృద్ధికి పెద్ద ముప్పుగా ప్రకటించింది.
సమాజంలో ద్వేష ప్రసంగం అనేది ఒక వివిక్త లేదా ఒంటరి ఉదంతం కాదు, అది వ్యవస్థను నిర్వీర్యం చేసే ఒక క్రమబద్ధమైన ప్రక్రియ. కేవలం చట్టాలు, కోర్టుల ద్వారానే దీనిని అరికట్టడం సాధ్యం కాదు. రాజకీయ నాయకత్వంలో స్వీయ నియంత్రణ, సామాజిక మాధ్యమాల జవాబుదారీతనం మరియు పౌర సమాజం యొక్క చైతన్యం దీనికి అత్యంత అవసరం. బహుళత్వమే ప్రధాన బలంగా వర్ధిల్లుతున్న భారతదేశంలో, ద్వేషం అనేది ఎన్నికల సాధనంగా మారకుండా చూసుకోవాల్సిన బాధ్యత మీడియా, న్యాయవ్యవస్థపై ఉంది. ఏ పార్టీ అధికారంలో ఉన్నా ద్వేషాన్ని నిర్మొహమాటంగా ఖండించడం, బాధితులకు త్వరితగతిన న్యాయం అందించడం, పాఠశాల స్థాయి నుంచే పిల్లల్లో పరమత సహనాన్ని, మానవీయ విలువలను పెంపొందించడం ద్వారానే భవిష్యత్తులో ఒక సంఘటిత, శాంతియుత సమాజాన్ని నిర్మించగలం.


**డా .సూర్యదేవర రామకృష్ణ,**
**9490754169**

# కేంద్ర మంత్రి వర్గం బాధ్యతల నిరాకరణ

## జన్-జీ యువత "కొత్త లాజిక్"





ప్రస్తుతం సామాజిక మాధ్యమాల్లో ఓ సరళమైన, గాఢమైన అర్థాన్ని కలిగి ఉన్న మీమ్ వైరల్ అవుతోంది. అందులో కేంద్ర ప్రభుత్వంలోని ముగ్గురు కీలక మంత్రుల చిత్రాలను ఉంచి, వారి శాఖల్లో జరుగుతున్న వైఫల్యాలకు వారు బాధ్యత వహించడం లేదని ఆరోపించారు. ఆర్థిక మంత్రి ద్రవ్యోల్బణానికి బాధ్యులేనని, విద్యా మంత్రి పేపర్ లీక్‌లకు బాధ్యులేనని, విదేశాంగ మంత్రి విఫలమైన విదేశాంగ విధానానికి బాధ్యులేనని తెలుపుతూ "కొత్త భారత్ లాజిక్" అనే క్యాప్షన్ పెట్టారు. ఈ "కొత్త భారత్ లాజిక్" పాలకుల అహంభావాన్ని, ప్రజాస్వామ్యబద్ధమైన బాధ్యతల పట్ల వారికున్న నిర్లక్ష్యాన్ని తెరపైకి తెస్తోంది. ఎన్నికల్లో గెలిచిన అనంతరం, ప్రభుత్వం యొక్క ప్రతి మంత్రి తన శాఖలో సంభవించే అసమర్థతను తోసిపుచ్చి, ప్రజలు అనుభవిస్తున్న బాధను పట్టించుకోని దృక్పథం, దేశ రాజకీయ సంస్కృతిగా దిగజారి పోతున్నదనే విమర్శలకు బలాన్ని చేకూరుస్తుంది.
ద్రవ్యోల్బణం, ఆర్థిక మాంద్యం నేపథ్యంలో దేశ ఆర్థిక వ్యవస్థ ఒక కీలక ఘట్టంలో ఉంది. గత దశాబ్దం క్రితం అమెరికా డాలర్తో పోలిస్తే భారత రూపాయి విలువ 60-65 స్థాయిలో ఉండగా, నేడు అది 83 రూపాయల దాటి, నానాటికీ పతనం అవుతోంది. ఈ రూపాయి క్షీణత దేశాంతర దిగుమతుల ఖర్చును పెంచి, పెట్రోలియం, ఇతర నిత్యావసర వస్తువుల ధరలపై ప్రత్యక్ష ప్రభావాన్ని చూపుతోంది. కేంద్రం 'మేక్ ఇన్ ఇండియా' నినాదాలతో ఎగుమతులను ప్రోత్సహించాలని ప్రయత్నిస్తున్నా, గ్లోబల్ సరఫరా గొలుసుల ఒడిదుడుకులు, దేశీయ పరిశ్రమల అభివృద్ధిలో వెనుకబాటు కారణంగా పరిస్థితి ప్రతికూలంగానే ఉంది. ఆర్థిక మంత్రి ప్రతి ఏడాది బడ్జెట్ ను ఎంత అద్భుతంగా ప్రదర్శించినా, వీధుల్లో అమ్మే పాలు,పండ్లు, ఉప్పు,పప్పు, వంటి నూనె, కూరగాయల ధరలు పెరిగినప్పుడు పేద, మధ్యతరగతి కుటుంబాలు భరించాల్సిన ఆర్థిక భారాన్ని గురించి ఆమె బడ్జెట్ ప్రసంగాలు గుర్తించడం లేదు. ద్రవ్యోల్బణం యొక్క సూక్ష్మ డేటాను ఆమె సమర్థవంతంగా చూపించినా, దాని వాస్తవ ప్రభావం ప్రజల జీవన ప్రమాణాలపై పడిన తీవ్రమైన ఒత్తిడిని విస్మరించలేము.
ఇక విద్యా రంగం, యువత సంక్షోభం మాటకొస్తే పరిస్థితి మరింత బాధాకరం. రాష్ట్రస్థాయి పోటీ పరీక్షలు, యుపిఎస్సి, జేఈఈ, నీట్ వంటి జాతీయస్థాయి పరీక్షల్లో పేపర్ లీక్‌లు అసాధారణమైన ఘటనలుగా మారిపోయాయి. లక్షలాది మంది యువకులు సంవత్సరాల తపనతో, ఆశలతో పరీక్షలు రాస్తే, ఆ ప్రశ్నాపత్రాలు లీక్ అయ్యి, మళ్లీ పరీక్షలు రద్దవడం వారి కలలను పిండిచేస్తోంది. ఈ సమస్యను పరిష్కరించడానికి విద్యా మంత్రిత్వ శాఖ చట్టాన్ని తీసుకొచ్చినా, అది కేవలం ఒక రియాక్టివ్ స్టెప్ మాత్రమే. సాంకేతిక లోపాలను సరిచేసి, పారదర్శకతను తీసుకురావడానికి చేసే నిజమైన సంస్కరణలు జరగలేదు. పేపర్ లీక్‌లకు ఎవరు బాధ్యులు? ఆ ప్రశ్నకు నిర్దిష్ట సమాధానం లేదు. ఈ పరిస్థితుల నేపథ్యంలో, దేశంలో నిరుద్యోగ సమస్య కూడా కొనసాగుతోంది. సెంటర్ ఫర్ మానిటరింగ్ ఇండియన్ ఎకానమీ (సీఎంఐఈ) యొక్క సర్వేలలో కూడా నిరుద్యోగం రేటు ఆందోళనకరంగా ఉండటం గమనార్హం. అత్యంత విద్యావంతులైన యువత కూడా తగిన ఉపాధి లేక గుర్తింపు కోల్పోతున్న కథనాలు ఈ రోజు దేశంలో సర్వసాధారణం.
విదేశాంగ విధానాల విషయానికి వస్తే, అంతర్జాతీయ రంగంలో భారత్ ఇటీవలి కాలంలో గణనీయమైన ప్రగతిని సాధించింది. జీ20 సదస్సు విజయవంతం, రష్యా-ఉక్రెయిన్ యుద్ధంలో సమతుల్య వైఖరి వంటి అంశాల ద్వారా విదేశాంగ మంత్రి ప్రశంసలు పొందినా, మా పొరుగు దేశాలతో సంబంధాల పరిస్థితి మాత్రం ఆందోళనకరంగా ఉంది. చైనాతో సరిహద్దులో రెండేళ్లుగా ఎలాంటి పరిష్కారం కుదరకపోవడం, మాల్దీవ్స్ వంటి చిన్న దేశాలతో ఏర్పడిన రాజకీయ అగాధం, పాకిస్తాన్ తో ఉన్న సంబంధాల్లో శత్రు పూర్వక పరిస్థితి, భారత్ తన "ఇరుగు, పొరుగు దేశాలతో ఉన్న సంబంధాలు కూడా గతంలో కంటే క్షీణించాయి. ఈ సంఘటనలు మొదట" (నైబర్ హుడ్ ) విధానాన్ని విఫలమయ్యేలా చేస్తున్నాయి. ఈ అంశాల విషయంలో విదేశాంగ మంత్రికి బాధ్యత లేదనడం లోకాన్ని మోసం చేయడమే. మంత్రిత్వ శాఖకు ఒక దిశానిర్దేశం చేయడం, ప్రజలకు సమాధానం ఇవ్వడం ఆయన కర్తవ్యం. కానీ పేరు ప్రఖ్యాతుల గొప్పల ప్రచారం వెనుక రాజకీయ వైఫల్యాలను కప్పిపుచ్చడం జరుగుతోంది. ఈ "కొత్త భారత్ లాజిక్" లో ప్రధానంగా చర్చించాల్సిన అంశం ఏమిటంటే, ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ యొక్క మౌనం. విపక్షాలు పేపర్ లీక్‌లు, రైతుల ఆందోళనలు, కార్మికుల ఉపాధి సమస్యలు, ఆరోగ్య రంగ సంక్షోభం, ఆర్థిక పతనం వంటి అంశాలను పార్లమెంటులో లేవనెత్తినప్పుడు, ప్రభుత్వం యొక్క చురుకైన పాత్ర కనిపించడం లేదు. ప్రశ్నలు తప్పించుకొనే ధోరణి సర్వత్రా కనిపిస్తుంది. ఇవన్నీ ఎందుకు జరుగుతున్నాయి అనేదానికి ప్రధాని ఎటువంటి సమాధానం ఇవ్వట్లేదు. ప్రజలు గత 12 ఏళ్లుగా ఒకే రకమైన సమస్యలతో బాధలు పడుతున్నారు. ఈ సమస్యలు పరిష్కరించడానికి ప్రభుత్వం ఎటువంటి ఉత్సాహం , స్థిర సంకల్పాన్ని చూపడం లేదని ప్రజల అభిప్రాయం. రైతులు తమ పంటలకు కనీస మద్దతు ధర (మినిమం సపోర్ట్ ప్రైజ్ )(ఎంఎస్ పీ) కోసం ఎదురు చూస్తూ, రాజధానిలో నిరసనలు చేస్తుంటే, ప్రభుత్వం ఎటువంటి స్పందన ఇవ్వట్లేదు. ఆర్థిక సంక్షోభం నడుమ రైతు ఆత్మహత్యలు కూడా పెరుగుతున్నాయనే ఆందోళన ఉంది. విద్యార్థుల నుండి కార్మికుల వరకు, దేశాన్ని నడిపించే ప్రతి వర్గాన్ని విస్మరిస్తూ, స్థూల ఆర్థిక డేటా మరియు దేశ అంతర్జాతీయ ఖ్యాతి గురించి మాత్రమే మాట్లాడే ప్రచార యంత్రాంగాన్ని సృష్టించారు.
అంతిమంగా, ఈ విశ్లేషణ ప్రజాస్వామ్య పాలనలో ఉండే ఒక ప్రాథమిక లోపాన్ని ఎత్తి చూపుతుంది. అధికారం అలాగే బాధ్యత అనేవి ఒకే నాణేనికి రెండు వైపులా ఉన్న ఇరు పార్శ్వాలు. ప్రభుత్వంలోని మంత్రులు అధికారాన్ని మాత్రమే ఆస్వాదించి, వైఫల్యాలను తోసిపుచ్చినప్పుడు, ఆ పాలనపై ప్రజలకు నమ్మకం కోల్పోతారు. ప్రధాని మోదీ గత దశాబ్దంలో మార్కెట్ యొక్క ఎత్తులను, దేశ అంతర్జాతీయ గుర్తింపును పెంచినా, ఆయన విదేశీ ప్రయాణాలు ప్రజల జీవితాల్లో మార్పులు తీసుకురాలేదు. ద్రవ్యోల్బణం, రూపాయి విలువ పతనం, పేపర్ లీక్‌లు, నిరుద్యోగం, రైతు సమస్యలు ఒక్కటొక్కటిగా తీవ్రంగా విఫలమైనప్పుడు, "కొత్త భారత్" అనే నినాదం ప్రజల కళ్లలో కేవలం ప్రభుత్వ ప్రచార ప్రచారంగానే మిగిలిపోతుంది. ఇటువంటి బాధ్యతా రహిత రాజకీయ నైతికత ఎప్పటికీ దేశాన్ని అభివృద్ధి వైపు నడిపించలేదు. నిజమైన పరిష్కారం మంత్రులకు బాధ్యతలు అప్పగించడంలో కాదు, వారికి జవాబుదారీతనం తప్పనిసరి చేయడంలో ఉంది. ఈ సంక్షోభం నుండి బయటపడాలంటే, ప్రభుత్వం మౌనాన్ని విడిచి, తప్పులను ఒప్పుకుని, వాటిని సరిచేసే ప్రయత్నాలలో నిమగ్నం కావాలి. లేకపోతే, 'కొత్త భారత్' కల ఒక కలగానే మిగిలిపోయి, నిజమైన బాధ్యత లేని రాజకీయాలు ప్రజాస్వామ్యాన్ని మళ్లీ తీవ్ర సంక్షోభం వైపు నడిపిస్తాయని చెప్పక తప్పదు.



**డాక్టర్ కోలాహలం రామ్ కిశోర్**
**9849328496.**

# రాజకీయ ఖైదీలను విడుదల చేయాలి



దేశంలో ప్రభుత్వాలు ప్రజా స్వామికంగా ఉన్నప్పుడు ప్రజా స్వామిక ఉద్యమాలు బలంగా కొనసాగాయి. అందులో భాగంగానే ఆదివాసీల హక్కుల కోసం దళితుల హక్కుల కోసం బలమైన చట్టాలను తీసుకురాగలిగింది. కానీ నేడు గత దశాబ్ద కాలంగా ఉద్యమాల పై తీవ్రమైన అణచివేత కొనసాగుతుంది. ఈ అణచివేత 1985 టాడా నుంచి మొదలై ఉపా వరకు బలంగా కొనసాగుతూ వస్తుంది. దేశంలో ప్రజాస్వామిక బహిరంగ ఉద్యమాలు కనుచూపు మేరకు అందకుండా అణచివేతకు గురయ్యాయి. ఎంతో కొంత నక్సల్బరీ శ్రీకాకుళ ప్రేరణతో ప్రారంభమైన రైతాంగ సాయుధ ఉద్యమాలు అటవీ ప్రాంతంలో విస్తరిస్తున్నప్పటికి 2024 కగార్ లక్షలాది సైనిక బలగాలతో నిర్బంధం కొనసాగి వేలాదిగా హత్యలు చేసి ఉద్యమ ప్రాంతాలన్నింటిని నిశ్శబ్దం చేసిన స్థితిని మోడి అమిత్‌షాలు ఇప్పటికే పార్లమెంటులో ప్రకటించి ఉన్నారు. కగార్ నేపథ్యంలో ఎన్ని వేల హత్యలు జరిగాయో అంతకు రెండుమూడింతలు బలవంతపు లొంగుబాట్లు కొనసాగాయి. ఆ లొంగుబాట్లలో కూడా ఎక్కడ కూడా ప్రజాస్వామ్యం ఉన్నట్లు స్పష్టత లేనప్పటికి ఇప్పటికి మాత్రం ఉద్యమకారుల పట్ల ప్రజాస్వామికంగా వ్యవహరిస్తున్నట్లుగా ప్రభుత్వాలు ప్రకటిస్తున్నాయి. మరొకవైపు వారందరిపై నిర్బంధపు కత్తి వేలాడుతూ ఉందని, వారి మాటల్లోనే మిగతా వామపక్ష పార్టీల మాటల్లో గాని, స్పష్టమవుతున్నది. ఒకవైపు లొంగిపోయిన ఉద్యమకారులందరికి రెడ్ కార్పెట్ పరుస్తామన్న ప్రభుత్వాలే వారిపై షరతులతో కూడిన నిర్బంధాన్ని విధించి కనీసం వారి తలలకు ప్రకటించిన వెలలను కూడా వెంటనే ఇవ్వకుండా షరతులు విధించినట్లుగా తెలుస్తుంది. పౌర హక్కుల సంఘం ప్రభుత్వాలు ఏ ఉద్యమానికైనా ఆ ఉద్యమ పునాదులను శాస్త్రీయ దృష్టితో పరిశీలించాలని ప్రభుత్వాలను పదే పదే కోరుతూ వస్తున్నది. కానీ ఆదిలాబాదులో ఆదివాసీల పోరాటం ప్రధానంగా కొమురం భీం పోరాటం నేపథ్యంలో అప్పుడున్న నిజాం నవాబు కూడా హెమన్‌డార్ఫ్ అనే మానసిక శాస్త్రవేత్తను పిలిపించి ఆదివాసీల స్థితిగతులను అంచనా వేయడానికి ప్రయత్నం చేశారు. కానీ నేడు దేశంలో ప్రజాస్వామ్యం పేరు మీద ఫాసిజం పాలన చేస్తున్న విషయాన్ని మనందరం అంగీకరిస్తున్నాం. రాజ్యాంగం ప్రాథమిక హక్కులు ప్రజలకు కరువైపోయి దశాబ్దాలు గడుస్తున్నాయి. ప్రజలు తప్పనిసరి పరిస్థితుల్లోనే ప్రత్యామ్నాయంగా పోరాటాలను ఎన్నుకుంటున్నారు. ప్రభుత్వాలు ఎక్కడా కూడా ఆ పోరాటాలను ప్రజాస్వామ్య దృష్టితో చూడడం లేదు. అందుకే ఆ పోరాటాలు అనేక రూపాల్లోకి మారిపోయాయి. ఈ నేపథ్యం నుంచే ఏ పార్టీకి చెందిన పాలకులైనా రాజ్యాంగాన్ని ప్రజాస్వామ్యాన్ని అనచివేసి ప్రజల మౌళిక హక్కులను కూడా నిర్ధాక్షన్యంగా అణచివేసి పాలన చేస్తున్నాయి. ఈ నేపథ్యంలోనే ప్రజలందరు ఏదో ఒక రాజకీయ పోరాటంలో సమీకృతమయ్యారు.

ఒక వైపు కేంద్రా రాష్ట్ర ప్రభుత్వాలు, రాష్ట్రాల డిజి పి లు తెలంగాణ, ఆంధ్రాప్రదేశ్, ఛత్తీస్ గఢ్, ఒడిషా, మహారాష్ట్రాలలో మావోయిస్టు ఉద్యామం ఇక ఏమీ మిగలలేదాని, ముగిసిపోయిందాని ప్రకటించి ఉన్నారు. 2024 జనవరి నుండి 27 నెలలుగా ఆపరేషన్ కగార్ పేరుతో 9 లక్షల అర్ధ సైనిక బలగాలతో బస్తర్‌పై అణచివేతను కొనసాగించి 900ల మందికి పైగా ఆదివాసీలను మావోయిస్టులను అత్యంత అమానవీయంగా హత్య చేసింది. ఆ స్థితిలో గత ఏడాది కాలంగా కొద్ది మంది ఉద్యమంతో విభజించి లొంగిపోవడం, మరికొంత మంది కేంద్రకమిటీ సభ్యులతో సహా వందాలాది మంది మావోయిస్టు కార్యకర్తలు ఉద్యమం వీడి బయటకు వచ్చారు ప్రభుత్వం వారిని ఎటువంటి కేసులు లేకుండా ఇళ్లకు పంపించివేసింది. అటువంటప్పుడు ఆ మావోయిస్టు ఉద్యమానికి సహకరించారనే కారణంతో, లేదా ఆ ఉద్యమంలో పని చేశారనే కారణంతో వందలాది సాధారణ కార్యకర్తలను కేసులు పెట్టి జైలుపాలు చేసింది. వాళ్ళందరు ఇప్పటికీ ప్రభుత్వం జైళ్లలోనే ఉంచటం ఎలా న్యాయం అవుతుంది. మావోయిస్టు ఉద్యమం ముగిసిందని పార్లమెంటులో హోంమంత్రి ప్రకటన చేసిన నేపథ్యంలో ఇప్పుడు జైలు శిక్ష అనుభవిస్తున్న వారిని ఆ కేసులన్నింటిని రద్దు చేసి వెంటనే విడుదల చేయాల్సిన అవసరం ఉంది.

ఈ రాజకీయ ఖైదీలలో కొందారు తీవ్ర అనారోగ్య సమస్యలతో బాధా పడుతున్నారు. ఉదాహరణకు మూల దేవేందార్ రెడ్డి (60 ఏళ్ళకు పైబడిన వాడు) కి దాదాపుగా రెండు కళ్ళు కనిపించడం లేదు. ప్రస్తుతం ఈయనను జగ్దల్ పూర్ జైల్లో ఉన్నాడు. చంచల్‌గూడా జైల్లో ఉన్న కర్తమ్ జోగా పక్షవాతంతో బాధా పడుతూ కదాలలేని స్థితిలో జైలు ఆసుపత్రిలోనే విచారణ ఖైదీగా ఉన్నాడు. గంగాధర్ రావు 75 ఏళ్ళకు పైబడినవాడు. నాలుగేళ్లకు పైగా ఎటువంటి విచారణ లేకుండా జైలులో ఉన్నాడు. శివారెడ్డి 12 ఏళ్లుగా విచారణ ఖైదీగా ఎటువంటి విచారణ లేకుండా ఉన్నాడు. పూవర్తి గ్రామానికి చెందిన అడ్మాల్ కు సంబంధించిన ఫైళ్ళు జిల్లాల పునర్విభజన సమయంలో మిస్ ప్లేస్ చేసినందుకు దొరకక 12 ఏళ్లుగా జైలులో ఉన్నాడు. కమల మూడేళ్లుగా, రజిత నాలుగేళ్లుగా చంచల్‌గూడ మహిళా జైల్లో ఉన్నారు. మిగిలిన వారందారూ ఏడాదిగా జైల్లో ఉన్నారు. ఈ కాలంలోనే మావోయిస్టు కేంద్ర కమిటి నాయకుడు రామచంద్రా రెడ్డి అంత్యక్రియల సందార్భంలో అమిత్ షా ను విమర్శించిన నేరానికి భారత్ బచావో నాయకుడు ఇన్నయ్యను ఊపా కిందా అక్రమ కేసు బనాయించి జైలు పాలు చేసింది. ఆయన జైలులో ఉన్న కాలంలోనే ఆయన తల్లి, తండ్రి ఇరువురూ మరణించారు. ఆయన కూడా ఎన్నో అనారోగ్య సమస్యలతో బాధపడుతున్నా బెయిలు ఇవ్వడం లేదు. మరో మావోయిస్టు నాయకుడు, మహారాష్ట్రకు చెందిన సంజయ్ దీపక్ రావు కూడా గత మూడేళ్లకు పైగా విచారణ ఖైదీగానే చంచల్ గూడ జైల్లో ఉన్నాడు. విశాఖ పట్టణం జైల్లో 10 మంది ఉన్నారు. రాజమండ్రి, కాకినాడ, నెల్లూరు తదితర ఆంధ్రా జైళ్ళలో 40-50 మంది దాకా ఉన్నారు. ఆంధ్రాప్రదేశ్ జైళ్ళలో ఉన్న వాళ్ళు కూడా అత్యధికులు ఆదివాసీలే. ఇందులో సాకే కళావతి విశాఖ పట్టణం జైల్లో ఏడు ఏళ్లుగా ఉంది. ఈమె పై 55 అక్రమ కేసులు మోపారు. కొర్రా నాగేశ్వర రావు పై 40 కేసులు, వంతల రామకఅష్ణ పై 45 కేసులు, మర్రి వలస పై 25 కేసులు, కొర్ర సింగ్రు పై 20 కేసులు మోపారు. దేవేంద్రా, శిల్ప మూడేళ్లకు పైబ డి జైల్లో ఉన్నారు.

తెలుగు రాష్ట్రాలకు చెందిన మరెంతో మంది ఇతర రాష్ట్రాల జైళ్ళలో ఉన్నారు. ముఖ్యంగా మధ్యాప్రదేశ్ లోని జబ ల్ పూర్, భోపాల్, సాగర్ జైళ్ళలో శిక్షపడిన ఖైదీలుగా ఐదుగురు 17 ఏళ్లుగా జైల్లో ఉన్నారు. వీరందారూ కూడా దాదాపు ఇన్ని ఏళ్లుగా ఎటువంటి మూలాఖత్ లు కూడా లేకుండా ఉన్నారు. జీవిత కాలపు శిక్ష పడిన అనేక మంది ఇతర ఖైదీలు అవే జైల్లనుండి 14 ఏళ్ల ప్రభుత్వం ముందాస్తు విడుదాలకు నోచుకోని విడుదాల అయ్యారు. కానీ వీరిని మాత్రం విడుదాల చేయలేదా. జబల్ పూర్ జైల్లోనే అశోక్ రెడ్డి, ఆయన భార్య కుమారి పొట్టాయి నాలుగేళ్లుగా విచారణ ఖైదీలుగా ఉన్నారు.

జగ్దల్ పూర్ మహిళా జైల్లో 108 ఖైదీలు ఉండగా పద్మా, శిరీష తప్ప మిగిలిన వారందారూ ఆదివాసీలే. 2007 నుండి 2017 వరకు జైల్లో గడిపి తీవ్ర అనారోగ్యం పాలైన బెల్లాల పద్మా మళ్ళీ గత మూడేళ్ళుగా మళ్ళీ అక్రమ కేసులో జగ్దల్ పూర్ జైల్లో ఉంది.

జైలు నిర్బంధంలో ఉన్న రాజకీయ ఖైదీలు తమ విడుదల కోసం తాముగా ప్రయత్నం చేయనేని నేపథ్యంలో రాష్ట్రంలో ఉన్న వామపక్ష పార్టీలు వారి యొక్క స్థితిగతులను గమనించి వారి విడుదల కోసం ప్రజలు ప్రజాస్వామిక వాదులు వామపక్షాలు బుద్ధిజీవులు ప్రయత్నించాలి.



**ఎన్. నారాయణ రావు**
**ప్రధాన కార్యదర్శి**
**పౌరహక్కుల సంఘం**

# పంట మార్పిడి, ఆయిల్‌పామ్ పంటల సాగును ప్రోత్సహించాలి

● రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు

**మెదక్ బ్యూరో చీఫ్, జులై 4 (జనం సాక్షి) :** పంట మార్పిడి విధానాలు, ఆయిల్ పామ్ పంటల సాగు విస్తీర్ణం పెంచేలా రైతులను అధికారులు ప్రోత్సహించాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు అధికారులను ఆదేశించారు. సీఎస్ సంజయ్ జాజు శనివారం హైదరాబాదులోని రాష్ట్ర సచివాలయం నుంచి అన్ని జిల్లాల కలెక్టర్లు అధికారులతో వ్యవసాయ శాఖపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రాష్ట్రంలో 2026 – 27 సంవత్సరానికి 85 వేల ఎకరాలలో ఆయిల్ పామ్ పంట సాగు చేసేందుకు లక్ష్యంగా నిర్దేశించామన్నారు. దీనికి అనుగుణంగా జిల్లాలలో అధికారులు చొరవ తీసుకోవాలన్నారు. పంట మార్పిడి విధానాలను అవలంబించాలన్నారు. కూరగాయల సాగు వైపు దృష్టి సారించాలని వివరించారు. సూక్ష్మ సేద్య పద్ధతులు రైతులు పాటించేలా వారిని ప్రోత్సహించాలని తెలిపారు. యూరియా, డిఎపి, ఇతర కాంప్లెక్స్ ఎరువులన్నీ రైతులకు సరిపడినన్ని అందించాలన్నారు. ఎరువులను పక్కదారి పట్టిస్తే కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లా కలెక్టర్లు స్వయంగా ఈ అంశంపై



పటిష్ట నిఘా ఉంచాలని వివరించారు. ఫార్మర్ రిజిస్ట్రీ ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. జిల్లాల వారీగా ఫార్మర్ రిజిస్ట్రీ ప్రక్రియను సమీక్షించారు. దేశంలోనే ఫార్మర్ రిజిస్ట్రీలో తెలంగాణ రాష్ట్రం 71.45 శాతం తో మొదటి స్థానంలో ఉందని అన్నారు. వర్షాకాలం కాలానుగుణ వ్యాధులు వ్యాపించే ప్రమాదం ఉందని, అధికారులంతా అప్రమత్తంగా ఉండాలని సూచించారు. డెంగ్యూ, మలేరియా, టైఫాయిడ్ తదితర వ్యాధులు వ్యాపించకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లా కలెక్టరేట్లోని సమావేశం మందిరం నుంచి ఈవీసీ లో అదనపు కలెక్టర్ నగేష్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ నగేష్ మాట్లాడుతూ జిల్లాలో ఆయిల్ పామ్ పంటల సాగు విస్తీర్ణం పెంచేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు వివరించారు. మండలాల వారిగా లక్ష్యాలను చేరుకునేందుకు ప్రణాళికలను అమలుపరుస్తున్నామని చెప్పారు. రైతుల అవసరాల మేరకు యూరియాను అందిస్తామన్నారు. యూరియా పక్కదారి పట్టకుండా పటిష్ట నిఘా వ్యవస్థ ఏర్పాటు చేశామని తెలిపారు. కాలానుగుణ వ్యాధులు వ్యాప్తి చెందకుండా తగిన చర్యలు తీసుకుంటున్నామని వివరించారు. స్వయంగా ప్రభుత్వ ఆసుపత్రులను తనిఖీ చేశామని, వైద్య శాఖ అధికారులతో సమావేశాలు ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. పారిశుధ్య కార్యక్రమాలను విస్తృతంగా కొనసాగిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి అంబదాస్ రాజేశ్వర్, వ్యవసాయ అధికారి దేవకుమార్, పంచాయతీ అధికారి యాదయ్య,డి,పి ఆర్ వో రామచంద్ర రాజు,జిల్లా వైద్యాధికారి జ్ఞానేశ్వర్, ఇంటర్ విద్యాధికారి మాధవి,జిల్లా విద్యాధికారి రాజు,డి సి హెచ్ శివదయాల్, ఉద్యాన వన శాఖ అధికారి ప్రతాప్ సింగ్ ,తదితరులు పాల్గొన్నారు.

## అర్హులందరూ ఓటరు వివరాలు ధృవీకరించుకోవాలి



**రాజేంద్రనగర్, జూలై 4 (జనంసాక్షి) :** మీ ఓటు.. మీ గొంతుగా ప్రతి అర్హత కలిగిన ఓటరు తమ ఓటరు వివరాలను తప్పనిసరిగా ధ్రువీకరించుకోవాలని మాజీ వైస్ చైర్మన్ నరేందర్ రెడ్డి పిలుపునిచ్చారు. ప్రత్యేక ఓటరు జాబితా సవరణ(ఎస్ఐఆర్) కార్యక్రమంలో భాగంగా రాణి రుద్రమదేవి పార్క్ వద్ద ప్రత్యేక శిబిరాన్ని నిర్వహించారు. మాజీ చైర్మన్ నరేందర్, మాజీ అధ్యక్షులు మెరుగు జితేందర్, మాజీ కార్పొరేటర్ లక్ష్మీనారాయణ, అల్కాపూర్ రెసిడెంట్స్ అసోసియేషన్ అధ్యక్షుడు రామయ్యతో పాటు స్థానిక నివాసితులు, కాలనీ సంక్షేమ సంఘాల సహకారంతో ఈ శిబిరాన్ని ఏర్పాటు చేశారు. శిబిరంలో కొత్త ఓటరు నమోదు, ఓటరు జాబితాలో పేర్ల సవరణ, చిరునామా మార్పు, ఇతర ఓటరు జాబితా సంబంధిత సేవలను ఒకే చోట అందుబాటులో ఉంచడంతో నివాసితులు సేవలను వినియోగించుకున్నారు. శిబిరం విజయవంతం కావడానికి సహకరించిన బీఎల్ఓలు, ఆఫీసర్లు , ఎన్నికల శాఖ అధికారులు, కాలనీ సంక్షేమ సంఘాలు, వాలంటీర్లు పాల్గొన్నారు.

## రోడ్డు భద్రత ప్రతి ఒక్కరి బాధ్యత



**ఇబ్రహీంపట్నం, జూలై 4 (జనం సాక్షి) :** ఇబ్రహీంపట్నంలోని శాస్త గార్డెన్స్‌లో శనివారం ఉదయం "బి ఆర్ ఆర్ ఫౌండేషన్" ఆధ్వర్యంలో 1000 మందికి ఉచిత హెల్మెట్ పంపిణీ కార్యక్రమం ఘనంగా జరిగింది. రోడ్డు ప్రమాదాలను నివారించడం, ప్రజల్లో ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన పెంపొందించడమే లక్ష్యంగా నిర్వహించిన ఈ కార్యక్రమానికి పోలీసు శాఖ ఉన్నతాధికారులు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా బి ఆర్ ఆర్ ఫౌండేషన్ చైర్మన్ బూడిద రామ్ రెడ్డి మాట్లాడుతూ బైక్ నడిపే ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని పిలుపునిచ్చారు. ప్రయాణాల్లో జరిగే చిన్నపాటి నిర్లక్ష్యం వల్ల ఎన్నో కుటుంబాలు రోడ్డున పడుతున్నాయని, హెల్మెట్ అనేది కేవలం ఒక చట్టపరమైన నిబంధన మాత్రమే కాదని, అది మీ కుటుంబానికి ఇచ్చే కనీస రక్షణ అని ఆయన స్పష్టం చేశారు. బాధ్యతాయుతమైన డ్రైవింగ్ ద్వారానే ప్రమాదాలను అరికట్టవచ్చని తెలిపారు. ఇదే సమయంలో నేటి యువత బాధ్యతారాహిత్యంగా ప్రవర్తిస్తూ ఆన్‌లైన్ గేమ్స్, డ్రగ్స్ వంటి చెడు అలవాట్లకు బానిసలై తమ విలువైన భవిష్యత్తును నాశనం చేసుకుంటున్నారని ఆయన తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. యువత చెడు మార్గాల వైపు వెళ్లకుండా చదువు, ఉద్యోగం, మరియు కుటుంబ శ్రేయస్సుపై ప్రత్యేక దృష్టి పెట్టాలని హితవు పలికారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ ఆర్ ఫౌండేషన్ ప్రతినిధులతో సీఐ మహేందర్ రెడ్డి, ఎస్సై చంద్ర సింగ్,తదితరులు పాల్గొన్నారు.

# ఓయూలో ఘనంగా ఓజస్ ఫ్లాష్ మాబ్

● యూనివర్సిటీ ఆర్ట్స్ కళాశాల వద్ద నృత్యాలతో విద్యార్థుల సందడి..

**సికింద్రాబాద్, జూలై 4 (జనంసాక్షి) :** ఉస్మానియా యూనివర్సిటీ ఆర్ట్స్ కళాశాల వద్ద నృత్యాలతో విద్యార్థులు సందడి చేశారు. ఈ నెల 7, 8 తేదీల్లో "ఓజస్ 2కే 26 " పేరుతో నిర్వహించనున్న "కల్చరల్- అకాడమిక్ ఫెస్ట్‌ను పురస్కరించుకొని ఆర్ట్స్ కళాశాల విద్యార్థులు కళాశాల ఆవరణలో ఓజస్ ఫ్లాష్ మాబ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థినీ విద్యార్థులు వివిధ పాటలు- సంగీత ధ్వనుల మధ్య చేసిన నృత్యాలతో పండగ వాతావరణం సంతరించుకుంది. అలాగే "ఓజస్ ఫ్లాష్ మాబ్ " కార్యక్రమంలో భాగంగా ఆర్ట్స్ కళాశాల ముందు భారీ బెలూన్ ను ఆవిష్కరించారు. ఆర్ట్స్ కళాశాల పై నుంచి కింది వరకు వేలాడుతున్న భారీ " ఓజస్ 2కె26 " ఫ్లెక్సీలను ఇరువైపులా ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ సి. కాశీం మాట్లాడుతూ ఓజస్ అంటే వెలుతురు- కాంతి అనే అర్థం అని చెప్పారు. విద్యార్థుల ఆలోచనల్లో , వారు చేసే పనుల్లో, వారి జీవితాల్లో వెలుగులు ఉండాలని కోరుతూ "ఓజస్ 2కె26" కార్యక్రమానికి శ్రీకారం చుట్టామని వివరించారు. సృజనాత్మకతను, ప్రతిభను కనబరచడానికి




విద్యార్థులకు ఇదొక చక్కటి వేదిక అని పేర్కొన్నారు. కార్యక్రమానికి హాజరైన యుజిసి అఫైర్స్ డీన్ ప్రొఫెసర్ బి. లావణ్య మాట్లాడుతూ.. ఆర్ట్స్ కళాశాల చరిత్రలోనే మొదటిసారిగా జరుగుతున్న "ఓజస్ 2కె26" కార్యక్రమం ద్వారా విద్యార్థులు నాయకత్వ లక్షణాలు కూడా పెంపొందించుకోవడానికి దోహదపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ట్స్ కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ పి. స్వాతి, ఉమెన్ ఎంపవర్ మెంట్ సెల్ కోఆర్డినేటర్ ప్రొఫెసర్ మాయ దేవి, ఐక్యుఏసి కోఆర్డినేటర్ డాక్టర్ సి.ఎస్ స్వాతి, లైబ్రరీ సైన్స్ హెడ్ ప్రొఫెసర్ వివేకవర్ధన్, మరాఠీ హెడ్ ప్రొఫెసర్ నర్మదా, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ శివానంద్ యాలాల, విద్యార్థులు పాల్గొన్నారు.

## దొడ్డి కొమరయ్య త్యాగం చిరస్మరణీయం

● మున్సిపల్ చైర్పర్సన్ నీరజా బాల్ రెడ్డి



**తాండూరు, జూలై 4 (జనంసాక్షి) :** తెలంగాణ సాయుధ పోరాట తొలి అమరుడు, వీరయోధుడు దొడ్డి కొమరయ్య వర్ధంతిని పురస్కరించుకొని శనివారం తాండూర్ పట్టణంలో ఘన నివాళులు అర్పించారు. నిజాం నిరంకుశ పాలనకు, దొరల అరాచకాలకు వ్యతిరేకంగా జరిగిన తెలంగాణ సాయుధ పోరాటంలో ప్రాణాలర్పించిన మహావీరుడు దొడ్డి కొమరయ్య. ఆయన త్యాగం తెలంగాణ చరిత్రలో చిరస్మరణీయంగా నిలిచిపోయింది. ఈ సందర్భంగా తాండూర్ పట్టణంలోని దొడ్డి కొమరయ్య విగ్రహానికి మున్సిపల్ చైర్‌పర్సన్ పట్లోళ్ల నీరజా బాల్ రెడ్డి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, దొడ్డి కొమరయ్య ఆశయాలను కొనసాగించేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు.దొరల దురాగతాలపై ఎదురుతిరిగి స్వాతంత్ర్యం కోసం పోరాడిన కొమరయ్య త్యాగాన్ని యువతరానికి తెలియజేయాల్సిన అవసరం ఉందని ఆమె అన్నారు.కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు, వివిధ సంఘాల ప్రతినిధులు పాల్గొని అమరుడికి నివాళులర్పించారు.

## ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపర్చడమే ప్రభుత్వ లక్ష్యం

● ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్


**రాజేంద్రనగర్, జూలై 4 (జనంసాక్షి) :** మహిళల సంక్షేమం, సాధికారతకు కాంగ్రెస్ ప్రభుత్వం ప్రాధాన్యం ఇస్తోందని తెలిపారు. ప్రజలకు అవసరమైన మౌలిక వసతులతో పాటు సంక్షేమ పథకాలను సమర్థవంతంగా అమలు చేస్తున్నామని రాజేంద్రనగర్ ఎమ్మెల్యే టి ప్రకాష్ గౌడ్ పేర్కొన్నారు. నార్సింగి 124 గ్రామ పాత గ్రామపంచాయతీ స్థలంలో రూ.2 కోట్లతో నూతనంగా నిర్మించిన కమ్యూనిటీ హాల్‌ను ప్రారంభించారు. అనంతరం ప్రజా పాలన కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన కార్యక్రమంలో ఇందిరా మహిళా శక్తి స్వయం సహాయక సంఘాల సభ్యులకు ఇందిరమ్మ చీరలను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజేంద్రనగర్ నియోజకవర్గంలో అభివృద్ధి కార్యక్రమాలు నిరంతరం కొనసాగుతాయని చెప్పారు.మహిళల సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమాన్ని విజయవంతంగా అమలు చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ముదిరాజ్ కార్పొరేషన్ చైర్మన్ బొర్రా



జ్ఞానేశ్వర్ ముదిరాజ్, గుడిమల్కాపూర్, నార్సింగ్ ఏఎంసి చైర్మన్లు తలారి మల్లేష్ ముదిరాజ్, కోట వేణు గౌడ్,పీసీసీ ప్రతినిధి ముంగి జైపాల్ రెడ్డి, నార్సింగి మాజీ సర్పంచ్ క్యాతం ప్రసన్న అశోక్ యాదవ్, గండిపేట కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు క్యాతం అశోక్ యాదవ్,మాజీ మున్సిపాలిటీ వైస్ చైర్మన్ గొర్ల వెంకటేష్ యాదవ్, మాజీ కౌన్సిలర్లు ప్రవళిక కిరణ్, ఉషారాణి, పత్తి శ్రీకాంత్ రావు, పత్తి ప్రవీణ్ కుమార్, రామకృష్ణారెడ్డి, నేతలు వినోద్,డి. ప్రవీణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## పేదల సొంతింటి కల నెరవేర్చింది కాంగ్రెస్ ప్రభుత్వమే..

● బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఒగ్గు దామోదర్



**బెజ్జంకి, జూలై 4 (జనం సాక్షి) :** మండల కేంద్రంలోని నేరెళ్ల శాంత – రాములు దంపతులకు మంజూరైన ఇందిరమ్మ ఇంటిని శనివారం మాజీ ఎంపీపీ,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఒగ్గు దామోదర్ ప్రారంభించారు.ఈ సందర్భంగా ఒగ్గు దామోదర్ మాట్లాడుతూ పేదల సొంతింటి కలను సాకారం చేసిన ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వమేనని అన్నారు.త్వరలోనే మండల కేంద్రంతో పాటు మండలంలోని అన్ని గ్రామాల్లో అర్హులైన నిరుపేదలకు మరిన్ని ఇందిరమ్మ ఇళ్లు మంజూరు అవుతాయని తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ రావుల నరసయ్య,దేవస్థానం మాజీ చైర్మన్ జెల్ల.ప్రభాకర్,వార్డు సభ్యులు భోనగం రమేష్,ఎలిగే సతీష్,ఇందిరమ్మ కమిటీ సభ్యులు ఐలేని మహేందర్ రెడ్డి,నాయకులు జె.శ్రీనివాస్,పుర్మా నారాయణరెడ్డి,అడుక్కని నర్సింగం,ప్రశాంత్,గుబిరె కిషన్,సంఘ రమేష్,ఎండి జహంగీర్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రైవేట్ పాఠశాలల్లో తనిఖీలు

## నిబంధనలు తప్పనిసరిగా పాటించాలి



**చేవెళ్ల, జూలై 4 (జనంసాక్షి) :** ప్రైవేట్ పాఠశాలలు ప్రభుత్వ నిబంధనలకు లోబడి పనిచేయాలని. ఎక్కడైనా పాఠ్యపుస్తకాల విక్రయాలు నిర్వహిస్తున్నట్లు తేలితే కఠిన చర్యలు తప్పవు అని మండల విద్యాధికారి పురాందాస్ హెచ్చరించారు. శనివారం ఆయన ఆదేశాల మేరకు సీఆర్పీలు కృష్ణ, శ్రీనివాస్ మండల కేంద్రంలోని పలు ప్రైవేట్ పాఠశాలల్లో తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తనిఖీల్లో పాఠశాల ఆవరణలో పాఠ్యపుస్తకాల విక్రయాలు జరుగుతున్నట్లు ఎలాంటి ఆధారాలు లభించలేదని చెప్పారు. అయితే ప్రభుత్వ ఉత్తర్వులను ప్రతి ప్రైవేట్ పాఠశాల తప్పనిసరిగా అమలు చేయాలని, నిబంధనల ఉల్లంఘనపై ఫిర్యాదులు అందితే సంబంధిత యాజమాన్యాలపై కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.

## రాష్ట్ర ప్రభుత్వం మహిళలకే పెద్దపీఠ



**మర్పల్లి జూలై 4 (జనంసాక్షి) :** రాష్ట్ర ప్రభుత్వం డ్వాక్రా సంఘాల మహిళల ఆర్థికాభివృద్ధే లక్ష్యంగా కృషి చేస్తుందని ట్రైనింగ్ కలెక్టర్ సచిన్ బసవరాజ్ , డిఆర్డిఓ శ్రీనివాస్ లు అన్నారు. శనివారం మండలంలోని సిరిపురం గ్రామంలో డ్వాక్రా సంఘాల మహిళలకు ప్రభుత్వం మంజూరు చేసిన పిండి గిర్ని, ఎంటర్ప్రైజెస్, కారంపూడి గిర్ని, పిండి గిర్ని, సేమియా గిర్ని, ఫోటో స్టూడియో, టైలరింగ్, బట్టల దుకాణం, టిఫిన్ సెంటర్, యూనిట్లను వారు పరిశీలించారు. డ్వాక్రా మహిళలతో ముఖాముఖి మాట్లాడారు. యూనిట్ల ప్రగతి, ఆదాయ అభివృద్ధి గురించి మహిళలతో వివరాలు అడిగి తెలుసుకున్నారు. చిన్న చిన్న ఆదాయ యూనిట్లనే కాకుండా ఆదాయ అభివృద్ధి పెరిగే బిజినెస్ లు నడిపే విధంగా మహిళలు ముందుకు రావాలని వారు సూచించారు, గ్రామీణ ప్రాంత మహిళల ఆధ్యాభివృద్ధి లక్ష్యంగా ప్రభుత్వం కృషి చేస్తుందని మహిళలు ప్రభుత్వం కల్పించే అవకాశాలను సద్వినియోగం చేసుకొని వారన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ సంగీత, రత్నం, ఎంపీఓ శ్రీనివాస్, డిపిఎం కొమురయ్య, ఏపీఎం సమ్మయ్య, సీసీలు విట్టల్, అశోక్, పోశయ్య, మల్లయ్య, సత్తెమ్మ,వివోఏలు సరిత,లక్ష్మి, మహిళా సంఘాల సభ్యులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయుల పెండింగ్ సమస్యలు వెంటనే పరిష్కరించాలి



**ఇబ్రహీంపట్నం, జూలై 4 (జనం సాక్షి) :** రాష్ట్రంలో దీర్ఘకాలికంగా పెండింగ్‌లో ఉన్న ఉపాధ్యాయ, విద్యారంగ సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని తపస్ రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం మండల అధ్యక్షులు వడ్ల రాజేందర్, ప్రధాన కార్యదర్శి రాపోలు ప్రవీణ్ కుమార్ డిమాండ్ చేశారు. తపస్ రాష్ట్ర శాఖ పిలుపు మేరకు శనివారం ఇబ్రహీంపట్నం మండల శాఖ ఆధ్వర్యంలో ఉపాధ్యాయులు నిరసన వ్యక్తం చేశారు. నూతన పీఆర్సీ అమలు, పెండింగ్ డీఏల ప్రకటన, ఈ–కుబేర్‌లో పేరుకుపోయిన బిల్లులతో పాటు పెన్షనర్ల పెండింగ్ బిల్లులకు సత్వరమే నిధులు మంజూరు చేయాలని కోరారు. అలాగే సీపీఎస్ రద్దు, కేజీబీవీ, మోడల్, గురుకుల ఆశ్రమ పాఠశాలల ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారంతో పాటు పాఠశాలల్లో మౌలిక వసతుల కోసం వెంటనే గ్రాంట్లు విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ మేరకు స్థానిక తహసీల్దార్ ద్వారా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి వినతిపత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో తపస్ రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు పూజారి రమేశ్, జిల్లా కార్యదర్శి పట్నం కృష్ణ, మండల మహిళా కో–కన్వీనర్ సంజీవ రాణి, కోశాధికారి రాము, మీడియా కన్వీనర్ పొట్టి మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# స్టెరాయిడ్ ఇంజెక్షన్ల అక్రమ విక్రయం ముఠా గుట్టురట్టు..

● ఆరుగురు అరెస్ట్..

**ముషీరాబాద్, జూలై 4 (జనం సాక్షి) :** తక్షణ కండరాల పెరుగుదల కోసం వినియోగించే స్టెరాయిడ్ ఇంజెక్షన్లు, బాడీ సప్లిమెంట్లను అక్రమంగా విక్రయిస్తున్న ముఠాను కమిషనర్ టాస్క్‌ఫోర్స్ (సికింద్రాబాద్ జోన్), ముషీరాబాద్ పోలీసులు సంయుక్తంగా పట్టుకున్నారు. ఈ కేసులో ఆరుగురు నిందితులను అరెస్టు చేసి, రూ.6.5 లక్షల విలువైన భారీ మొత్తంలో స్టెరాయిడ్ ఇంజెక్షన్లు, హార్మోన్ ఇంజెక్షన్లు, బాడీ సప్లిమెంట్లు, రెండు మొబైల్ ఫోన్లను స్వాధీనం చేసుకున్నారు. పోలీసుల వివరాల ప్రకారం, ప్రధాన నిందితులు బట్టే శివ, మహమ్మద్ ఫుర్కానుద్దీన్ ఫైసల్ ఆన్‌లైన్ వేదికల ద్వారా వైద్యుల ప్రిస్క్రిప్షన్ లేకుండా స్టెరాయిడ్ ఇంజెక్షన్లు కొనుగోలు చేసి, అధిక ధరలకు జిమ్‌లకు సంబంధించిన వ్యక్తులు, ఉప–విక్రేతలకు విక్రయిస్తున్నట్లు గుర్తించారు. ఈ వ్యవహారంలో మరో నలుగురు ఉప–విక్రేతలను కూడా అదుపులోకి తీసుకున్నారు. మరో ఇద్దరు నిందితులు



పరారీలో ఉన్నట్లు పోలీసులు తెలిపారు. నిందితుల వద్ద నుంచి టెర్మిన్, మెఫెంటర్‌మైన్ సల్ఫేట్, టెస్టోస్టెరాన్, సోమాట్రోపిన్, డ్రోస్టానోలోన్ తదితర ఇంజెక్షన్లతో పాటు ఇతర బాడీ సప్లిమెంట్లను స్వాధీనం చేసుకున్నారు. ఈ మేరకు ముషీరాబాద్ పోలీస్ స్టేషన్‌లో రెండు కేసులు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నారు. ఈ ఆపరేషన్‌ను గైక్వాడ్ వైభవ్ రఘునాథ్ ఐపిఎస్, డిసిపి టాస్క్ ఫోర్స్, జె రాజశేఖర్, ఇన్‌స్పెక్టర్ ఆఫ్ పోలీస్, సికింద్రాబాద్ జోన్ టాస్క్ ఫోర్స్, జి రాజగోపాల్ రెడ్డి, ఇన్‌స్పెక్టర్ ఆఫ్ పోలీస్, ముషీరాబాద్ పిఎస్, బి మహేష్, ఎస్ఐ ఆఫ్ పోలీస్,పి. జ్ఞానదీప్, ఎస్ఐ ఆఫ్ పోలీస్, పి మణికాంత రాజు, ఎస్ఐ ఆఫ్ పోలీస్ సికింద్రాబాద్ జోన్ టాస్క్ ఫోర్స్, కెవి లక్ష్మీ నారాయణ, ఎస్ఐ ఆఫ్ పోలీస్, జి దుర్గా చౌదరి, ముషీరాబాద్ పిఎస్, సికింద్రాబాద్ జోన్ టాస్క్ ఫోర్స్ బృందం, ముషీరాబాద్ పిఎస్ సిబ్బందితో కలిసి పర్యవేక్షించారు. ఈ సందర్భంగా జిమ్ యజమానులు, ఫిట్‌నెస్ ట్రైనర్లు, యువత వైద్యుల సూచన లేకుండా స్టెరాయిడ్ ఇంజెక్షన్లు, కండరాల పెరుగుదల మందులు వినియోగించవద్దని పోలీసులు హెచ్చరించారు. నగరంలోని జిమ్‌లపై నిరంతర పర్యవేక్షణతో పాటు ఆకస్మిక తనిఖీలు కొనసాగుతాయని వెల్లడించారు.

జనంసాక్షి
www.janamsakshi.org
ఆదివారం
05 జూలై 2026

# వికలాంగుల సంక్షేమానికి ప్రభుత్వం పెద్దపీట

- **జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి**



**వనపర్తి బ్యూరో, జూలై 4 (జనంసాక్షి) :** దివ్యాంగులు సమాజంలో ఆత్మవిశ్వాసంతో జీవించేందుకు అవసరమైన అన్ని విధాల సహాయ సహకారాలు అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి తెలిపారు. శనివారం ఐడీఓసీ కార్యాలయ ఆవరణలో జిల్లా సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో దివ్యాంగులకు సహాయ ఉపకరణాల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి, అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) ఖీమ్యా నాయక్ తో కలిసి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అర్హులైన దివ్యాంగులకు మూడు చక్రాల సైకిళ్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా 8 మొబైల్ బిజినెస్ బ్యాటరీ ట్రైసైకిళ్లు, 3 బ్యాటరీ ఆపరేటెడ్ వీల్‌చైర్లు అర్హులైన లబ్ధిదారులకు అందజేశారు. అనంతరం దివ్యాంగులకు అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, దివ్యాంగులు సమాజంలో ఆత్మవిశ్వాసంతో జీవించేందుకు అవసరమైన అన్ని విధాల సహాయ సహకారాలు అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. దివ్యాంగుల జీవన ప్రమాణాలను మెరుగుపరచడం, వారి స్వయం ఉపాధికి ప్రోత్సాహం అందించడం లక్ష్యంగా ఇటువంటి సహాయక పరికరాలను అందిస్తున్నామని తెలిపారు. బ్యాటరీ ట్రైసైకిళ్లు, వీల్‌చైర్లు దివ్యాంగుల దైనందిన జీవితంలో ఎంతో ఉపయోగపడతాయని, వాటిని సద్వినియోగం చేసుకుని మరింత స్వావలంబనతో ముందుకు సాగాలని లబ్ధిదారులకు సూచించారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో వనపర్తి వ్యవసాయ మార్కెట్ కమిటీ ఛైర్మెన్ శ్రీనివాస్ గౌడ్, జిల్లా సంక్షేమ శాఖ అధికారి సుధారాణి, సీపీ ఓ హరికృష్ణ, ఇతర అధికారులు, ప్రజాప్రతినిధులు, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

## పేదల సొంతింటి కల నెరవేర్చింది కాంగ్రెస్ ప్రభుత్వమే..

- **బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఒగ్గు దామోదర్**



**బెజ్జంకి, జూలై 4 (జనం సాక్షి) :** మండల కేంద్రంలోని నేరెళ్ల శాంత--రాములు దంపతులకు మంజూరైన ఇందిరమ్మ ఇంటిని శనివారం మాజీ ఎంపీపీ, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఒగ్గు దామోదర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఒగ్గు దామోదర్ మాట్లాడుతూ పేదల సొంతింటి కలను సాకారం చేసిన ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వమేనని అన్నారు. త్వరలోనే మండల కేంద్రంతో పాటు మండలంలోని అన్ని గ్రామాల్లో అర్హులైన నిరుపేదలకు మరిన్ని ఇందిరమ్మ ఇళ్లు మంజూరు అవుతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ రావుల నరసయ్య, దేవస్థానం మాజీ చైర్మన్ జెల్ల.ప్రభాకర్, వార్డు సభ్యులు భోనగం రమేష్, ఎలిగే సతీష్, ఇందిరమ్మ కమిటీ సభ్యులు ఐలేని మహేందర్ రెడ్డి, నాయకులు జె.శ్రీనివాస్, పుర్మా నారాయణరెడ్డి, అడుక్కని నర్సింగం, ప్రశాంత్, గుబిరె కిషన్, సంఘ రమేష్, ఎండి జహంగీర్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యారంగా సమస్యలను వెంటనే పరిష్కరించాలి

**తపస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు శ్రీధర్ రెడ్డి**



**మల్దకల్, జూలై 4 (జనంసాక్షి) :** రాష్ట్ర వ్యాప్తంగా అన్నిజిల్లాలోని మండల కార్యాలయాలలో ఉపాధ్యాయ విద్యారంగా సమస్యలను పరిష్కరించాలని తపస్ ఆధ్వర్యంలో శనివారం తహసీల్దార్ ద్వారా రాష్ట్ర ముఖ్యమంత్రికి వినతిపత్రం అందజేయాలని, పిఆర్సి ని వెంటనే ప్రకటించాలని పెండింగ్ లొ ఉన్న ఆరుడిఎ లను ఇవ్వాలిని, ఉపాధ్యాయుల ట్రాన్స్ఫర్స్ వార్షిక క్యాలండర్ ను విడుదల చేయాలి అని, ప్రభుత్వము సిపిఎస్ ను రద్దు చేసిఓపిఎస్ లోకి మార్చాలని, పాఠశాల గ్రాంట్స్ జూలై లోనే విడుదల చేసి పాఠశాల అభివృద్ధికి పాటుపడాలి అని తపస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు శ్రీధర్ రెడ్డి ప్రభుత్వాన్ని కోరారు. ఈ సమావేశంలో మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు మల్లేష్, సుంకన్న, తపస్ నాయకులు మురళి, క్రాంతి కుమార్, వీరేష్, జాకీర్, తిమ్మప్ప, రాఘవేంద్ర, భాస్కర్, పరుశరామ్, నాగేశ్వర్ రెడ్డి పాల్గొన్నారు.

# కాలనీల అభివృద్ధికి సమగ్ర ప్రణాళిక

- **పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి**



**అమీన్‌పూర్, జూలై 4 (జనం సాక్షి) :** కాలనీలలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకుని.. సత్వరమే వాటి పరిష్కారానికి చర్యలు చేపడుతున్నామని పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు. ప్రతి రోజు ఉదయం వివిధ శాఖల అధికారులు, ప్రజా ప్రతినిధులతో కలిసి నియోజకవర్గంలోని గ్రామాలు, మున్సిపాలిటీలు, డివిజన్ల పరిధిలోని కాలనీలలో నేరుగా ప్రజలతో సమావేశమై.. వారి సమస్యలను ప్రత్యక్షంగా పరిశీలిస్తూ వాటి పరిష్కారానికి నిధులు కేటాయిస్తున్నామని పేర్కొన్నారు. శనివారం ఉదయం.. బీరంగూడ డివిజన్ పరిధిలోని సిద్ధార్థ కాలనీ, ప్రణీత్ కౌంటీ మిత్రవిహార్ కాలనీలలో ఆయన పర్యటించారు. ఈ సందర్భంగా కాలనీ వాసులతో సమావేశమై.. వారు ఎదుర్కొంటున్న సమస్యలను తెలుసుకున్నారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ గ్రీన్ మెడోస్ కాలనీ, మిత్ర విహార కాలనీలలో గల 4745 గజాల స్థలంలో అధునాతన సౌకర్యాలతో పార్కు నిర్మాణం చేపట్టబోతున్నట్లు తెలిపారు. ఓపెన్ జిమ్, సిసి రోడ్లు, అంతర్గత మురుగునీటి కాలువల నిర్మాణ పనులకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని అధికారులు ఆదేశించారు. అభివృద్ధిలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలంటే తప్పనిసరిగా ఎస్ఐఆర్ ప్రక్రియలో పాల్గొని.. స్థానికంగానే తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని కోరారు. స్వయంగా ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి తమ కాలనీలో పర్యటించి సమస్యల పరిష్కారానికి హామీ ఇవ్వడం ఇవ్వడం పట్ల కాలనీవాసులు హర్షం వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో అమీన్పూర్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ ప్రదీప్ కుమార్, అమీన్పూర్ మాజీ ఎంపీపీ దేవానందం, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ నరసింహ గౌడ్, మాజీ వైస్ ఎంపీపీ సత్యనారాయణ, డిఈ వెంకటరమణ, విద్యుత్ శాఖ ఏడిఈ సంజయ్, మాజీ ప్రజా ప్రతినిధులు కృష్ణ, మల్లేష్, సీనియర్ నాయకులు కృష్ణ, గోపాల్, జగదీష్, తులసి రెడ్డి, శ్రీకాంత్, ఆయా కాలనీల ప్రజలు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయుల సమస్యలను వెంటనే పరిష్కరించాలి



**చిన్నంబావి, జూలై 4 (జనం సాక్షి) :** ఉపాధ్యాయుల సమస్యలను ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని తపస్ చిన్నంబావి మండల అధ్యక్షుడు అనుకలి శివరాముడు డిమాండ్ చేశారు. శనివారం చిన్నంబావి మండల తహసీల్దార్ కార్యాలయం వద్ద ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం, పీఆర్సీ అమలు, డీఏ బకాయిల విడుదల, పెండింగ్ బిల్లుల చెల్లింపులు తదితర అంశాలపై తక్షణ చర్యలు తీసుకోవాలని కోరుతూ తహసీల్దార్ శ్రీనివాస్‌కు శాఖా చిన్నంబావి మండల శాఖ ఆధ్వర్యంలో వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా అనుకలి శివరాముడు మాట్లాడుతూ, వినతిపత్రంలో పేర్కొన్న అన్ని సమస్యలను ప్రభుత్వం అత్యవసరంగా పరిష్కరించి ఉపాధ్యాయులకు న్యాయం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో భరత్ కుమార్, శివుడు, మణ్యెంకొండ, శ్రీలక్ష్మి, పవన్ కుమార్, చంద్రశేఖర్, కరుణాకర్, నరేందర్, అనిత, సాయి జ్యోత్స్న, సంజీవ, శ్యామలీలాదేవి, రాఘవేంద్ర, మధు, స్వామి లోకనాథ్, వెంకటస్వామి, అనూష, షబానా బేగం, పుష్పవతమ్మ, కవిత, రత్నయ్య, యాదయ్య, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్‌కు భద్రత కొనసాగించాలి



**వనపర్తి రూరల్, జూలై 4 (జనం సాక్షి) :** మాజీ ఐపీఎస్ అధికారి, బీఆర్ఎస్ నాయకుడు ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్‌కు కల్పించిన భద్రతను తగ్గించడం అనైతికమని బీఆర్ఎస్ జిల్లా మాజీ అధ్యక్షుడు గట్టు యాదవ్ అన్నారు. ఈ నిర్ణయాన్ని నిరసిస్తూ శనివారం వనపర్తి అంబేద్కర్ చౌరస్తాలో ఆయన ఆధ్వర్యంలో బీఆర్ఎస్ శ్రేణులు నిరసన చేపట్టారు. అనంతరం జిల్లా ఎస్పీ డి. సునీతా రెడ్డికి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా గట్టు యాదవ్ మాట్లాడుతూ.., రాష్ట్ర ప్రభుత్వంపై విమర్శలు చేస్తున్న నాయకులపై కక్షసాధింపు చర్యలు జరుగుతున్నాయని ఆరోపించారు. మాజీ ఐపీఎస్ అధికారిగా రాష్ట్రానికి విశిష్ట సేవలు అందించిన ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్‌కు ఎలాంటి ముందస్తు సమాచారం లేకుండా భద్రత తగ్గించడం సరైన నిర్ణయం కాదన్నారు. ఆయన సతీమణి మహాలక్ష్మిని కూడా ప్రాధాన్యత లేని శాఖకు బదిలీ చేయడాన్ని ఖండించారు. ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్‌కు గతంలో ఉన్న భద్రతను యథావిధిగా కొనసాగించాలని జిల్లా ఎస్పీ ద్వారా రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఒకవేళ ఆయనకు ఎలాంటి ముప్పు వాటిల్లినా అందుకు ప్రభుత్వమే బాధ్యత వహించాలని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికార ప్రతినిధి వాకిటి శ్రీధర్, జిల్లా మీడియా కన్వీనర్ నందిమల్ల అశోక్, మాజీ జెడ్పీటీసీ పద్మ వెంకటేష్, ధర్మా నాయక్, ప్రధాన కార్యదర్శి గంధం పరంజ్యోతి, మండల అధ్యక్షులు కె. మాణిక్యం, వనం రాములు, ఉంగ్లం తిరుమల్, జాత్రు నాయక్, దొడ్ల రాములు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# రైతుల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

- **టీజీ ఐఐసీ కార్పొరేషన్ ఛైర్మన్ నిర్మల జగ్గారెడ్డి**



**సంగారెడ్డి, జూలై 4 (జనం సాక్షి) :** రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని రైతులకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రైతుబంధు సహాయక నిధులు రైతు ఖాతాలో జమ చేయడం హర్షనీయమని అన్నారు. రైతు భరోసా పథకం కింద రైతుల ఖాతాల్లో నిధులు జమ చేసిన సందర్భంగా సంగారెడ్డి పట్టణంలోని ఐబీ ఎదుట టీజీఐఐసీ ఛైర్‌పర్సన్ నిర్మలా జగ్గారెడ్డి ఆధ్వర్యంలో శనివారం రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం ఈ సందర్భంగా నిర్మలా జగ్గారెడ్డి మాట్లాడుతూ రైతుల సంక్షేమమే రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని అన్నారు. రైతులకు సకాలంలో రైతు భరోసా నిధులు వారి ఖాతాల్లో జమ చేయడం పట్ల రైతులు హర్షం వ్యక్తం చేస్తూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు తెలుపుతున్నారని పేర్కొన్నారు. రైతులకు అన్ని విధాలా అండగా నిలిచేలా ప్రభుత్వం సంక్షేమ కార్యక్రమాలను కొనసాగిస్తోందని తెలిపారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ కన్వీనర్ అంజనేయులు, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి తోపాజీ అనంత కిషన్, సంగారెడ్డి మున్సిపల్ ఛైర్‌పర్సన్ కూన వనిత సంతోష్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు జార్జ్ మాథ్యూస్, సీనియర్ నాయకులు రఘు గౌడ్, ఖలీల్, కంది మొగలయ్య, సంగారెడ్డి పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు కిరణ్ గౌడ్, కాంగ్రెస్ నాయకులు కశిని రాజు, రాజంపేట శ్రీను, చిత్తారి యాదగిరి, కౌన్సిలర్లు రాజు గౌడ్, వంశీ, రమేష్, శైలేష్, శ్రీశైలం, కాంగ్రెస్ నాయకులు భూమేశ్, మైనార్టీ అధ్యక్షుడు ఆరిఫ్, కుతూబ్, జహీర్, తహెర్, పెద్ద సంఖ్యలో రైతులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయ, విద్యారంగ సమస్యలు పరిష్కరించాలి



**మక్తల్, జూలై 4 (జనంసాక్షి) :** పెండింగ్‌లో ఉన్న ఉపాధ్యాయ, విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం మక్తల్ మండల అధ్యక్షులు నరసింహ, మండల ప్రధాన కార్యదర్శి రాకేష్ కుమార్ లు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. తపస్ రాష్ట్ర శాఖ పిలుపుమేరకు శనివారం రాష్ట్రంలోని అన్ని మండలాలలో ఉపాధ్యాయుల దీర్ఘకాలిక సమస్యలైన పిఆర్సి అమలు, పెండింగ్ డీఏల ప్రకటన, ఈ – కుబేర్ లో పేరుకుపోయిన బిల్లుల కు సత్వరం నిధులు మంజూరు చేయడం, పెన్షనర్లకు అన్ని రకాల పెండింగ్ బిల్లుల కు నిధుల మంజూరు, సిపిఎస్ రద్దు, కేజీబీవీ, మోడల్, గురుకుల ఆశ్రమ పాఠశాలల ఉపాధ్యాయుల సమస్యల సత్వర పరిష్కారం తోపాటు పాఠశాలల్లో మౌలిక వసతుల కొరకు సత్వరమే గ్రాంట్ల మంజూరు వంటి సమస్యల పరిష్కారం కోరుతూ తపస్ మక్తల్ మండల శాఖ ఆధ్వర్యంలో మండల తహసీల్దార్ ద్వారా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో. జిల్లా ఉపాధ్యక్షులు నాగార్జున, ప్రధాన కార్యదర్శి రవీందర్, జిల్లా సాంస్కృతిక కార్యదర్శి అపర్ణ, జిల్లా కార్యదర్శి వెంకట్ రాములు, మండలం కోశాధికారి అనిల్ రెడ్డి, మండల బాధ్యులు రాజగోపాల్, ఆంజనేయులు, రాముగౌడ్, రవీందర్ రెడ్డి, జగదీశ్, ప్రవర్ధన్, రాజంజనేయులు, శ్రీకాంత్, సురేష్ రాము, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

# పాత కేసులను త్వరగా పరిష్కరించాలి

- **సిద్దిపేట జిల్లా జడ్జి జి.సుదర్శన్**
- **చేర్యాల కోర్టును సందర్శించిన జిల్లా జడ్జి**




**చేర్యాల, జూలై 4 (జనంసాక్షి) :** పాత కేసులను త్వరగా పరిష్కరించాలని సిద్దిపేట జిల్లా జడ్జి జి.సుదర్శన్ చేర్యాల జడ్జీ బానోతు శ్రీరామ్ ను ఆదేశించారు. శనివారం చేర్యాల కోర్టును సందర్శించి కోర్టు పరిసరాలను పరిశీలించారు. కోర్టు ఆవరణలో మొక్కలు నాటి పర్యావరణ పరిరక్షణ కొరకై ప్రతి ఒక్కరు కృషి చేయాలని అన్నారు. తను ఒక మొక్క నాటి పర్యావరణ కాలుష్యాన్ని తగ్గించాలని కోరారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు బార్ అసోసియేషన్ అధ్యక్షులు ఆరే వీరమల్లయ్య, ప్రధాన కార్యదర్శి మెరుగు రమేష్, ఆరే మహేందర్, బి.మనోహర్, నీరటి రాజలింగం, పొన్నం సురేష్, డి.ప్రశాంత్, బి.ప్రసాద్, మరియు జనగామ జిల్లా న్యాయవాదులు పోలీస్ కోర్టు సిబ్బంది పాల్గొన్నారు.

## టీడీఆర్‌పీఎస్ ఆధ్వర్యంలో వనపర్తిలో పాదయాత్ర




**వనపర్తి రూరల్, జూలై 4 (జనం సాక్షి) :** వనపర్తి జిల్లా కేంద్రంలో రూ.5 అన్నపూర్ణ భోజన పథకాన్ని అమలు చేసి పేదల ఆకలి తీర్చాలని తెలంగాణ దళిత రిజర్వేషన్ పోరాట సమితి (టీడీఆర్‌పీఎస్) రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షుడు గంధం సుమన్ మాదిగ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ మేరకు శనివారం టీడీఆర్‌పీఎస్ ఆధ్వర్యంలో పొట్టి శ్రీరాములు విగ్రహం నుంచి డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ చౌరస్తా వరకు పాదయాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... నిరుపేదలు, కూలీలు, వృద్ధులు, నిరాశ్రయులు, విద్యార్థులకు తక్కువ ధరలో నాణ్యమైన భోజనం అందించేందుకు వనపర్తిలో రూ.5 అన్నపూర్ణ భోజన కేంద్రాన్ని వెంటనే ఏర్పాటు చేయాలని కోరారు. ప్రజల సంక్షేమం కోసం ఇటువంటి పథకాలను ప్రభుత్వం ప్రాధాన్యతగా అమలు చేయాల్సిన అవసరం ఉందన్నారు. పాదయాత్రకు ప్రజల నుంచి విశేష స్పందన లభించిందని, కార్యక్రమం విజయవంతం కావడానికి సహకరించిన ప్రజలు, కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలిపారు. శాంతియుతంగా పాదయాత్ర నిర్వహించేందుకు సహకరించిన పోలీసు అధికారులకు ప్రత్యేక అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గొడుగు రాము, పిట్టల శ్రీను, ఉండ కోటి బజార్ విద్యార్థులు, రాష్ట్ర, జిల్లా, వనపర్తి అసెంబ్లీ నియోజకవర్గం, టౌన్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# వనపర్తిలో ఎమ్మెల్యే మేఘారెడ్డి విస్తృత పర్యటన



**వనపర్తి బ్యూరో, జూలై 4 (జనంసాక్షి) :** వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి శనివారం నియోజకవర్గంలో పలు కార్యక్రమాల్లో పాల్గొన్నారు. తెలంగాణ సాయుధ పోరాట తొలి అమరుడు దొడ్డి కొమరయ్య వర్ధంతి సందర్భంగా నివాళులర్పించడం, అనారోగ్యంతో చికిత్స పొందుతున్న వ్యక్తిని పరామర్శించడం, కాంగ్రెస్ పార్టీలో చేరిన యువకులకు కండువాలు కప్పి ఆహ్వానించడం, వివాహ వేడుకలు, శుభకార్యాల్లో పాల్గొని నూతన వధూవరులు, పెళ్లికొడుకును ఆశీర్వదించడం వంటి కార్యక్రమాల్లో పాల్గొన్నారు. వనపర్తి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో దొడ్డి కొమరయ్య చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించిన ఎమ్మెల్యే మేఘారెడ్డి మాట్లాడుతూ, నిజాం నిరంకుశ పాలనకు, భూస్వాముల దౌర్జన్యాలకు వ్యతిరేకంగా జరిగిన తెలంగాణ సాయుధ పోరాటంలో కొమరయ్య త్యాగం చిరస్మరణీయమన్నారు. ఆయన ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. అనంతరం రేవల్లి మండలానికి చెందిన టప్పు శాంతయ్య పక్షవాతంతో వనపర్తిలోని హైందవ న్యూరో ఆసుపత్రిలో చికిత్స పొందుతుండగా ఆయనను పరామర్శించారు. కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పి, మెరుగైన వైద్య సేవలు అందేలా అవసరమైన సహాయ సహకారాలు అందిస్తానని హామీ ఇచ్చారు. ఇక వనపర్తి మండలం చినగుంటపల్లి గ్రామానికి చెందిన పలువురు యువకులు కాంగ్రెస్ పార్టీలో చేరగా, ఎమ్మెల్యే వారికి పార్టీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. ప్రతి కార్యకర్తకు కాంగ్రెస్ పార్టీలో సమాన గౌరవం ఉంటుందని, పార్టీ బలోపేతానికి యువత ముందుండాలని సూచించారు. పెద్దమందడి మండల కేంద్రంలో జరిగిన విఘ్నేశ్వర్ రెడ్డి--రుషితా రెడ్డి వివాహ రిసెప్షన్‌కు హాజరైన ఎమ్మెల్యే నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు. భారతీయ వివాహ సంప్రదాయాల గొప్పతనాన్ని వివరించి, దాంపత్య జీవితం ఆనందంగా సాగాలని ఆకాంక్షించారు. అదే మండలానికి చెందిన కొమ్ము ఆంజనేయులు వివాహం సందర్భంగా ఆయన ఇంటికి వెళ్లి పెళ్లికొడుకుకు నూతన వస్త్రాలు అందజేసి ఆశీర్వదించారు. కుటుంబ సభ్యులతో ఆత్మీయంగా మాట్లాడి వివాహ ఏర్పాట్లను తెలుసుకుని శుభాకాంక్షలు తెలిపారు.

## దొడ్డి కొమురయ్య ఆశయాలు నేటి తరానికి ఆదర్శం

- హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయ్



**హనుమకొండ, ప్రతినిధి జూలై 4 (జనం సాక్షి) :** తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట తొలి అమరుడు దొడ్డి కొమురయ్య త్యాగం, ధైర్యసాహసాలు ప్రతి ఒక్కరికీ స్ఫూర్తిదాయ కమని జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్‌పాయ్ అన్నారు. దొడ్డి కొమురయ్య వర్ధంతిని పురస్కరించుకుని శనివారం జిల్లా కలెక్టరేట్‌లో ఘనంగా నిర్వహించిన కార్యక్రమంలో కలెక్టర్ ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వెట్టిచాకిరీ, సామాజిక దోపిడీ, నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా ప్రాణాలను సైతం లెక్కచేయకుండా పోరాడిన దొడ్డి కొమురయ్య తెలంగాణ ప్రజల స్వాభిమానానికి ప్రతీకగా నిలిచారని పేర్కొన్నారు. సమాజంలో సమానత్వం, న్యాయం, ఆత్మగౌరవం కోసం ఆయన చేసిన త్యాగాలను నేటి యువత ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు. తెలంగాణ చరిత్రలో రైతాంగ సాయుధ పోరాటానికి దొడ్డి కొమురయ్య చేసిన త్యాగం చిరస్థాయిగా నిలిచిపోతుందని, మహనీయుల ఆశయాలను భావితరాలకు చేరవేయడం ప్రతి ఒక్కరి బాధ్యత అని కలెక్టర్ అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి శ్రీనివాస్, స్థానిక ప్రజాప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు, కలెక్టరేట్ సిబ్బంది, కుల సంఘాల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రత్యేక లోక్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకోవాలి

- వరంగల్ జిల్లా ప్రధాన న్యాయమూర్తి నిర్మల గీతాంబ
- ఈనెల 18న వరంగల్, నర్సంపేట కోర్టులలో ప్రత్యేక లోక్ అదాలత్




**వరంగల్ బ్యూరో, జూలై 04 (జనం సాక్షి) :** వరంగల్ జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన మీడియా సమావేశంలో వరంగల్ జిల్లా ప్రధాన న్యాయమూర్తి వి.బి. నిర్మలా గీతాంబ పాల్గొని, మాట్లాడుతూ 'రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ ఆదేశాలను అనుసరించి ఈనెల18 న శనివారం రోజున ప్రత్యేక లోక్ అదాలత్–కార్యక్రమం మన వరంగల్ కోర్టు, నర్సంపేట కోర్టులలో నిర్వహించబడుతుంది అని తెలిపారు. ఈ ప్రత్యేక లోక్ అదాలత్ ముఖ్య ఉద్దేశం – మన జిల్లా కోర్టుల్లో వివిధ దశల్లో సుదీర్ఘ కాలంగా పెండింగ్‌లో ఉన్న 'నెగోషియబుల్ ఇన్‌స్ట్రుమెంట్స్ యాక్ట్' కేసులను త్వరితగతిన, సామరస్యపూర్వకంగా పరిష్కరించడం కొరకు అని తెలిపారు. కోర్టులలో సివిల్, క్రిమినల్ కేసులతో పాటు చెక్ బౌన్స్ కేసులు కూడా భారీ సంఖ్యలో పెండింగ్‌లో ఉన్నాయి. వ్యాపార, వ్యక్తిగత లావాదేవీల్లో తలెత్తే ఇటువంటి వివాదాల వల్ల కక్షిదారులు కోర్టుల చుట్టూ తిరుగుతూ తమ అమూల్యమైన సమయాన్ని, డబ్బును వృథా చేసుకుంటున్నారని వాపోయారు. లోక్ అదాలత్ అనేది చట్టపరమైన గుర్తింపు పొందిన ఒక గొప్ప వేదికగా పేర్కొన్నారు. ఇక్కడ ఇరుపక్షాల వారు ఒకచోట కూర్చుని, ఒకరి అభిప్రాయాలను ఒకరు గౌరవించుకుంటూ, రాజీ మార్గంలో సమస్యను శాశ్వతంగా పరిష్కరించుకోవచ్చు అని తెలిపారు. ఇక్కడ ఇరుపక్షాల సమ్మతితోనే తీర్పు ఇస్తారు కాబట్టి, దీనిపై మళ్లీ పై కోర్టుల్లో అప్పీలు చేసుకునే అవకాశం ఉండదు. అంటే వివాదానికి అక్కడితో పూర్తి ముగింపు పడుతుంది అని వివరించారు. ఈ ప్రత్యేక లోక్ అదాలత్ కక్షిదారులు ఇబ్బందికి గురికాకుండా, రాజీమార్గం ద్వారా తమ సమస్యలను పరిష్కరించే విధంగా వెసులుబాటు కల్పిస్తున్నామని తెలిపారు. ఈ ప్రత్యేక లోక్ అదాలత్ ద్వారా కేసుల పరిష్కారం త్వరితంగా మరియు ఇరుపక్షాల అంగీకారంతో రాజీ కుదిర్చేలా ఉంటుంది. పరిష్కారానికి వస్తున్న కక్షిదారులకు న్యాయప్రక్రియలో అధిక భారం లేకుండా ఉంటుంది. ఈ ప్రత్యేక లోక్ అదాలత్‌లో పోలీస్ శాఖ ప్రతినిధులు, న్యాయవాదులు, కక్షిదారులు ఈ లోక్ అదాలత్‌లో సమన్వయంగా సహకరిస్తారని, కేసుల పరిష్కారానికి పూర్తిగా సహకరించాలి అని కోరారు. కోర్టుల చుట్టూ తిరిగే ఈ సుదీర్ఘ ప్రక్రియకు చెక్ పెట్టడానికే న్యాయ సేవాధికార సంస్థల ఆధ్వర్యంలో ఈ ప్రత్యేక లోక్ అదాలత్‌ను నిర్వహిస్తున్నామని, చెక్ బౌన్స్ కేసులతో ఇబ్బంది పడుతున్న ఇరుపక్షాల వారు (ఫిర్యాదుదారులు, నిందితులు) ఈ సువర్ణ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి. మీ పరిధిలోని కోర్టులను లేదా జిల్లా చట్టపరమైన సేవల అధికార సంస్థ ను సంప్రదించి, మీ కేసును ఈ ప్రత్యేక లోక్ అదాలత్ జాబితాలో చేర్చుకోవాల్సిందిగా కోరారు. ఈ ప్రత్యేక లోక్ అదాలత్ ను విజయవంతం చేయాలని కోరారు. ఈ ప్రత్యేక లోక్ అదాలత్ సమాజానికి, న్యాయవ్యవస్థకు మంచిదని మేం నమ్ముతున్నామని తెలిపారు.

## పసుపు నీళ్లతో భద్రకాళి ఆలయం వద్ద శుద్ధి



**వరంగల్ ఈస్ట్, జూలై 04 (జనం సాక్షి)** పదేండ్లుగా బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో కూడా చైర్మన్ గా బాధ్యతలు నిర్వహించిన మర్రి యాదవ రెడ్డి, ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం లో ఉన్న కూడా చైర్మన్ ఇనుగాల వెంకట్రాంరెడ్డి కాకతీయ అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వేలం పాటల్లో అవినీతి అక్రమాలు జరగాయన్న విషయంలో ఓపెన్ చాలెంజ్ చేసుకొని ఓరుగల్లులోని చారిత్రక భద్రకాళి దేవాలయం వద్ద తడి బట్టలతో వచ్చి ఆలయాన్ని అపవిత్రం చేశారంటూ అందుకు ఆలయ పరిసర ప్రాంతాల్లో పసుపు నీళ్లతో శుద్ధి చేసే కార్యక్ర మాన్ని బిజెపి నేతలు చేపట్టారు. ఈ క్రమంలో బిజెపి వరంగల్ జిల్లా అధ్యక్షులు గంట రవికుమార్ ఆధ్వర్యంలో కార్యకర్తలు నాయకులు ఆలయం వద్దకు శనివారం ఉదయం చేరుకున్నారు. ఈ క్రమంలో అక్కడ పెద్ద ఎత్తున ఉన్నటువంటి పోలీసులు అడ్డుకున్న కూడా వారిని చేదించుకుంటూ ఆలయం ప్రధాన గేటు ముందు బిడ్డత చచ్చినటువంటి పసుపు నీళ్లను చల్లి శుద్ధి చేశారు. అంతకుముందు ఆలయం లోపల కొందరు బిజెపి నాయకులు బాటిల్లో తెచ్చినటువంటి పసుపు నీళ్లను చెల్లి శుద్ధి చేసిన పరిస్థితి. ఈ సందర్భంగా పోలీసులు వారిని అరెస్టు చేసి స్టేషన్కు తరలించారు. ఈ సందర్భంగా గంట రవికుమార్ మాట్లాడుతూ గత టిఆర్ఎస్ ప్రభుత్వం, ఇప్పుడున్నటువంటి కాంగ్రెస్ ప్రభుత్వంలోని కూడా చైర్మన్లు కాకతీయ అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ ఆస్తుల వేలంపాటల్లో అక్రమాలు అవినీతి చోటు చేసుకుందని ఆరోపించారు. భవిష్యత్తు తరాలకు ప్రాథమిక మౌలిక అవసరాల కోసం కూడా ఆస్తులను ఉపయోగించాల్సి ఉండగా ఆస్తుల అమ్ముకుంటూ అవినీతికి పాల్పడుతున్నారని రవికుమార్ ఆగ్రహం వ్యక్తం చేశారు.

## కూరగాయల సాగు క్షేత్ర సందర్శన



**మహబూబాబాద్ బ్యూరో, జూలై 4 (జనంసాక్షి):** కురవి మండల కేంద్రంలో కూరగాయల సాగుపై జిల్లా ఉద్యానవన, పట్టు పరిశ్రమ శాఖ అధికారి జినుగు మరియన్న రైతులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారి మాట్లాడుతూ ఎల్నినో మరియు మారుతున్న వాతావరణ పరిస్థితులలో స్వయం సహాయక సంఘాల ద్వారా ప్రతీ గ్రామంలో 50 ఎకరాలలో పంట మార్పిడి చేపట్టాలని, ఆయిల్ పామ్, మల్బరీ, టమాటా, వంగ, పచ్చి మిరప, దోస, బీర, సొర, గోరు చిక్కుడు, బెండ, ఆకు కూరలు, మునగ మరియు షేడ్ నెట్స్ క్రింద టమాట, కీర, నిత్యం రోగనిరోధక శక్తికి, ఆరోగ్యంగా ఉండటానికి పోషకాలు అందించే పండ్ల తోటలు అయిన జామ, నిమ్మ, అరటి, బొప్పాయి, సీతాఫలం, పనస, నేరేడు, అవకాడో, ఫ్యాషన్ ఫ్రూట్, వెదురు మొదలైనవి సాగు చేయాలని, తేనెటీగల పెంపకం, పుట్టగొడుగుల పెంపకం తద్వారా ఎకరానికి లక్ష రూపాయలు నికర ఆదాయం రైతులు పొందాలని తెలిపారు. కూరగాయల సాగులో నూతన, ఆధునిక పద్దతులు పాటించుట, మార్కెట్ డిమాండ్ ఉన్న పంటలు సాగు చేయాలి. సాగు–షేడ్ నెట్ లలో, ట్రెల్లిస్, ఎగబాకించే పద్ధతి, పందిరి సాగు మొదలైన నూతన ఆధునిక పద్ధతులు. రైతులు నిత్యం ఆదాయం ఇచ్చే కూరగాయల పంటల సాగు వైపు మరలాలి. కూరగాయల సాగుకు పలు రాయితీలు ఎకరానికి రూ.2100 అంతర పంటల సాగుకు, కూరగాయల శాశ్వత పందిరి నిర్మాణానికి ఎకరానికి లక్ష రూపాయల రాయితీ, ఎకరానికి రూ.10,000 కూరగా యల నారు మొక్కల సరఫరా, కూరగాయల చిరు సంచుల పంపిణీ వంటి పలు రాయితీ సౌకర్యాలు సద్వినియోగం చేసుకోవాలని రైతులకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సహాయ ప్రాజెక్ట్ మేనేజర్ కె. దుర్గా రావు, ముఖ్య కార్యనిర్వహణ అధికారి యం. వీర ప్రసాద్, ఉద్యాన విస్తరణ అధికారీ విజయ పాల్ రెడ్డి, రైతులు గుగులోత్ రమేశ్, సునీత, రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

## ఇన్చార్జి నూతన డీఎంహెచ్ఓను కలిసిన వైద్య బృందం



**హనుమకొండ ప్రతి నిధి జులై 4 (జనం సాక్షి) :** హనుమకొండ డిఎం హెచ్వో డాక్టర్ రామ్ కుమార్ దీర్ఘకాలిక సెలవు పై వెళ్లగా అధికారుల ఆదేశాల మేరకు ఇన్చార్జి నూతన డిఎంహెచ్వోగా డాక్టర్ మదన్ మోహన్ రావు శనివారం బాధ్యతలు చేపట్టడం జరిగింది అదేవిధంగా హసన్ పర్తి డిప్యూటీ సివిల్ సర్జన్ డాక్టర్ శ్రీ కృష్ణారావు విధుల్లో చేరారు. వీరిని జిల్లా వైద్య శాఖ కార్యాలయంలో వైద్య బృందం ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా నూతనంగా ఇన్చార్జి డిఎంహెచ్వో డాక్టర్ మదన్ మోహన్ రావు, డాక్టర్ శ్రీకృష్ణారావులను డిప్యూటీ డిఎంహెచ్ఓ డాక్టర్ ప్రదీప్ రెడ్డి , డాక్టర్ రుబీనా, డాక్టర్ శ్రీనివాస్ ప్రోగ్రాం అధికారులు వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది అభినందించారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను పంపిణీ




**శాయంపేట , జూలై (4 జనం సాక్షి) :** శాయంపేట మండల కేంద్రంలోని రైతు వేదికలో సీఎం రిలీఫ్ ఫండ్ 30వ విడత చెక్కుల పంపిణీ కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు పాల్గొని మండలానికి చెందిన 27 మంది లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయ నిధి 6,85,500/- రూపాయల విలువ గల చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం వైద్య రంగానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు. రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకంలో కవర్ కాని పేద ప్రజలు సీఎం రిలీఫ్ ఫండ్ కింద దరఖాస్తు చేసుకుంటే ప్రభుత్వం నుంచి ఆర్థిక సహాయం అందజేస్తున్నట్లు పేర్కొన్నారు. నిమ్స్ ఆసుపత్రిలో చేరి ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న పేద రోగులకు ఆసుపత్రి నుంచి ఎస్టిమేషన్ కాపీ సమర్పించినట్లయితే ప్రభుత్వం తరపున ఎల్.ఓ.సీ మంజూరు చేసి చికిత్సకు అవసరమైన సహాయాన్ని అందిస్తోందని చెప్పారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు బుచ్చిరెడ్డి, ఎమ్మార్వో ప్రవీణ్ కుమార్, ఎంపీడీవో పని చంద్ర, వివిధ గ్రామాల సర్పంచులు, ప్రజాప్రతినిధులు, లబ్ధిదారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## అశ్రునయనాల మధ్య ఆత్మహత్య చేసుకున్న దంపతుల అంత్యక్రియలు

- తల్లిదండ్రులకు తలకొరివి పట్టిన ఇద్దరు కుమారులు
- కడసారి వీడ్కోలు పలికిన పాపయ్యపేట గ్రామస్తులు



**చెన్నారావుపేట, జూలై 4 (జనంసాక్షి) :** రైలు కిందపడి ఆత్మహత్య చేసుకున్న దంపతుల అంత్యక్రియలు అశ్రునయనాల మధ్య కొనసాగాయి. మండలంలోని పాపయ్యపేట గ్రామానికి చెందిన బుడిగె రవికుమార్(42), శిరీష(38) దంపతులు హైదరాబాదులోని ఘట్ కేసర్ ప్రాంతంలోని బీబీనగర్ సమీపంలోని రైల్వే ట్రాక్ వద్ద 2వ తేదీన గురువారం రాత్రి రైలు కిందపడి ఆత్మహత్య చేసుకున్న విషయం తెలిసిందే. గాంధీ ఆసుపత్రిలో పోస్టుమార్టం నిర్వహించి ప్రత్యేక అంబులెన్స్ లో ఇద్దరు దంపతుల మృతదేహాలను తమ స్వగ్రామమైన పాపయ్యపేట గ్రామానికి శుక్రవారం రాత్రి తీసుకువచ్చారు. శనివారం గ్రామంలో ఇద్దరు దంపతుల అంత్యక్రియలను నిర్వహించారు. ఇద్దరు దంపతుల మృతదేహాలను చూడడానికి గ్రామస్తులు, చుట్టుప్రక్కల తండావాసులు పెద్ద ఎత్తున తరలివచ్చి మృతదేహాలను చూసి కంటతడి పెట్టారు. అంతేకాక గ్రామంలోని వివిధ పార్టీలకు చెందిన నాయకులు, కుల సంఘాల వారు మృతదేహాలపై పూలమాలలు వేసి నివాళు లర్పించారు. అనంతరం తండ్రి రవికుమార్ కు పెద్ద కుమారుడు సుశాంత్, తల్లి శిరీషకు చిన్న కుమారుడు విద్వాంష్ లు ఇద్దరూ తలకొరివి పట్టారు. కన్న తల్లిదండ్రుల మృతితో ఇద్దరు కుమారులు అనాథలుగా మారి దిక్కులేని వారయ్యారని ఇద్దరు కుమారులు తల్లిదండ్రులకు తలకొరివి పట్టిన సంఘటనను చూసిన ప్రతి ఒక్కరు కన్నీటిపర్యంతమయ్యారు. అనంతరం గ్రామ శివారులోని స్మశాన వాటికలో ఇద్దరు దంపతుల కాడులను ఒకే చోట పేర్చి ఇద్దరు కుమారులు చితికి నిప్పంటించి అంత్యక్రి యలను నిర్వహించారు. మృతుల కుటుంబ సభ్యులు, బంధువులు, గ్రామస్తులు, చుట్టూ ఉన్న తండావాసులు అంత్యక్రియలు ప్రారంభమైనప్పటి నుండి పూర్తయ్యే వరకు అంతిమయాత్రలో పాల్గొని కడసారి వీడ్కోలు పలికారు. మృతుడు రవికుమార్ తన పదవ తరగతి బ్యాచ్ మిత్రులకు ఏ ఆపద వచ్చినా అందరి మిత్రులతో పాటు తాను కూడా ఆర్థిక సహాయం అందించేవాడని తన పదవ తరగతి మిత్రులు పలువురు రోధిస్తూ తెలిపారు. ఇద్దరు దంపతులు గ్రామంలోకి ఎప్పుడు వచ్చినా అందరిని మందలించేవారని బతుకు దెరువు కోసం హైదరాబాద్ కు వెళ్లి రైలు కిందపడి ఆత్మహత్య చేసుకొని విగత జీవులుగా తిరిగి పాపయ్యపేట గ్రామానికి వస్తారని కలలో కూడా ఊహించుకోలేదని గ్రామస్తులు రోధించడం పలువురిని కలిచి వేసింది.


## ఎస్ఐఆర్ సర్వే డిజిటలైజేషన్ పక్రియను వేగవంతం చేయాలి

- అడిషనల్ చీఫ్ ఎలక్షన్ ఆఫీసర్ వాసం వెంకటేశ్వర్లు



**స్టేషన్ ఘన్‌పూర్, జూలై 04 (జనంసాక్షి) :** ఎస్ఐఆర్ సర్వే డిజిటలైజేషన్ పక్రియను బిఎల్ఓలు వేగవంతం చేయాలని అడిషనల్ చీఫ్ ఎలక్షన్ ఆఫీసర్ వాసం వెంకటేశ్వర్లు అన్నారు. ఎస్ఐఆర్ 2026లో భాగంగా స్టేషన్ నియోజక వర్గంలోని స్టేషన్ఘన్పూర్ మున్సిపాలిటీ పరిధిలోని 118 వ పోలింగ్ స్టేషన్ ను సందర్శించి అక్కడ బిఎల్ఓ కు ఎన్యుమరేషన్ ఫారంలు ఎలా నింపు తున్నారో? డిజిటలైజేషన్ ఏ విధంగా జరుగుతుందో తనిఖీ చేశారు. ఈ సందర్భంగా అడిషనల్ సీఈఓ మాట్లాడుతూ మీ డిజిటలైజేషన్ పక్రియను వేగవంతం చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో స్టేషన్ఘన్పూర్ ఎన్నికల నమోదు అధికారి, స్టేషన్ ఘనపురం ఆర్డీవో కిరణ్ ప్రకాష్, తహసిల్దార్ స్వప్న, నాయబ్ తహసిల్దార్ ఎలక్షన్ సదానందం, ఆర్ఐలు శ్రీకాంత్, సతీష్, ఆపరేటర్ మహిపాల్ రెడ్డి, సూపర్ వైజర్లు, బీఎల్ఓ లు తదితరులు పాల్గొన్నారు.

## ఏటూరునాగారం పోలీస్ స్టేషన్ తనిఖీ




**ఏటూరునాగారం, జులై 04(జనంసాక్షి) :** ములుగు జిల్లా ఎస్పీ కేకన్ సుధీర్ రామనాథ్ ఏటూరునాగారం పోలీస్ స్టేషన్‌ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఎస్పీ ఏటూరునాగారం ఏ ఎస్పీ మనన్ బట్ తో కలిసి పోలీస్ స్టేషన్ ఆవరణ, రిసెప్షన్, వివిధ కేసులకు సంబంధించిన రికార్డులు, సిసిటీఎన్ఎస్ అప్డేషన్, కేసు ఫైళ్ల నిర్వహణ, వివిధ నేరాలలో స్వాధీనం చేసుకున్న, నిరుపయోగంగా ఉన్న వాహనాలు, సిబ్బంది నివాస గృహాలు, స్టోర్ రూమ్, బెల్ ఆఫ్ ఆర్మ్స్ తదితర విభాగాలను క్షుణ్ణంగా పరిశీలించారు. అనంతరం సీఐ సూర్యప్రకాశ్, ఎస్సై మహేష్ లకు పలు సూచనలు చేశారు. కేసులకు సంబంధించిన ఫైళ్లను క్రమబద్ధంగా నిర్వహించాలని, పోలీస్ స్టేషన్ రికార్డులను ఎప్పటికప్పుడు నవీకరిస్తూ భద్రపరచాలని ఆదేశించారు. స్టేషన్‌కు వచ్చే ఫిర్యాదుదారులతో మర్యాదపూర్వకంగా వ్యవహరించి, వారి సమస్యలను ఓర్పుతో విని, చట్టపరంగా తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు. అదేవిధంగా పోలీస్ స్టేషన్ పనితీరులో పూర్తి పారదర్శకత పాటిస్తూ ప్రజలకు నాణ్యమైన సేవలు అందించాలని, స్టేషన్ పరిశుభ్రత, క్రమశిక్షణ, రికార్డుల నిర్వహణలో ఎలాంటి నిర్లక్ష్యం లేకుండా విధులు నిర్వహించాలని జిల్లా ఎస్పీ అధికారులను ఆదేశించారు.

## ఆరోగ్యంగా ఉండాలంటే దినచర్యలో మార్పు అవసరం

- వరంగల్ సీపీ ఎన్. శ్వేత



**వరంగల్ బ్యూరో, జూలై 04(జనం సాక్షి) :** సమాజం బాగుండాలంటే మనం బాగుండాలి, మనం బాగుండాలంటే దిన చర్యలో మార్పు అవసరమని వరంగల్ పోలీస్ కమిషనర్ ఎస్. శ్వేత తెలిపారు. వరంగల్ పోలీస్ కమిషనర్‌గా బాధ్యతలు స్వీకరించిన అనంతరం, శనివారం వరంగల్ పోలీస్ కమిషనరేట్ గ్రౌండ్‌లో నిర్వహించిన వారాంతపు పరేడ్‌ను పోలీస్ కమిషనర్ ఎస్.శ్వేత పర్యవేక్షించారు. ఈ సందర్భంగా సిబ్బందిని ఉద్దేశిస్తూ సీపీ మాట్లాడుతూ సిబ్బంది ఎల్లప్పుడూ అప్రమత్తంగా ఉండాలని, క్రమశిక్షణ, నిబద్ధత, శారీరక దృఢత్వంతో విధులు నిర్వహిస్తూ ప్రజలకు మరింత సమర్థవంతమైన సేవలు అందించాలని సూచించారు. పోలీస్ సిబ్బంది తమ ఆరోగ్య పరిరక్షణకు ప్రతిరోజూ కొంత సమయం కేటాయించి వ్యాయామం, యోగాను అలవాటు చేసుకోవాలని తెలిపారు. 'పోలీసులు ఆరోగ్యంగా ఉంటేనే సమాజానికి మరింత సమర్థవంతమైన సేవలు అందించగలు గుతారు' అని పేర్కొన్నారు. క్రమశిక్షణే పోలీసు వ్యవస్థకు పునాది అని పేర్కొంటూ, ప్రతి ఒక్కరూ విధుల్లో ఉన్నత ప్రమాణాలు పాటిస్తూ ప్రజల విశ్వాసాన్ని మరింత బలోపేతం చేయాలని కమిషనర్ ఎస్. శ్వేత సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు డీసీపీలు సురేష్ కుమార్, శ్రీనివాస్ , ఏసీపీలు అంతయ్య, సత్యనారాయణ, ఆర్.ఐ లు స్పర్జన్ రాజ్, సతీష్, శ్రీధర్, చంద్రశేఖర్, ఉదయ్ భాస్కర్, ఇన్స్ స్పెక్టర్లు వెంకన్న, సువర్ణ, సుజాత, ఇతర పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## పుష్కరాల ఏసీ దొంగల గుర్తింపు నగదు స్వాధీనం

**కాళేశ్వరం , జూలై 4 (జనంసాక్షి) :** జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని కాళేశ్వరం వద్ద గత సంవత్సరం జరిగిన సరస్వతి ఆది పుష్కరాల సందర్భంగా 8 ఏసీ ఔటర్ యూనిట్లు దొంగతనానికి గుర య్యాయి. గుర్తు తెలియని వ్యక్తులు దొంగ తనం చేసిన ఈ సంఘటనకు సంబంధించి టెంట్ సిటీ నిర్వాహకులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఎఫ్ఐఆర్ నమోదు చేసి క్రైమ్ నెం. 59/2025 కింద కాళేశ్వరం పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. దర్యాప్తులో లభించిన విశ్వసనీయ సమాచారం ఆధారం గా కాళేశ్వరం గ్రామానికి చెందిన అనుమా నితులు మహేందర్, నారాయణ, జావేద్, సమ్మయ్య, సృజన్, సాయిలను అదుపులోకి తీసుకొని విచారించగా వారు టెంట్ సిటీలోని 8 ఏసీ ఔటర్ యూనిట్లను దొంగిలించినట్లు అంగీకరించారు. తదుపరి విచారణలో దొంగిలించిన ఏసీ ఔటర్ యూనిట్లను గుర్తు తెలియని వ్యక్తికి విక్రయించి పొందిన రూ.1,50,000/- నగదును నిందితుల వద్ద నుండి స్వాధీనం చేసుకున్నారు. ఈ కేసులో మొత్తం ఆరుగురు నిందితులను అరెస్ట్ చేసి, చట్టపరమైన చర్యలు చేపట్టారు. నిందితులను గుర్తించి అరెస్ట్ చేయడంలో కృషి చేసిన కాళే శ్వరం ఎస్ఐ తమాషా రెడ్డిని, వారి సిబ్బం దిని జిల్లా అధికారులు అభినందించారు.

## దొడ్డి కొమురయ్య ఆశయాలను కొనసాగిద్దాం

- అదనపు కలెక్టర్ కిషోర్ కుమార్ పిలుపు



**నిర్మల్ రూరల్, జూలై 4 (జనంసాక్షి) :** తెలంగాణ సాయుధ పోరాట యోధుడు దొడ్డి కొమురయ్య వర్ధంతి సందర్భంగా శనివారం నిర్మల్ కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో నివాళి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కిషోర్ కుమార్ దొడ్డి కొమురయ్య చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. తెలంగాణ ప్రజలను బానిసత్వపు సంకెళ్ల నుంచి విముక్తి చేయాలనే లక్ష్యంతో దొడ్డి కొమురయ్య తన జీవితాన్ని పోరాటాలకు అంకితం చేశారని అన్నారు. నిజాం నిరంకుశ పాలనకు, దొరల దౌర్జన్యాలకు వ్యతిరేకంగా ఆయన అపార ధైర్యసాహసాలతో పోరాడారని కొనియాడారు. ఇటువంటి మహనీయుల జయంతులు, వర్ధంతులను ప్రభుత్వాలు అధికారికంగా నిర్వహించడం వారి సేవలకు లభిస్తున్న గౌరవానికి నిదర్శనమని పేర్కొన్నారు. దొడ్డి కొమురయ్య ఆశయాలను ప్రతి ఒక్కరూ కొనసాగించాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో డీఆర్వో రాథోడ్ రమేష్, జిల్లా బీసీ సంక్షేమ అధికారి శ్రీనివాస్, అసిస్టెంట్ బీసీ సంక్షేమ అధికారి సత్యనారాయణ, వివిధ సంఘాల నాయకులు, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రమాదవశాత్తు నీటిలో పడి వృద్ధుడు మృతి

- బచ్చన్నపేట ఎస్సై ఏ.శ్రీకాంత్

**బచ్చన్నపేట, జూలై 4 (జనంసాక్షి) :** జనగామ జిల్లా బచ్చన్నపేట మండలంలోని బీడీ కాలనీ శివారులో ఉన్న గోధుమ కుంటలో ప్రమాదవశాత్తు నీటిలో పడి ఓ వృద్ధుడు మృతి చెందిన సంఘటన చోటుచేసుకుంది. స్థానిక ఎస్సై కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం.. మృతుడు ఏలూరి బాలరాం (60), తండ్రి మల్లయ్య, శనివారం ఉదయం కాలకృత్యాలు తీర్చుకునేందుకు గోధుమ కుంట వద్దకు వెళ్లిన సమయంలో ప్రమాదవశాత్తు నీటిలో పడి మృతి చెందినట్లు ప్రాథమిక విచారణలో వెల్లడైంది. మృతుడికి గతంలో గుండె సంబంధిత ఆరోగ్య సమస్యలు కూడా ఉన్నట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. మృతుడి భార్య భవాని ఇచ్చిన ఫిర్యాదు మేరకు బచ్చన్నపేట పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు హెడ్ కానిస్టేబుల్ శోభన్ తెలిపారు. ఈ సందర్భంగా వర్షాకాలంలో ప్రజలు నీటి కుంటలు, వాగులు, చెరువులు ఇతర నీటి వనరుల సమీపంలో అత్యంత అప్రమత్తంగా ఉండాలని, ప్రమాదకర ప్రాంతాలకు వెళ్లకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని బచ్చన్నపేట పోలీసు శాఖ ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

జనంసాక్షి
www.janamsakshi.org
ఆదివారం
05 జూలై 2026

# పంట మార్పిడి, ఆయిల్‌పామ్ సాగు విస్తరణకు ప్రత్యేక కార్యాచరణ చేపట్టాలి



**ఖమ్మం కార్పొరేషన్, జూలై 4 (జనం సాక్షి) :** పంట మార్పిడి విధానాలు, ఆయిల్ పామ్ పంటల సాగు విస్తీర్ణం పెంచేలా రైతులను అధికారులు ప్రోత్సహించాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు అధికారులను ఆదేశించారు. శనివారం హైదరాబాదులోని రాష్ట్ర సచివాలయం నుంచి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి వానాకాల పరిస్థితులు, తాగునీటి సరఫరా, వ్యవసాయ అవసరాలు, ఎరువులు-విత్తనాల లభ్యత, ప్రజారోగ్యం, వరదల సన్నద్ధత, విద్యా శాఖ అంశాలపై అన్ని జిల్లాల కలెక్టర్లు, సంబంధిత అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షా సమావేశం నిర్వహించారు. ఖమ్మం కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్, అదనపు కలెక్టర్ పి. శ్రీజ, మున్సిపల్ కమిషనర్ అభిషేక్ అగస్త్య, సంబంధిత అధికారులతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా లిరాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు మాట్లాడుతూలి, రాష్ట్రంలో 2026 – 27 సంవత్సరానికి 85 వేల ఎకరాలలో ఆయిల్ పామ్ పంట సాగు చేసేందుకు లక్ష్యంగా నిర్దేశించామన్నారు. దీనికి అనుగుణంగా జిల్లాలలో అధికారులు చొరవ తీసుకోవాలన్నారు. పంట మార్పిడి విధానాలను అవలంబించాలన్నారు. కూరగాయల సాగు వైపు దృష్టి సారించాలని వివరించారు. సూక్ష్మ సేద్య పద్ధతులు రైతులు పాటించేలా వారిని ప్రోత్సహించాలని తెలిపారు. యూరియా, డిఎపి, ఇతర కాంప్లెక్స్ ఎరువులన్నీ రైతులకు సరిపడినన్ని అందించాలన్నారు. ఎరువులను పక్కదారి పట్టిస్తే కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లా కలెక్టర్లు స్వయంగా ఈ అంశంపై పటిష్ట నిఘా ఉంచాలని వివరించారు. ఫార్మర్ రిజిస్ట్రీ ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. జిల్లాల వారీగా ఫార్మర్ రిజిస్ట్రీ ప్రక్రియను సమీక్షించారు. దేశంలోనే ఫార్మర్ రిజిస్ట్రీలో తెలంగాణ రాష్ట్రం 71.45 శాతం తో మొదటి స్థానంలో ఉందని అన్నారు. వర్షాకాలం కాలానుగుణ వ్యాధులు వ్యాపించే ప్రమాదం ఉందని, అధికారులంతా అప్రమత్తంగా ఉండాలని సూచించారు. డెంగ్యూ, మలేరియా, టైఫాయిడ్ తదితర వ్యాధులు వ్యాపించకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలన్నారు. ఈ సందర్భంగా లిజిల్లా కలెక్టర్ దివాకర టీఎస్‌లి జిల్లాలోని పరిస్థితులను ప్రభుత్వ ప్రధాన కార్యదర్శికి వివరించారు. జిల్లాలో ప్రస్తుతం తాగునీటి సమస్య లేదని, మున్నేరు, పాలేరు, వైరా ప్రధాన జలాశయాల నుంచి తాగునీటి అవసరాలకు తగినంత నీరు అందుబాటులో ఉందని తెలిపారు. సాగునీటి పరంగా కొన్ని ప్రాంతాల్లో ఇబ్బందులు తలెత్తే అవకాశం ఉన్నందున ముందస్తు చర్యలు చేపట్టామని చెప్పారు. విత్తనాల విక్రయ కేంద్రాలపై నిరంతర పర్యవేక్షణ కొనసాగుతోందని, అక్రమాలకు పాల్పడిన ఒకరిపై ఇప్పటికే కేసు నమోదు చేసినట్లు పేర్కొన్నారు. జిల్లాలో ఎరువులకు ఎలాంటి కొరత లేదని, యూరియా యాప్ ద్వారా ఎరువుల పంపిణీని సమర్థవంతంగా పర్యవేక్షిస్తున్నామని, రైతులకు ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకుంటున్నామని వెల్లడించారు. ప్రజారోగ్య పరిరక్షణకు అన్ని శాఖలతో సమన్వయ సమావేశాలు నిర్వహిస్తున్నామని, డెంగ్యూ, మలేరియా, టైఫాయిడ్ తదితర సీజనల్ వ్యాధులపై నిరంతర పర్యవేక్షణ కొనసాగుతోందని తెలిపారు. జిల్లాలో డెంగ్యూ కేసులు తగ్గుముఖం పట్టాయని, ప్రధానంగా పట్టణాలు, పట్టణ శివారు ప్రాంతాల్లో మాత్రమే కొన్ని కేసులు నమోదవుతున్నాయని చెప్పారు. వరదల సన్నద్ధతపై ఇప్పటికే పలుమార్లు సమీక్ష సమావేశాలు నిర్వహించామని, అవసరమైతే వెంటనే స్పందించేందుకు ఎన్‌డీఆర్‌ఎఫ్ బృందాలను ముందస్తుగా సిద్ధంగా ఉంచాలని కోరినట్లు తెలిపారు. అత్యవసర పరిస్థితులను ఎదుర్కొనేందుకు జిల్లా యంత్రాంగం పూర్తిస్థాయిలో సిద్ధంగా ఉందని పేర్కొన్నారు. విద్యాశాఖకు సంబంధించి ప్రభుత్వం చేపట్టే కార్యక్రమాల కోసం జిల్లాలో రెండు ప్రాంతాలను గుర్తించినట్లు కలెక్టర్ వివరించారు. జిల్లాలో అన్ని శాఖలు సమన్వయంతో పనిచేస్తూ ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ముందస్తు చర్యలు తీసుకుంటున్నట్లు జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్ తెలిపారు. అనంతరం సంబంధిత జిల్లా అధికారులతో కలెక్టర్ ప్రత్యేక సమావేశం నిర్వహించి అధికారులు పద్ధతులు మార్చుకొని స్థానిక సమస్యలు ఏమైనా ఉంటే వెంటనే స్పందించి దానికి తగ్గట్టు పనులు చేయాలని అధికారులు తమ పరిధిలో ఉన్నవి తప్పనిసరిగా చేయాలని సూచించారు. ఏమైనా సమస్యలు ఉంటే వెంటనే నా దృష్టికి తీసుకొని రావాలని అన్నారు. ఈ సమావేశంలో వ్యవసాయ, ఉద్యానవనం, వైద్య ఆరోగ్య శాఖ, సంక్షేమ శాఖ, రెవెన్యూ, వివిధ శాఖల సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు సైకిళ్లను అందజేసిన గోలి నరేందర్ రెడ్డి



**బీబీనగర్, జూలై 4 (జనంసాక్షి) :** బీబీనగర్ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ పాఠశాలలో విద్యాభ్యాసంలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులతో పాటు పేద విద్యార్థులకు స్థానిక మాజీ ఎంపీటీసీ, కాంగ్రెస్ సీనియర్ నాయకులు గోలి నరేందర్ రెడ్డి శనివారం ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి చేతుల మీదుగా విద్యార్థులకు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులను ప్రోత్సహించేందుకు ఇలాంటి కార్యక్రమాలు చేయడం అభినందనీయమని అన్నారు. విద్యార్థులను ప్రోత్సహించడంతో వారు విద్యలో, క్రీడల్లో ప్రతిభ కనబరిచేందుకు ఉత్సాహాన్ని చూపుతారని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు మౌలిక వసతులు కల్పించడంతోపాటు మధ్యాహ్నం భోజనం, బ్రేక్ ఫాస్ట్ తదితర సౌకర్యాలను అందుబాటులోకి తెచ్చిందని అన్నారు. ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డితో అన్నారు. అనంతరం నరేందర్ రెడ్డి మాట్లాడుతూ పాఠశాలలో డ్రాప్‌అవుట్‌లను తగ్గించి విద్యను ప్రోత్సహించేందుకు ప్రజాప్రతినిధులు, అధికారులు ఇలాంటి కార్యక్రమాలు చేపట్టాలని అన్నారు. తాను కూడా ఇదే ప్రభుత్వ పాఠశాలలో చదువుకున్న విద్యార్థినేనని గుర్తు చేసుకున్నారు. ప్రైవేట్ పాఠశాలల నుంచి ప్రభుత్వ పాఠశాలల్లో చేరే విద్యార్థులకు కూడా తన వంతు సహాయ సహకారాలు అందించేందుకు సిద్ధంగా ఉన్నట్లు గోలి నరేందర్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా నాయకులు గోలి పింగళి రెడ్డి, పంజాల రామాంజనేయులు గౌడ్, పొట్టోళ్ల శ్యామ్ గౌడ్, కాసుల ఆంజనేయులు గౌడ్, సర్పంచ్ పంచల శ్రీనివాస్ గౌడ్, ఉప సర్పంచ్ గోలి నరసింహారెడ్డి, కాంగ్రెస్ మండల అధ్యక్షులు సురకంటి సత్తిరెడ్డి, నాయకులు బెండ ప్రవీణ్, కాసుల రఘునందన్ గౌడ్, ఎండి మోయిన్, శివకుమార్, వేణు, టంటం రాఘవేందర్, మహేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## మాదిగల రిజర్వేషన్లు సద్వినియోగం చేసుకోవాలి

**చేర్యాల, జూలై 4 (జనంసాక్షి) :** మాదిగల కనిపిస్తున్న 9 శాతం రిజర్వేషన్లను సంపూర్ణంగా సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మార్పీఎస్ సిద్దిపేట జిల్లా ఇన్చార్జి మల్లిగారి యాదగిరి మాదిగ, ముక్కపల్లి రాజు మాదిగ, ఎంఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు సామ్రాట్ ప్రకాష్ మాదిగ అన్నారు. శనివారం మండలంలోని ఆకునూరు గ్రామంలో ఎల్లమ్మ దేవాలయంలో ఏర్పడి చేసిన సమావేశానికి ముచ్చాల శ్రీనివాస్ మాదిగ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు పద్మశ్రీ అవార్డు గ్రహీత మందకృష్ణ మాదిగ మూడు దశాబ్దాల పాటు రాజీలేని పోరాటం చేసి మాదిగ జాతికి ఎస్సీ వర్గీకరణను సాధించి పెట్టాడని అన్నారు. రాష్ట్రంలో మాదిగలకు అందుతున్న 9 శాతం రిజర్వేషన్లను సంపూర్ణంగా సద్వినియోగం చేసుకుని విద్యా, ఉద్యోగాల్లో రాణించాలన్నారు. అక్షరాస్యత తక్కువగా ఉన్నందున ఇకపై ఎవరూ చదువులకు దూరం కావొద్దని అన్నారు.



# ప్రజా సమస్యల పరిష్కారానికి వేగవంతంగా చర్యలు

- జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్

**కల్లూరు, జూలై 4 (జనం సాక్షి) :** అభివృద్ధి పనులను వేగవంతం చేయడంతో పాటు ప్రజలకు సంబంధించిన భూ సమస్యలను పారదర్శకంగా, త్వరితగతిన పరిష్కరించేందుకు అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్ అధికారులను ఆదేశించారు. కల్లూరు సబ్ కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన సమీక్ష సమావేశంలో అదనపు కలెక్టర్ పి. శ్రీనివాసరెడ్డి, సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్‌తో కలిసి రెవెన్యూ డివిజన్ పరిధిలోని భూసేకరణ, రీ సర్వే, ప్రభుత్వ భూముల పరిరక్షణ, ప్రభుత్వ సంస్థలకు భూముల కేటాయింపు, ప్రజా మౌలిక వసతుల అభివృద్ధి తదితర అంశాలపై జిల్లా కలెక్టర్ సమగ్రంగా సమీక్షించారు. కల్లూరు మండలం చెన్నూరులో నిర్మాణంలో ఉన్న యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్‌కు అప్రోచ్ రోడ్డు కోసం అవసరమైన సబ్ డివిజన్ సర్వే డేటా రికార్డు అందిన వెంటనే భూసేకరణ ప్రక్రియను ప్రారంభించాలని అధికారులకు సూచించారు. కల్లూరు పట్టణంలో నాన్‌వెజ్ మార్కెట్ ఏర్పాటుకు అవసరమైన



ప్రభుత్వ భూమి కేటాయింపుకు సంబంధించిన ప్రతిపాదనలు పరిశీలనలో ఉన్నాయని, నీటిపారుదల శాఖ నుంచి ఎన్ఓసీ అందిన వెంటనే తదుపరి చర్యలు చేపడతామని తెలిపారు. తల్లాడ మండలంలో పలు గ్రామాల్లో నిరుపయోగంగా ఉన్న ఎన్ఎస్‌పీ భూములను ప్రజా ప్రయోజనాల కోసం వినియోగించేందుకు అవసరమైన చర్యలు చేపట్టాలని, అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ సెంటర్ ఏర్పాటుకు కావాలసిన ప్రభుత్వ భూమిని గుర్తించి ప్రతిపాదనలు సిద్ధం చేయాలని అన్నారు. నీలాద్రి అర్బన్ పార్క్ విస్తరణకు సంబంధించి సరిహద్దు సమస్యల పరిష్కారానికి సింగరేణి సంస్థ అవసరమైన చర్యలు చేపట్టాల్సి ఉందని పేర్కొన్నారు. కల్లూరు మండలం పేరువంచ ప్రభుత్వ పాఠశాల భవనాల పునర్నిర్మాణానికి డిజైన్లు సిద్ధమయ్యాయని, నిధులు మంజూరైన వెంటనే నిర్మాణ పనులు ప్రారంభమవుతాయని తెలిపారు. బేతుపల్లి రీ సర్వేలో ప్రభుత్వ సర్వే నంబర్ల సరిహద్దుల నిర్ధారణ పూర్తయిందని తెలిపారు. అటవీ – రెవెన్యూ భూముల వివాదాల పరిష్కారానికి సంయుక్త సర్వేలు కొనసాగుతున్నాయని, ఇప్పటికే పలు గ్రామాల్లో సరిహద్దుల నిర్ధారణ పూర్తయిందని తెలిపారు. ప్రజలకు పారదర్శకమైన సేవలు అందించడం, ప్రభుత్వ భూములను పరిరక్షించడం, అభివృద్ధి పనులను వేగవంతం చేయడం జిల్లా యంత్రాంగం ప్రధాన లక్ష్యమని కలెక్టర్ స్పష్టం చేశారు. ఈ సమావేశంలో సత్తుపల్లి, తల్లాడ, వేంసూరు, పెనుబల్లి, కల్లూరు తహసీల్దార్లు, సర్వేయర్లు, రెవెన్యూ, ఇరిగేషన్, సింగరేణి తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.

# సీజనల్ వ్యాధుల నియంత్రణలో నిర్లక్ష్యం సహించం

- వైద్యులు, సిబ్బంది స్థానికంగానే ఉండి సేవలందించాలి
- విధుల్లో అలసత్వం ప్రదర్శిస్తే కఠిన చర్యలు తప్పవు
- ఐటీడీఏ ఏపీవో జనరల్ డేవిడ్ రాజ్




**భద్రాచలం, జూలై 4 (జనంసాక్షి) :** వర్షాకాలంలో ఏజెన్సీ ప్రాంతాల్లో సీజనల్ వ్యాధులు ప్రబలే అవకాశం ఉన్నందున వైద్యులు, ఆరోగ్య సిబ్బంది స్థానికంగానే ఉండి గిరిజనులకు అందుబాటులో వైద్య సేవలు అందించాలని, విధుల్లో నిర్లక్ష్యం ప్రదర్శించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని భద్రాచలం ఐటీడీఏ సహాయ ప్రాజెక్టు అధికారి జనరల్ డేవిడ్ రాజ్ హెచ్చరించారు. శనివారం భద్రాచలంలోని ఐటీడీఏ కార్యాలయంలో ప్రభుత్వ సబ్ యూనిట్ ఆఫీసర్లు, మలేరియా టెక్నికల్ సూపర్వైజర్లు, ల్యాబ్ టెక్నీషియన్‌లతో వర్షాకాలంలో చేపట్టాల్సిన సీజనల్ వ్యాధుల నివారణ చర్యలపై ప్రత్యేక సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మలేరియా, డెంగీ, సాధారణ జ్వరాల కేసులను వెంటనే గుర్తించి సకాలంలో చికిత్స అందించాలని సూచించారు. వ్యాధులు నమోదైన గ్రామాల్లో వెంటనే నివారణ చర్యలు చేపట్టి వ్యాప్తిని అరికట్టాలని, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా వైద్య బృందాలు అప్రమత్తంగా పనిచేయాలన్నారు. మలేరియా, డెంగీ కారణంగా ఒక్క మరణం కూడా జరగకుండా పీహెచ్‌సీ వైద్యులు, సిబ్బంది సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు. ప్రతి పీహెచ్‌సీ పరిధిలో నూతనంగా ఎన్నికైన సర్పంచ్‌లతో సమావేశాలు నిర్వహించి గ్రామస్థాయిలో పారిశుద్ధ్యం, అవగాహన కార్యక్రమాలు చేపట్టి మెరుగైన వైద్య సేవలు అందించాలని సూచించారు. ఈ సమావేశంలో జిల్లా అదనపు వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ సైదులు, జిల్లా అసిస్టెంట్ మలేరియా అధికారి గొంది వెంకటేశ్వర్లు, డిప్యూటీ పారామెడికల్ అధికారి పాయం శ్రీనివాసరావు, ల్యాబ్ టెక్నీషియన్ యూనియన్ ప్రతినిధులు కృష్ణ, గోపి తదితరులు పాల్గొన్నారు.

# ఓటర్ల వివరాల నమోదు కచ్చితంగా చేయాలి



**బూర్గంపహాడ్, జూలై 4 (జనంసాక్షి) :** భారత ఎన్నికల సంఘం చేపట్టిన ప్రత్యేక ఓటర్ల జాబితా సమగ్ర సవరణ (ఎస్ఐఆర్–2026) కార్యక్రమాన్ని పారదర్శకంగా, నిష్పాక్షికంగా నిర్వహించాలని పినపాక నియోజకవర్గ ఎన్నికల రిటర్నింగ్ అధికారి, ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ బీఎల్‌వోలకు, సూపర్వైజర్లకు సూచించారు. శనివారం బూర్గంపహాడ్ మండల రైతు వేదికలో నిర్వహించిన శిక్షణ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ, ఎన్యుమరేషన్ ఫారాలను పూరించే సమయంలో ప్రతి ఓటరు వివరాలను క్షుణ్ణంగా పరిశీలించి, ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా నమోదు చేయాలని ఆదేశించారు. 2002 ఓటర్ల జాబితాలో పేరు ఉన్నవారు, లేనివారికి సంబంధించి ఫారంలో ఉన్న సంబంధిత కాలమ్‌లను నిబంధనలకు అనుగుణంగా సరిగ్గా ఎంపిక చేయాలని తెలిపారు. ప్రజలకు ఫారాల భర్తీపై పూర్తిస్థాయి అవగాహన లేకపోవడంతో బీఎల్‌వోలు ప్రతి అంశాన్ని వివరించి సరైన సమాచారాన్ని సేకరించాలని సూచించారు. అర్హత కలిగిన ఒక్క ఓటరు కూడా జాబితా నుంచి మిస్ కాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, 2002 ఓటర్ల జాబితాలో పేరు లేకుంటే బంధువుల వివరాలను సంబంధిత కాలమ్‌లో నమోదు చేయాలని పేర్కొన్నారు. అభ్యర్థి పుట్టిన తేదీ, ఆధార్ నంబర్, మొబైల్ నంబర్, తల్లిదండ్రుల పేర్లు, వారి ఓటరు గుర్తింపు కార్డు నంబర్లు, సంరక్షకుడి వివరాలు, వివాహితులైతే జీవిత భాగస్వామి పేరు, ఓటరు గుర్తింపు కార్డు నంబర్ వంటి వివరాలను తప్పనిసరిగా నమోదు చేయాలని, అవివాహితులైతే సంబంధిత కాలమ్‌ను ఖాళీగా ఉంచాలని సూచించారు. భవిష్యత్తులో ఓటర్ల పేర్లు జాబితా నుంచి తొలగిపోకుండా ఉండేందుకు ఆధార్ కార్డు, జనన ధ్రువీకరణ పత్రం, రేషన్ కార్డు, పదో తరగతి సర్టిఫికెట్, శాశ్వత నివాస ధ్రువీకరణ పత్రం, అటవీ హక్కుల పత్రం, కుల ధ్రువీకరణ పత్రం, ఇంటి అద్దె రసీదు లేదా విద్యుత్ బిల్లు వంటి అవసరమైన పత్రాలను సిద్ధంగా ఉంచుకోవాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ శిక్షణ కార్యక్రమంలో పీవీటీజీ అధికారి గన్యా నాయక్, తహసీల్దార్ రామకృష్ణ, స్థానిక తహసిల్దార్ కె ఆర్ కె ప్రసాద్, డీటీ సమ్మయ్య, బీఎల్‌వోలు, సూపర్వైజర్లు పాల్గొన్నారు.

# నేరాల నియంత్రణ కోసం కృషి చేయాలి

**నిజామాబాద్ జిల్లా ప్రతినిధి, జూలై 4 (జనం సాక్షి) :** సైబర్ నేరాల నియంత్రణ మాదకద్రవ్యాల నిర్మూలన కోసం నిర్విరామంగా కృషి చేయాలని నిజామాబాదు జిల్లాలో బాసర జోన్ 2 పరిధిలోని నిజామాబాదు , నిర్మల్ , ఆదిలాబాద్ , జగిత్యాల జిల్లా స్థాయి అధికారులతో డి.ఐ.జి జోన్ 2 బాసర ఆర్. భాస్కరన్, నిజామాబాదు పోలీస్ కమీషనర్ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్ యందు సమీక్షా సమావేశం నిర్వహించారు. ముందుగా పోలీస్ గెస్ట్ హౌస్ యందు డీఐజీ జోన్ 2 బాసర భాస్కరన్ కి నిజామాబాద్ , నిర్మల్ , ఆదిలాబాద్ , జగిత్యాల జిల్లా అధికారులు పూల మొక్కలు ఇచ్చి స్వాగతం పలికారు. అనంతరం పోలీసుల నుండి గౌరవ వందనం స్వీకరించారు. అనంతరం డీఐజీ రేంజ్ పరిధిలోని జిల్లా పోలీసు అధికారులతో తొలి సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా రేంజ్ పరిధిలోని జిల్లాల శాంతిభద్రతల పరిస్థితి , నేర నియంత్రణ , ప్రజలకు అందుతున్న పోలీసు సేవలు , పెండింగ్ కేసుల దర్యాప్తు , మహిళలు మరియు చిన్నారుల భద్రత , సైబర్ నేరాల నియంత్రణ , ట్రాఫిక్ నిర్వహణ , మాదక ద్రవ్యాల నిర్మూలన , కమ్యూనిటీ పోలీసింగ్ కార్యక్రమాల అమలు తదితర అంశాలపై విస్తృతంగా సమీక్షించారు. సమావేశంలో జిల్లా వారీగా నమోదవుతున్న నేరాల




తీరు , వాటి విచారణలో సాధించిన పురోగ, నేరస్తులపై తీసుకుంటున్న చర్యలు, వారెంట్‌ల అమలు, రౌడీ షీటర్లు , హిస్టరీ షీటర్ల పర్యవేక్ష, శాంతిభద్రతలకు భంగం కలిగించే అంశాలపై ప్రత్యేకంగా చర్చించారు. ప్రజల ఫిర్యాదులను సకాలంలో స్వీకరించి, పారదర్శకంగా విచారణ జరిపి త్వరితగతిన పరిష్కరించాలని అధికారులకు సూచించారు. సాంకేతిక పరిజ్ఞానాన్ని సమర్థవంతంగా వినియోగించి సైబర్ నేరాలను అరికట్టాలని , మహిళలు , చిన్నారులపై జరిగే నేరాల కేసుల్లో వేగవంతమైన దర్యాప్తు చేపట్టి బాధితులకు న్యాయం జరిగేలా చూడాలని ఆదేశించారు. మాదక ద్రవ్యాల అక్రమ రవాణా , విక్రయాలు , వినియోగంపై కఠిన చర్యలు తీసుకోవడంతో పాటు యువతలో అవగాహన కార్యక్రమాలను విస్తృతంగా నిర్వహించాలని సూచించారు. ప్రజలకు అందుబాటులో ఉండే స్నేహపూర్వక పోలీసింగ్‌కు ప్రాధాన్యత ఇవ్వాలని , ప్రతి పోలీసు అధికారి బాధ్యతాయుతంగా విధులు నిర్వహించి పోలీసు శాఖపై ప్రజల్లో విశ్వాసాన్ని మరింత పెంపొందించేలా పనిచేయాలని డీఐజీ పేర్కొన్నారు. శాంతిభద్రతల పరిరక్షణలో ఎలాంటి అలసత్వం ప్రదర్శించకుండా అప్రమత్తంగా ఉండాలని , ప్రతి కేసులో నాణ్యమైన దర్యాప్తు , సమర్థవంతమైన పర్యవేక్షణ ఉండాలని ఆదేశించారు. ఈ సమావేశంలో రేంజ్ పరిధిలోని అన్ని జిల్లాల పోలీసు అధికారులు , యూనిట్ ఇన్‌చార్జ్‌లు ఇతర ఉన్నతాధికారులు పాల్గొని తమ జిల్లాలకు సంబంధించిన పనితీరు , నేర నియంత్రణ చర్యలు , ఎదురవుతున్న సమస్యలు మరియు చేపట్టాల్సిన కార్యాచరణపై డీఐజీ కి వివరించారు. ఈ కార్యక్రమంలో నిజామాబాద్ జిల్లా పోలీస్ కమిషనర్ పి.సాయి చైతన్య,నిర్మల్ జిల్లా ఎస్పీ డాక్టర్ జి. జానకి షర్మిల,ఆదిలాబాద్ జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్,జగిత్యాల జిల్లా ఎస్పీ అశోక్ కుమార్, అదనపు ఎస్పీలు , ఏసీపీలు , సిఐలు , రిజర్వ్ విభాగం అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేసిన మంత్రి సీతక్క

**నిజామాబాద్, జూలై 4 (జనంసాక్షి) :** నిజామాబాద్ జిల్లా ఇందల్వాయి మండలం (జనం సాక్షి) వెంగల్ పాడ్, తిర్మన్ పల్లి గ్రామాలలో పలు అభివృద్ధి పనులకు శనివారం జిల్లా ఇంచార్జి మంత్రి, రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, మహిళ శిశు సంక్షేమం, గ్రామీణ నీటి సరఫరా శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క శంకుస్థాపనలు చేశారు. రాంపూర్ తండా నుండి వెంగల్ పాడ్ తండా వరకు రూ.5.48 కోట్ల అంచనా వ్యయంతో చేపడుతున్న బీ.టీ రోడ్డు నిర్మాణానికి, అలాగే కే.కే తండా నుండి మెగ్యానాయక్ తండా వరకు రూ. 2.94 కోట్ల వ్యయంతో చేపడుతున్న రోడ్డు నిర్మాణ పనులకు భూమి పూజ చేశారు. అనంతరం తిర్మన్ పల్లిలో గల ప్రభుత్వ గిరిజన సంక్షేమ రెసిడెన్షియల్ జూనియర్ కళాశాలలో అదనపు సదుపాయాల కల్పన కోసం నూతనంగా నిర్మించిన పలు అభివృద్ధి పనులను లాంఛనంగా ప్రారంభించారు. పాఠశాల ఆవరణలో మొక్కలు నాటారు. నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ ఆర్.భూపతి రెడ్డి, రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్ బిన్ హందాన్, అదనపు కలెక్టర్ భుజంగ రావు, రాష్ట్ర వ్యవసాయ కమిషన్ సభ్యుడు గడుగు గంగాధర్, ఐడీసీఎంఎస్ చైర్మన్ తారాచంద్ నాయక్, నిజామాబాద్ ఆర్డీఓ రాజేంద్ర కుమార్, నిజామాబాద్ మార్కెట్ కమిటీ చైర్మన్ ముప్ప గంగారెడ్డి, మాజీ చైర్మన్ నగేష్ రెడ్డి, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంతిరెడ్డి రాజిరెడ్డి, ఇందల్వాయి మండల్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ చింతల కిషన్ తదితరులు కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు






# మూడేళ్లలో రూ.40,000 కోట్లు

**ఐపీఓకు అనుబంధ సంస్థలు:ఎంఈఐఎల్ ఎండీ పీవీ కృష్ణారెడ్డి**



హైదరాబాద్: మౌలిక సదుపాయాల రంగంలోని మేఘా ఇంజినీరింగ్ అండ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్స్ లిమిటెడ్ (ఎంఈఐఎల్) గ్రూపు, రాబోయే మూడేళ్లలో రూ.30,000- 40,000 కోట్ల మూలధన పెట్టుబడులు పెట్టేందుకు సిద్ధమవుతోంది. ఈ పెట్టుబడులతో రాబోయే అయిదేళ్లలో గ్రూపు వార్షికాదాయాన్ని రూ.2 లక్షల కోట్లకు చేర్చడమే లక్ష్యంగా ప్రణాళికలు వేస్తున్నట్లు సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ పీవీ కృష్ణారెడ్డి తెలిపారు. వ్యాపార విస్తరణతో పాటు, ప్రతి రెండేళ్లకోసారి తమ అనుబంధ సంస్థలను పబ్లిక్ ఇష్యూ (ఐపీఓ)కు తీసుకురావాలని భావిస్తున్నట్లు వెల్లడించారు. తొలుత ఈవీ ట్రాన్స్ ప్రైవేట్ లిమిటెడ్‌ను, ఆ తర్వాత రక్షణ విభాగం, గ్యాస్ పంపిణీ సంస్థలను స్టాక్‌మార్కెట్లో నమోదు చేస్తామన్నారు. హైదరాబాద్ సహా దేశంలోని పలు నగరాల్లో విద్యుత్ బస్సులను ఈవీ ట్రాన్స్ నడుపుతోంది. గత ఆర్థిక సంవత్సరంలో గ్రూపు మొత్తం ఆదాయం రూ.60,000 కోట్ల వరకు ఉందని, ఈ ఆర్థికంలో రూ.80,000 కోట్ల ఆదాయాన్ని ఆశిస్తున్నామని కృష్ణారెడ్డి పేర్కొన్నారు. గ్రూప్ సంస్థ ఒలెక్ట్రా గ్రీన్‌టెక్‌కు ఏడాదికి 10,000 విద్యుత్ బస్సుల తయారీ సామర్థ్యం కలిగిన ప్లాంట్ తెలంగాణలో ఉందన్నారు.

## చైనాతో పోలిస్తే భారత్‌లో కంపెనీలకు ప్రభుత్వ మద్దతు తక్కువే

**ఓఈసీడీ నివేదిక**

దిల్లీ: 2005-2024 మధ్య కాలంలో భారతీయ సంస్థలు తమ చైనా ప్రత్యర్థి కంపెనీల కంటే గణనీయంగా తక్కువ ప్రభుత్వ మద్దతును పొందాయని ఓఈసీడీ (ఆర్గనైజేషన్ ఫర్ ఎకనామిక్ కో-ఆపరేషన్ అండ్ డెవలప్‌మెంట్) నివేదిక వెల్లడించింది. సంస్థలు వాస్తవంగా ఏమి పొందుతున్నాయో (ప్రభుత్వాలు వెల్లడించేది కాదు) ఓఈసీడీ మ్యాజిక్ డేటాబేస్ ఆఫ్ ఇండస్ట్రియల్ సబ్సిడీస్ కొలుస్తుంటుంది. ఇది 2005-24 మధ్య కాలంలో 15 కీలక రంగాల్లో ప్రపంచంలోని 525 అతి పెద్ద తయారీదార్లను పరిగణనలోకి తీసుకుని నివేదిక రూపొందించింది. ఈ కొలత మూడు సాధనాల ద్వారా జరుగుతుంది. అందులో గ్రాంట్లు, ఆదాయపు పన్ను రాయితీలు, మార్కెట్ విలువ కంటే తక్కువ వడ్డీకి రుణాలు ఉన్నాయి. 2005-24 మధ్య కాలంలో చైనా సంస్థలు ఓఈసీడీ ఆధారిత సంస్థల కంటే సగటున 3-8 రెట్లు ఎక్కువగా ప్రభుత్వ మద్దతు పొందాయి. బ్రెజిల్, భారత్, ఇండోనేషియా వంటి ఓఈసీడీ యేతర ఆర్థిక వ్యవస్థల్లోని సంస్థలు పొందిన మద్దతు కంటే ఈ సబ్సిడీలు ఎక్కువగా ఉన్నాయి.

# మూడో రోజూ మెరిశాయ్

- ఐటీ షేర్లలో కొనుగోళ్ల అండ
- ఎఫ్ఐఐ కొనుగోళ్లు.. రూ.1355.33 కోట్లు
- డీఐఐ అమ్మకాలు.. రూ.1953.89 కోట్లు




**న్యూఢిల్లీ:** వరుసగా మూడో రోజూ మన స్టాక్ మార్కెట్లు లాభాల్లో ముగిశాయి. ఐటీ షేర్లలో కొనుగోళ్లు ఇందుకు దోహదం చేశాయి. అమెరికా ఉద్యోగ గణాంకాలు అంచనాల కంటే తక్కువగా నమోదైనందున, సమీపకాలంలో ఆ దేశ కేంద్ర బ్యాంక్ వడ్డీ రేట్లు పెంచకపోవచ్చనే అంచనాలు.. మన మార్కెట్ సెంటిమెంట్ బలపడటానికి దోహదం చేశాయి. డాలరుతో పోలిస్తే రూపాయి మారకపు విలువ 17 పైసలు పెరిగి 95.18 వద్ద ముగిసింది. బ్యారెల్ బ్రెంట్ ముడి చమురు ధర 0.14% పెరిగి 71.94 డాలర్ల వద్ద ట్రేడవుతోంది. ఆసియా మార్కెట్లన్నీ లాభాల్లో ముగియగా.. ఐరోపా మార్కెట్లు సానుకూల ధోరణిలోనే ఆరంభమయ్యాయి. బీఎస్ఈలోని నమోదిత కంపెనీల మార్కెట్ విలువ రూ.39,000 కోట్లు పెరిగి రూ.480.19 లక్షల కోట్ల (5.04 లక్షల కోట్ల డాలర్ల)కు చేరింది. ఉదయం బీఎస్ఈ సెన్సెక్స్ 78,152.34 పాయింట్ల వద్ద లాభాల్లో ఆరంభమైంది. ఆ తర్వాత ఒడుదొడుకుల మధ్య సూచీ కదలాడింది. మధ్యాహ్నం తర్వాత లాభాలు తగ్గుతూ వచ్చినా, చివరకు 261.79 పాయింట్ల లాభంతో 77,763.91 పాయింట్ల వద్ద ముగిసింది. నిఫ్టీ 95.15 పాయింట్లు పెరిగి 24,270.85 పాయింట్ల వద్ద స్థిరపడింది. ఇంట్రాడేలో 24,252.35 పాయింట్ల వద్ద కనిష్ఠాన్ని; 24,378.15 పాయింట్ల వద్ద గరిష్ఠాన్ని నమోదుచేసింది. వారం మొత్తం మీద సెన్సెక్స్ 663 పాయింట్లు, నిఫ్టీ 215 పాయింట్లు పెరిగాయి. సెన్సెక్స్ 30 కంపెనీల షేర్లలో 12 మినహా మిగతావి లాభాల్లో ముగిశాయి. హెచ్‌సీఎల్ టెక్ 5.79%, బజాజ్



ఫిన్‌సర్వ్ 2.13%, టెక్ మహీంద్రా 1.81%, భారతీ ఎయిర్‌టెల్ 1.81%, సన్ ఫార్మా 1.77%, అల్ట్రాటెక్ సిమెంట్ 1.62% పెరిగాయి. యాక్సిస్ బ్యాంక్ 1.56%, ఎస్‌బీఐ 1.13%, మహీంద్రా అండ్ మహీంద్రా 1.11%, ఎల్‌అండ్‌టీ 0.83% నష్టపోయాయి. బీఎస్ఈ రంగాల సూచీల్లో స్థిరాస్తి, ఐటీ, ఆరోగ్య సంరక్షణ, కమొడిటీస్, లోహ, టెలికాం రాణించగా... విద్యుత్, భారీ యంత్రపరికరాలు, ఇండస్ట్రియల్స్, వాహన డీలాపడ్డాయి. బీఎస్ఈలో 2,257 కంపెనీల షేర్లు లాభాల్లో; 1,986 కంపెనీల షేర్లు నష్టాల్లో ముగిశాయి. 198 కంపెనీల షేర్ల ధరలో మార్పు లేదు.

**విదేశీ మారకపు నిల్వలు తగ్గాయ్**

మన విదేశీ మారకపు నిల్వలు జూన్ 26తో ముగిసిన వారంలో 5.654 బిలియన్ డాలర్లు తగ్గి 666.933 బిలియన్ డాలర్లకు పరిమితమయ్యాయని రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్‌బీఐ) తెలిపింది. విదేశీ మారకపు నిల్వల్లో కీలకమైన విదేశీ కరెన్సీ ఆస్తులు 150 మిలియన్ డాలర్లు తగ్గి 541.067 బిలియన్ డాలర్లుగా నమోదయ్యాయి. పసిడి నిల్వల విలువ 5.394 బిలియన్ డాలర్లు తగ్గి 102.536 బిలియన్ డాలర్లకు దిగివచ్చింది.

## టాప్‌లోకి టాటా మోటార్స్

**జూన్‌లో అత్యధికంగా అమ్ముడైన కార్లు ఇవే!**

**న్యూఢిల్లీ:** ప్రముఖ ఆటో మొబైల్ కంపెనీ టాటా మోటార్స్ ప్యాసింజర్ వెహికల్స్‌లో తన సత్తా చాటింది దేశవ్యాప్తంగా జూన్‌లో అత్యధికంగా అమ్ముడైన కార్ల జాబితాలో మొదటి, రెండు స్థానాలను దక్కించుకుంది. టాప్ -10లో వరుసగా టాటా పంచ్, నెక్సాన్ ముందు వరుసలో నిలిచాయి. ఆ తర్వాత మారుతీ సుజుకీకి చెందిన ఆరు మోడళ్లు టాప్‌లో ఉన్నాయి. దీంతో అత్యధిక మోడళ్లు విక్రయించిన కంపెనీగా మారుతీ సుజుకీ నిలిచింది. హ్యుందాయ్‌కి చెందిన క్రెటా ఈ




జాబితాలో చోటు సాధించకపోవడం గమనార్హం. టాటా కంపెనీ దేశీయంగా మొత్తం 63,083 యూనిట్లను విక్రయించింది. దీంతో గతేడాది ఇదేకాలంతో పోలిస్తే 69% వృద్ధిని నమోదు చేయడం విశేషం. ఇందులో రికార్డు స్థాయిలో 14,800 విద్యుత్ కార్లు ఉన్నాయి. 21,006 యూనిట్ల విక్రయాలతో టాటా పంచ్ తొలి స్థానాన్ని ఆక్రమించింది. మూడో స్థానంలో నిలిచిన మారుతీ సుజుకీ డిజైర్.. దేశంలోనే అత్యధికంగా అమ్ముడవుతున్న సెడాన్ కారుగా నిలిచింది.


టాప్ -10 కార్లు ఇవే.. (యూనిట్లలో)

1. టాటా పంచ్ - 21,006
2. టాటా నెక్సాన్- 18,335
3. మారుతీ సుజుకీ డిజైర్- 17,899
4. మారుతీ సుజుకీ వ్యాగన్ ఆర్ - 16,952
5. మారుతీ సుజుకీ ఎర్టిగా- 16,111
6. మారుతీ సుజుకీ స్విఫ్ట్- 15,215
7. మహీంద్రా స్కార్పియో- 14,097
8. మారుతీ సుజుకీ ఫ్రాంక్స్- 13,135
9. మారుతీ సుజుకీ బాలెనో - 12,488
10. హ్యుందాయ్ వెన్యూ- 10,776

## ల్యాండింగ్ వేళ కుప్పకూలిన ప్రైవేట్ జెట్

డొమినికన్ రిపబ్లిక్‌లోని లా రొమానా అంతర్జాతీయ విమానాశ్రయంలో ప్రమాదం చోటుచేసుకుంది. అత్యవసర ల్యాండింగ్ చేయడానికి ప్రయత్నిస్తున్న ఓ ప్రైవేట్ జెట్ కూలిపోయింది. ప్రమాదం జరిగిన వెంటనే అత్యవసర సహాయక బృందాలు సంఘటనా స్థలానికి చేరుకొని చర్యలు చేపట్టాయి. ఈ ప్రమాదంలో పైలట్, కో-పైలట్ మరణించినట్లు అధికారులు ధ్రువీకరించారు. అయితే వారు విమానాన్ని అత్యవసరంగా ల్యాండ్ చేయడానికి గల కారణాలు ఇంకా తెలియరాలేదు. ఈ ఘటనపై ఫెడరల్ ఏవియేషన్ అడ్మినిస్ట్రేషన్, నేషనల్ ట్రాన్స్‌పోర్టేషన్ సేఫ్టీ బోర్డు దర్యాప్తు చేస్తుందని అధికారులు వెల్లడించారు. విమానం కూలడానికి ముందు ఏం జరిగిందన్న విషయాన్ని తెలుసుకోవడానికి ఫ్లైట్ డేటాను సమీక్షిస్తున్నారు. ఆ ప్రైవేట్ జెట్ ఎవరిది.. ఎక్కడికి వెళ్తుందనే విషయంపై ఇంకా సమాచారం అందలేదని.. దర్యాప్తు కొనసాగుతోందని వెల్లడించారు.






# ఇన్నాళ్లూ ఎలా భద్రపరిచారు..!

టెహ్రాన్: ఇరాన్ దివంగత సుప్రీం నేత ఆయతొల్లా అలీ ఖమేనీ అంత్యక్రియలు దాదాపు నాలుగు నెలలు ఆలస్యమయ్యాయి. ఇస్లామిక్ సంప్రదాయం ప్రకారం.. ఇది అసాధారణం. అయితే ఖమేనీ చనిపోయిన తర్వాత ఇరాన్‌పై ఇజ్రాయెల్, అమెరికాలు తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డాయి. యుద్ధం కొనసాగుతున్న సమయంలో ఖమేనీ మృతదేహాన్ని తాత్కాలికంగా ఖననం చేశారన్న వదంతులు కూడా వ్యాపించాయి. ఇరాన్ అధికారులు మాత్రం దేశంలో నెలకొన్న గందరగోళ పరిస్థితులు, యుద్ధం తీవ్రస్థాయిలో కొనసాగడంతోనే మార్చిలో జరగాల్సిన అంత్యక్రియలు ఇప్పుడు జరుగుతున్నాయని చెబుతున్నారు. ఇస్లాం ఆచారాల ప్రకారమే సుప్రీం నేత పార్థివ దేహాన్ని భద్రపరిచామని పేర్కొంటున్నారు. భౌతికకాయానికి రసాయనాల పూయడం ఇస్లాం సంప్రదాయాల ప్రకారం నిషిద్ధం. దీంతో ఎలాంటి రసాయనాలు పూయకుండానే కోల్డ్ స్టోరేజీలోనే మృతదేహాన్ని ఈ నాలుగు నెలల పాటు ఉంచినట్లు తెలుస్తోంది. ఇందుకు



ఇస్లాం మతాచార్యుల అనుమతి కూడా తీసుకున్నామని ఇరాన్ వర్గాలు చెబుతున్నాయి.

**7 రోజులు.. 5 నగరాల్లో... ఖమేనీ అంత్యక్రియల కార్యక్రమం**

ఇరాన్ దివంగత సుప్రీం నేత ఆయతొల్లా అలీ ఖమేనీ అంత్యక్రియల కార్యక్రమాలు శుక్రవారం ప్రారంభమయ్యాయి. ఆయన భౌతికకాయాన్ని రాజధాని టెహ్రాన్‌లోని గ్రాండ్ మొసల్లా మసీదులో ఉంచారు. దేశ విదేశీ ప్రతినిధులు, అధికారులు ఆయన భౌతిక కాయానికి శ్రద్ధాంజలి ఘటించారు. భారత్ తరఫున బిహార్ గవర్నర్, సయ్యద్ అతా హస్నైన్, విదేశాంగ శాఖ సహాయ మంత్రి పబిత్ర మార్గెరిటా నివాళు లర్పించారు. ఖమేనీ శవపేటిక పక్కన ఆయనతో పాటు చనిపోయిన కుటుంబసభ్యుల భౌతిక కాయాలనూ ఉంచారు. ఫిబ్రవరి 28న అమెరికా ఇజ్రాయెల్ నిర్వహించిన సంయుక్తదాడుల్లో 86 ఏళ్ల ఖమేనీతో పాటు ఆయన బంధువులు ప్రాణాలు కోల్పోయిన సంగతి తెలిసిందే. ఇరాన్‌తో పాటు ఇరాక్‌లోని ఐదు నగరాల్లో ఏడు రోజులు పాటు ఈ అంత్యక్రియలు జరగనున్నాయి. ఖమేనీ పార్థివ దేహాన్ని ఆయన సొంత పట్టణం ఇరాన్‌లోని మషహద్‌లో ఈనెల 9న ఖననం చేయనున్నారు.

## 17 నెలల కనిష్ఠానికి సేవల రంగ వృద్ధి

జూన్‌లో దేశీయ సేవల రంగ వృద్ధి 17 నెలల కనిష్ఠమైన 57.4 పాయింట్లుగా నమోదైంది. సవాళ్లతో కూడిన పరిస్థితులకు తోడు, కొన్ని రకాల సేవలపై క్లయింట్లకు ఆసక్తి తగ్గడం ఇందుకు కారణమని ఓ నెలవారీ నివేదిక తెలిపింది. నియామకాలు, వ్యాపార విశ్వాసంపై ఈ పరిణామాలు ప్రభావం చూపాయని వెల్లడించింది. హెచ్‌ఎస్‌బీసీ ఇండియా సేవల వ్యాపార కార్యకలాపాల పీఎంఐ ప్రభావం చూపాయని వెల్లడించింది. హెచ్‌ఎస్‌బీసీ ఇండియా సేవల వ్యాపార కార్యకలాపాల పీఎంఐసూచీ జూన్‌లో 57.4 పాయింట్లకు తగ్గింది. ఇది 17 నెలల కనిష్ఠస్థాయి. ఈ ఏడాది మేలో ఇది 59.8 పాయింట్లుగా ఉంది. పీఎంఐ సూచీ 50 పాయింట్ల ఎగువన ఉంటే వృద్ధి ఉన్నట్లే. అయితే అంతకుముందు నెలలతో పోలిస్తే, జూన్‌లో తక్కువగా ఉండటం వల్ల వృద్ధి నెమ్మదించినట్లు లెక్క. కొత్త ఆర్డర్లలో వృద్ధి కూడా రెండున్నరేళ్ల కనిష్ఠంగా నమోదైనట్లు నివేదిక తెలిపింది. అయితే ఎగుమతుల పరంగా 3 నెలల్లోనే బలమైన వృద్ధి నమోదు చేయడం కాస్త ఊరటనిచ్చే విషయమని నివేదిక తెలిపింది.

## క్లెయిమ్‌ల పరిష్కారం ఆలస్యం

- రెండువారాల పాటు సమస్యలు:ఈపీఎఫ్‌వో
- అందుబాటులోకి వచ్చిన మెంబర్, ఎంప్లాయర్ పోర్టల్ సేవలు

**హైదరాబాద్:** పీఎఫ్ పాక్షిక ఉపసంహరణ వంటి క్లెయిమ్‌ల పరిష్కారం ఆలస్యం కానుంది. సాఫ్ట్‌వేర్ అప్‌గ్రేడ్‌లో భాగంగా సేవలకు సాధారణం కన్నా ఎక్కువ సమయం పట్టే అవకాశాలున్నట్లు ఈపీఎఫ్‌వో వెల్లడించింది. నూతన సాఫ్ట్‌వేర్ సాధారణ స్థితికి చేరుకునే వరకు... కనీసం రెండు వారాల పాటు క్లెయిమ్‌ల పరిష్కారం నిర్ణీత గడువు కన్నా ఆలస్యమవుతుందని వివరించింది. ఈ మేరకు చందాదారులు సహకరించాలని కోరింది. సాఫ్ట్‌వేర్ ఉన్నతీకరణ, మెరుగైన ఆటోమేషన్, కనీస నిల్వ, ఇతర ప్రయోజనాల కోసం జూన్ 26 నుంచి ఈపీఎఫ్‌వో సర్వర్లను నిలిపివేసింది. జులై 1 నుంచి కొత్త పోర్టల్‌లు అందుబాటులోకి వస్తాయని ప్రకటించినా, సాంకేతిక కారణాలతో ఆలస్యమైంది. శుక్రవారం నుంచి ఈపీఎఫ్, ఈపీఎస్-2026 పథకాలకు అనుగుణంగా ఆధునికీకరించిన మెంబర్, ఎంప్లాయర్ పోర్టల్ సేవలను అందుబాటులోకి తీసుకువచ్చింది. పాస్‌బుక్ సేవల సాఫ్ట్‌వేర్ ఉన్నతీకరణ ఇంకా కొనసాగుతోందని, తాత్కాలికంగా అంతరాయం ఉంటుందని ఈపీఎఫ్‌వో తెలిపింది. రద్దీ సమయాల్లో తరచూ వెబ్‌సైట్ ఓపెన్ చేయవద్దని ఖాతాదారులను కోరింది. మెంబర్ పోర్టల్‌లో కొత్తగా సర్వీసు హిస్టరీ వచ్చింది. అంటే ఇప్పటివరకు ఎన్ని సంస్థల్లో పనిచేశారో తెలుసుకోవచ్చు. ఏ సంస్థలో సభ్యత్వం కొనసాగుతుందో తెలుసుకోవచ్చు. పూర్తి, పాక్షిక ఉపసంహరణ, పింఛను క్లెయిమ్‌ల స్థితిని ట్రాక్ చేయవచ్చు. గతంలో పనిచేసిన సంస్థల నుంచి పొందిన స్కీమ్ సర్టిఫికెట్‌ను ఆన్‌లైన్లోనే సరెండర్ చేయవచ్చు. పాత సాఫ్ట్‌వేర్, కొత్త సాఫ్ట్‌వేర్‌తో కూడిన పోర్టల్‌లో నమోదైన క్లెయిమ్‌లను ట్రాక్ చేసుకోవచ్చు. క్లెయిమ్‌కు దరఖాస్తు చేశాక... వద్దనుకుంటే వెంటనే నిలిపివేయవచ్చు. సభ్యుల యూఏఎన్ కార్డు పొందుపరిచింది. గతంలో ఫొటో లేదు.. ఇప్పుడు సభ్యుడి ఫొటోతో కార్డును పొందవచ్చు.

## ఇరిగేషన్‌ను భ్రష్టుపట్టించింది బీఆరెస్సే..

- ప్రాజెక్టులపై వారు అసత్య ప్రచారాలు మానుకోవాలి
- వచ్చే వేసవి నాటికి నెల్లికల్ లిఫ్ట్ పనులు పూర్తి : మంత్రి ఉత్తమ్



తిరుమలగిరి (సాగర్) జూలై 04,(జనంసాక్షి): వచ్చే వేసవి నాటికి నెల్లికల్ లిఫ్ట్ పనులు పూర్తి చేసి రైతులకు సాగునీరు అందిస్తామని రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ అన్నారు. శనివారం ఆయన నాగార్జునసాగర్ వద్ద నిర్మిస్తున్న నెల్లికల్ లిఫ్ట్ పనులను స్థానిక శాసనసభ్యు డు కుందూరు జయవీర్ రెడ్డితో కలిసి క్షేత్రస్థాయిలో పరిశీలించారు .ఈ సందర్భంగా ఆయన అధికారులతో మాట్లాడుతూ పనులను వేగవంతంగా చేసి వచ్చే వేసవి నాటికి రైతులకు నీరు అందించే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు . ప్రాజెక్టుల విషయంలో తమ ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తుందన్నారు. గత బీ ఆర్ఎస్ ప్రభుత్వం ప్రాజెక్టుల పేరుతో వేల కోట్ల రూపాయల ప్రజల దనాన్ని దుర్వినియోగం చేసిందన్నారు. వారి హయాంలో నిర్మించిన కాళేశ్వరం ప్రాజెక్టు లో అనేక అవకతవకలు జరిగి మేడిగడ్డ వద్ద ప్రాజెక్టులో ప్రాజెక్టు పిల్లర్లు కృంగిపోయాయని ప్రజాధనం దుర్వినియోగమై నదని అన్నారు. దానిని కప్పి పుచ్చుకోవడం కోసం తమ ప్రభుత్వంపై అసత్య ప్రచారాలు చేస్తూ ప్రజలను తప్పుదోవ పట్టిస్తుందని ఆరోపించారు. నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీ నిబంధనలకు లోబడి నెలికల్ లిఫ్ట్ పనులు కొనసాగుతాయని,ఎట్టి పరిస్థితులలో రైతులకు మేలు జరిగే విధంగా పనులను వేగవంతంగా పూర్తి చేసి వారి పంట పొలాలకు నీరు అందించేందుకు చిత్తశుద్ధితో పనిచేస్తున్నామని ఆయన అన్నారు శాసనసభ్యుడు బత్తుల లక్ష్మారెడ్డి ,ఎమ్మెల్సీ ధరావత్ శంకర్ నాయక్, నీటిపారుదల శాఖ అధికారులు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు జటావతు లాలు నాయక్, రైతులు పాల్గొన్నారు.

## పార్టీ పేరు మార్చుకోండి

కొత్త పేర్లతో దరఖాస్తును సవరించాలని ఈసీ సూచించింది. ఈసీ లేఖపై కవిత స్పందించారు. తమకు అధికారికంగా ఈసీ నుంచి వచ్చిన రెండు అభ్యంతరాలకు సమాధానం ఇచ్చామని తెలిపారు. అయితే కొత్త పేర్లు ఇచ్చేది లేదని.. న్యాయపోరాటానికే సిద్ధమని కవిత స్పష్టం చేశారు. తెలంగాణ రాజకీయాల్లో సరికొత్త సంచలనంగా మారిన కల్వకుంట్ల కవిత నూతన రాజకీయ పార్టీ 'తెలంగాణ రక్షణ సేన' సంక్షిప్త నామంపై కేంద్ర ఎన్నికల సంఘంపంపిన లేఖ రాష్ట్ర రాజకీయాల్లో పెను దుమారం రేపుతోంది. పార్టీ పేరు మార్చుకోవాలంటూ ఈసీ పంపిన నోటీసులపై పార్టీ అధినేత్రి కల్వకుంట్ల కవిత అత్యంత ఘాటుగా స్పందించారు. కేంద్ర ఎన్నికల సంఘం లేఖ తమకు అందిందని, వారు లేవనెత్తిన రెండు ప్రధాన అభ్యంతరాలకు తాము ఇప్పటికే పూర్తిస్థాయిలో చట్టపరమైన సమాధానాలు ఇచ్చామని ఆమె స్పష్టం చేశారు. తమ పార్టీ సంక్షిప్త నామం ఎప్పటికీ 'టిఆర్ఎస్ మాత్రమేనని ఆమె తేల్చి చెప్పారు. కేంద్ర ఎన్నికల సంఘం సూచించినట్లుగా తాము కొత్త పేర్లు గానీ, ప్రత్యామ్నాయ సంక్షిప్త నామాలు గానీ ఇచ్చే ప్రసక్తే లేదని కవిత మీడియా ముఖంగా కుండబద్దలు కొట్టారు. ప్రజా క్షేత్రంలో ఇప్పటికే 'టిఆర్ఎస్ పేరుతో తాము దూసుకుపోతున్నామని, ఈ తరుణంలో వెనక్కితగ్గే ఆలోచన లేదని స్పష్టం చేశారు. ఒకవేళ ఈసీ తమ వివరణను పరిగణనలోకి తీసుకోకుండా ఏకపక్షంగా వ్యవహరిస్తే, దీనిపై అత్యున్నత న్యాయస్థానాన్ని ఆశ్రయించి న్యాయపోరాటం చేయడానికి కూడా తాము సిద్ధంగా ఉన్నామని ఆమె స్పష్టం చేశారు. పిలుపునిచ్చారు. భారత్ రాష్ట్ర సమితి నుంచి బయటకు వచ్చిన తర్వాత కవిత అత్యంత ప్రతిష్టాత్మకంగా ఈ కొత్త పార్టీని స్థాపించి, తెలంగాణ సెంటిమెంట్‌ను మళ్లీ రాజేసేలా 'టిఆర్ఎస్ ' అనే సంక్షిప్త నామాన్ని ఎంచుకున్నారు. గతంలో తన తండ్రి కేసీఆర్ నేతృత్వంలో కొనసాగిన పాత పేరును గుర్తుచేసేలా ఉండటంతో ఈ పేరు ప్రజల్లోకి వేగంగా దూసుకెళ్లింది. అయితే, టెక్నికల్ మరియు లీగల్ అభ్యంతరాల నేపథ్యంలో ఈసీ నుంచి 15 రోజుల గడువుతో నోటీసులు రావడం, దానికి కవిత ధీటుగా బదులివ్వడం పొలిటికల్ సర్కిల్స్‌లో హాట్ టాపిక్‌గా మారింది.


## ఇరాన్ దౌత్య బృందం హత్యకు ఇజ్రాయెల్ కుట్ర అవాస్తవం

అరాగ్చీ, పార్లమెంట్ స్పీకర్ మహ్మద్ ఘాలిబఫ్ లక్ష్యంగా ఇజ్రాయెల్ దాడి చేసే అవకాశం ఉందని అమెరికా అధికారులు భావిస్తున్నట్లు అగ్రరాజ్య మీడియా కథనాలు పేర్కొన్నాయి. దాడుల నేపథ్యంలో ఇరాన్‌ను అప్రమత్తం చేయాలని గల్ఫ్ దేశాలను అమెరికా కోరినట్లు వార్తలొచ్చాయి. ఇరాన్ అధికారులపై హత్యాయత్నం జరిగితే శాంతి చర్చలు పూర్తిగా నిలిచిపోయి, ఇరు దేశాల మధ్య మళ్లీ ఉద్రిక్తతలు చెలరేగే ప్రమాదం ఉందని అమెరికా అధికారులు భావించినట్లు ఆ కథనాలు వెల్లడించాయి. ఇది కాస్తా చర్చనీయాంశంగా మారడంతో ఇజ్రాయెల్ స్పందించింది. ఇదిలా ఉండగా.. అమెరికా-ఇరాన్ ప్రతినిధులు ఇటీవల దోహాలో రెండు రోజుల పాటు పరోక్ష చర్చలు జరిపారు. హర్మూజ్ జలసంధిలో సముద్ర రవాణా భద్రత, ఫ్రీజ్ చేసిన ఇరాన్ ఆస్తుల విడుదల వంటి అంశాలపై ప్రధానంగా చర్చించినట్లు సమాచారం. ఇక తదుపరి విడత చర్చలు ఇరాన్ మాజీ సుప్రీం లీడర్ ఖమేనీ అంత్యక్రియలు పూర్తయిన తర్వాత నిర్వహించనున్నట్లు ఖతార్ విదేశాంగ శాఖ వెల్లడించింది. దోహాలో చర్చలు సానుకూలంగా జరిగాయని, యుద్ధ విరమణ ఒప్పందం అమలుకు సంబంధించిన అంశాల్లో కొంత పురోగతి వచ్చిందని ఖతార్ పేర్కొంది.

# ఒకే రక్త నమూనాతో క్యాన్సర్ గుర్తింపు

**అపోలో క్యాన్సర్ సెంటర్‌తో జైడస్ జట్టు**

హైదరాబాద్: క్యాన్సర్ మహమ్మారిని ప్రాథమిక దశలోనే గుర్తించడం ద్వారా రోగుల ప్రాణాలు కాపాడేందుకు దేశీయ వైద్య రంగంలో సరికొత్త సాంకేతికత అందుబాటులోకి వస్తోంది. అపోలో క్యాన్సర్ సెంటర్ (ఏసీసీ), జైడస్ లైఫ్‌సైన్సెస్ మధ్య ఇందుకోసం ఒక కీలక ఒప్పందం కుదిరింది. అమెరికా ఆంకాలజీ కంపెనీ గార్డెంట్ హెల్త్ అభివృద్ధి చేసిన అత్యాధునిక 'షీల్డ్ మల్టీ-క్యాన్సర్ డిటెక్షన్ (ఎమ్‌సీడీ) రక్త పరీక్షను వీరు మనదేశంలో ప్రవేశపెట్టారు. ఈ అత్యాధునిక పరీక్షను దేశీయంగా అందుబాటులోకి తెచ్చిన సంస్థగా అపోలో నిలిచింది. మానవ శరీరంలోని మిథైలేషన్ ప్రక్రియ ఆధారంగా ఇది పనిచేస్తుంది. 45 ఏళ్లు




- అంతకంటే ఎక్కువ వయస్సుండి, సాధారణ క్యాన్సర్ ముప్పు ఉన్న వ్యక్తుల్లో రొమ్ము, ఊపిరితిత్తులు, కాలేయం, పెద్దపేగు, ప్రొస్టేట్, అన్నాశయం, ఆహారవాహిక, అండాశయం, పాంక్రియాటిక్, మూత్రాశయం వంటి వివిధ రకాల క్యాన్సర్లను గుర్తించేందుకు ఈ పరీక్ష ఉపయోగపడుతుంది. వ్యాధుల ముందస్తు గుర్తింపు, నివారణ చర్యలపైనే ఆరోగ్య సంరక్షణ ఆధారపడి ఉంటుందని, తక్కువ క్యాన్సర్ స్క్రీనింగ్ రేట్లు ఉన్న మన దేశంలో ఈ అత్యాధునిక పరీక్ష ద్వారా ప్రజల్లో 'ప్రాణాంతక వ్యాధి' నివారణపై అవగాహన పెరుగుతుందని అపోలో హాస్పిటల్స్ ఎగ్జిక్యూటివ్ వైస్ ఛైర్‌పర్సన్ డాక్టర్ ప్రీతా రెడ్డి అన్నారు. కొన్ని రకాల క్యాన్సర్లను గుర్తించడంలో, ఈ పరీక్ష అత్యంత కచ్చితత్వంతో పనిచేస్తుందని అపోలో హాస్పిటల్స్ ఆంకాలజీ క్లినికల్ హెడ్, సీఈఓ డాక్టర్ హరిత్ కె.చతుర్వేది తెలిపారు. నిపుణులైన వైద్యుల పర్యవేక్షణలో ఈ పరీక్ష ఎంతో ఉపయోగకరంగా ఉంటుందన్నారు. అపోలో, గార్డెంట్ హెల్త్‌లతో భాగస్వామ్యం ద్వారా రోగులకు వినూత్న స్క్రీనింగ్ సాంకేతికత అందిస్తున్నట్లు జైడస్ లైఫ్‌సైన్సెస్ ఎండీ డాక్టర్ శార్విల్ పటేల్ అన్నారు. కేవలం ఒక్క రక్త నమూనాతో క్యాన్సర్ సంకేతాలను గుర్తించే ఈ పరీక్ష భారత్‌లో ఎంతో కీలకం కాబోతుందని గార్డెంట్ హెల్త్ ఏఎమ్ఈఏ సీఈఓ సిమ్రన్‌జిత్ సింగ్ తెలిపారు.

# విద్యా ప్రమాణాల పెంపునకు ప్రత్యేక కార్యాచరణ అమలు

- జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష
- ఎంపిక చేసిన ప్రాథమిక పాఠశాలల్లో అభ్యాస ఫలితాల మెరుగుదలపై ప్రత్యేక దృష్టి



**పెద్దపల్లి,జూలై 04(జనంసాక్షి) :** జిల్లాలో ఈ విద్యా సంవత్సరంలో కూడా విద్యా ప్రమాణాల పెంపునకు పటిష్టమైన కార్యాచరణను అమలు చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష ఆదేశించారు.శనివారం నిర్వహించిన ప్రాథమిక ఉపాధ్యాయుల డీఆర్పీ బృందం సమీక్ష సమావేశంలో, గత సంవత్సరం మాదిరిగానే ఈ విద్యా సంవత్సరంలో కూడా ప్రాథమిక స్థాయి విద్యార్థుల తరగతి వారీ అభ్యాస సామర్థ్యాలను పెంపొందించేందుకు రూపొందించిన వార్షిక విద్యా ప్రణాళిక అమలుపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష మాట్లాడుతూ ప్రతి నెల స్కూల్ కాంప్లెక్స్ సమావేశాలను ప్రణాళికాబద్ధంగా నిర్వహించాలని, పాఠశాల స్థాయి సమీక్షలను క్రమం తప్పకుండా చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ప్రతి పాఠశాలలో లిలిఎఫ్ఎల్ఎన్ (ఫౌండేటినల్ లిటెసి ఒ న్యూమరసి)లిలి కార్యక్రమం సమర్ధవంతంగా అమలయ్యేలా నిరంతరం పర్యవేక్షించాలని సూచించారు.ప్రతి స్కూల్ కాంప్లెక్స్ పరిధిలో విద్యార్థుల నమోదు అధికంగా ఉన్న ఐదు ప్రాథమిక పాఠశాలలను ఎంపిక చేసి, వాటిపై ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు.ఆయా పాఠశాలల్లో విద్యార్థుల అభ్యాస సామర్థ్యాలను ప్రతి నెల సమీక్షిస్తూ, అవసరమైన మెరుగుదల చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారు.ఎంపిక చేసిన పాఠశాలల ప్రధానోపాధ్యాయులతో త్వరలో ప్రత్యేక సమావేశం నిర్వహించి, విద్యా ప్రమాణాల పెంపు, సమర్ధవంతమైన బోధన, అభ్యాస ఫలితాల మెరుగుదలపై ప్రత్యేక శిక్షణ అందించనున్నట్లు కలెక్టర్ తెలిపారు.జిల్లాలో ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య అందించడమే లక్ష్యంగా రూపొందించిన వార్షిక విద్యా ప్రణాళికను సమర్థవంతంగా అమలు చేసి, ప్రతి విద్యార్థి అభ్యాస సామర్థ్యాలను మెరుగుపరిచే దిశగా అన్ని స్థాయిల అధికారులు సమన్వయంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష ఆదేశించారు.ఈ సమావేశంలో జిల్లా విద్యాధికారి శారద, జిల్లా అకడమిక్ మానిటరింగ్ ఆఫీసర్ (ఏఎంఓ) షేక్, అలోకిట్ పర్యవేక్షకులు, ప్రాథమిక స్థాయి డీఆర్పీ బృందం పాల్గొన్నారు.

# దీప్తి శ్రీనగర్ కాలనీ సమస్యలు త్వరగా పరిష్కరించాలి

- 'వన్ డే వన్ వార్డ్' కార్యక్రమంలో ఎమ్మెల్యే అరికపూడి గాంధీ
- పార్కులు, రోడ్లు, డ్రైనేజీ అభివృద్ధికి ప్రాధాన్యం
- వర్షాకాలం ముందు నాలాలు, డ్రైనేజీ పనులు పూర్తి చేయాలి
- ప్రజలు ఇంకుడు గుంతలు ఏర్పాటు చేసుకోవాలి




**శేరిలింగంపల్లి, జూలై 04(జనంసాక్షి) :** శేరిలింగంపల్లి నియోజకవర్గం మియాపూర్ డివిజన్‌లోని దీప్తి శ్రీనగర్ కాలనీలో నెలకొన్న సమస్యలను సత్వరం పరిష్కరించాలని ఎమ్మెల్యే అరికపూడి గాంధీ అధికారులను కోరారు. శనివారం 'వన్ డే వన్ వార్డ్' కార్యక్రమంలో భాగంగా కాలనీలోని వివిధ సమస్యలు, అభివృద్ధి పనులపై శేరిలింగంపల్లి జోనల్ కమిషనర్ నారాయణ్ అమిత్, సర్కిల్ డిప్యూటీ కమిషనర్‌లతో కలిసి సమీక్షించారు. పార్కులు, ఓపెన్ జిమ్‌లు, బహిరంగ స్థలాల అభివృద్ధి, రోడ్ల అనుసంధానం, పెండింగ్ రోడ్ల పనులు, స్పీడ్ బ్రేకర్ల ఏర్పాటు, భూగర్భ డ్రైనేజీ వ్యవస్థ, స్మార్ట్ వాటర్ డ్రైన్లు, పూడిక తొలగింపు, తాగునీటి సరఫరా, దోమల నియంత్రణ, వీధి దీపాలు, పారిశుద్ధ్యం, ఆక్రమణల తొలగింపు వంటి అంశాలపై కూలంకషంగా చర్చించారు.
ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, దీప్తి శ్రీనగర్ కాలనీవాసులు స్థానిక సమస్యలపై తనను సంప్రదించిన నేపథ్యంలో 'వన్ డే వన్ వార్డ్' కార్యక్రమంలో భాగంగా రెసిడెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు, సీఎంసీ అధికారులతో ప్రత్యక్ష సమావేశం నిర్వహించామన్నారు. కాలనీ సమస్యలను ప్రథమ ప్రాధాన్యతగా తీసుకుని త్వరితగతిన పరిష్కరించాలని జోనల్ కమిషనర్‌ను కోరారు. వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకుని అసంపూర్తిగా మిగిలిన నాలాల విస్తరణ, డ్రైనేజీ పనులు వేగంగా పూర్తి చేయాలని, నీటి ప్రవాహం సాఫీగా సాగేలా చూడాలని సూచించారు. ప్రతి కాలనీలో పార్కుల అభివృద్ధి, సుందరీకరణ చేపట్టి ప్రజలకు ఆహ్లాదకర వాతావరణం కల్పించాలని అధికారులకు తెలిపారు. మియాపూర్ వార్డును అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తామని, శేరిలింగంపల్లి నియోజకవర్గ అభివృద్ధికి తాను ముందుంటానని భరోసా ఇచ్చారు. ప్రతి కాలనీలో ప్రజలు ఇంటి ఆవరణలో ఇంకుడు గుంతలు తప్పనిసరిగా ఏర్పాటు చేసుకుని వర్షపు నీటిని ఆదా చేయాలని, ఇది సామాజిక బాధ్యత అని అరికపూడి గాంధీ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో శేరిలింగంపల్లి జోనల్ వివిధ విభాగాల అధికారులు, నియోజకవర్గ నాయకులు, కార్యకర్తలు, కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

### రూ.8 వేల కోట్ల ఫీజు రీయింబర్స్‌మెంట్

# బకాయిలు వెంటనే విడుదల చేయాలి

- హయ్యర్ ఎడ్యుకేషన్ కౌన్సిల్ వద్ద విద్యార్థుల బైఠాయింపు
- సర్టిఫికెట్లు ఇవ్వకుండా కళాశాలలు విద్యార్థుల భవిష్యత్తుతో చెలగాటం
- డిమాండ్లు నెరవేర్చకపోతే ఉద్యమం ఉద్ధృతం..జీవో నం.9 రద్దు చేయాలి



**ముషీరాబాద్, జూలై 04(జనంసాక్షి) :** రాష్ట్రంలో పెండింగ్‌లో ఉన్న ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని జాతీయ బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు ఆర్. కృష్ణయ్య డిమాండ్ చేశారు. శనివారం రాష్ట్ర బీసీ విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో హయ్యర్ ఎడ్యుకేషన్ కౌన్సిల్ కార్యాలయం ముందు పెద్ద ఎత్తున విద్యార్థులు బైఠాయించారు. రాష్ట్ర బీసీ విద్యార్థి సంఘం కన్వీనర్ పల్లగొర్ల మోదీరాందేవ్ యాదవ్, రాష్ట్ర బీసీ యువజన సంఘం అధ్యక్షుడు జిల్లపల్లి అంజి నాయకత్వంలో జరిగిన ఈ బైఠాయింపు కార్యక్రమంలో హయ్యర్ ఎడ్యుకేషన్ కౌన్సిల్‌కు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఆర్. కృష్ణయ్య మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వం గత మూడేళ్లుగా సుమారు రూ. 8 వేల కోట్ల బకాయిలను చెల్లించకుండా విద్యార్థుల భవిష్యత్తుతో చెలగాటం ఆడుతోందని విమర్శించారు. ప్రభుత్వం ప్రకటించిన రూ. 300 కోట్లు బకాయిలతో పోలిస్తే ఏమాత్రం సరిపోదన్నారు.ఫీజు బకాయిల కారణంగా ఇంజినీరింగ్, ఫార్మసీ, ఎంబీఏ, ఎంసీఏ తదితర కోర్సులు పూర్తి చేసిన విద్యార్థులకు కళాశాలలు సర్టిఫికెట్లు ఇవ్వడం లేదని, దీంతో ఉన్నత విద్య, ఉద్యోగాలు, విదేశీ విద్య, పోటీ పరీక్షలకు దరఖాస్తు చేసుకునే అవకాశాలు కోల్పోతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. అనేక విద్యాసంస్థలు బ్యాంకు అప్పులతో నడుస్తున్నాయని, అధ్యాపకులు, సిబ్బందికి జీతాలు చెల్లించడం కూడా కష్టంగా మారిందన్నారు. బీసీ, ఈబీసీ, ఎస్సీ, ఎస్టీ విద్యార్థుల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని బకాయిలను వెంటనే విడుదల చేయాలని, జీవో నం. 9ను రద్దు చేసి పాత విధానాన్ని కొనసాగించాలని డిమాండ్ చేశారు. డిమాండ్లు నెరవేర్చకపోతే రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమాన్ని మరింత ఉద్ధృతం చేస్తామని నాయకులు హెచ్చరించారు. కార్యక్రమంలో రాజేందర్, అనంతయ్య, గుజ్జ కృష్ణ, సిద్దు యాదవ్, వంశీ యాదవ్, బలరాం, నరేష్ గౌడ్, బాలయ్య, చిల్లర యశ్వంత్, పవన్, నికిత్, యామిని తదితరులు పాల్గొన్నారు.

# లాభార్జనే కాకుండా నిబంధనలు పాటించాలి

**ఫాంహౌస్ యజమానులకు ఫ్యూచర్ సిటీ కమిషనర్ సూచన**

- సేవ్ అతిథి యాప్ ఆవిష్కరణ
- అసాంఘిక కార్యకలాపాలపై కఠిన చర్యలు
- సీసీ కెమెరాలు, నోటీసు బోర్డులు తప్పనిసరి




**మొయినాబాద్, జూలై 04(జనంసాక్షి) :** ఫాంహౌస్ యజమానులు లాభార్జనే కాకుండా ప్రభుత్వ నిబంధనలను తప్పకుండా పాటించాలని ఫ్యూచర్ సిటీ కమిషనర్ తరుణ్ జోషి స్పష్టం చేశారు. ఫాంహౌస్‌లకు వచ్చే ప్రజలకు నిబంధనల వివరాలు ముందుగానే తెలియజేయాలని యజమాను లను ఆదేశించారు. శనివారం మొయినాబాద్ మండలం అజీజ్‌నగర్‌లో చేవెళ్ల డివిజన్ పరిధిలోని వివిధ ఫాంహౌస్ యజమానులతో మొయినాబాద్ పోలీసులు నిర్వహించిన సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా 'సేవ్ అతిథి' అనే నూతన యాప్‌ను ఆవిష్కరించారు. చేవెళ్ల డివిజన్‌లో సుమారు 700 పైగా ఫాంహౌస్‌లు ఉన్నాయని తరుణ్ జోషి తెలిపారు. అసాంఘిక కార్యకలాపాలు, అవాంఛనీయ సంఘటనలు జరిగితే యజమానులే పూర్తి బాధ్యత వహించాల్సి ఉంటుందని హెచ్చరించారు. సీసీ కెమెరాలు ఖచ్చితంగా ఏర్పాటు చేసి గత 30 రోజుల వీడియోలు నిల్వ ఉండేలా చూడాలని సూచించారు.
'సేవ్ అతిథి' యాప్‌లో ఫాంహౌస్‌ల వివరాలు కాగితరహితంగా నమోదు చేయాలని తెలిపారు. ఫాంహౌస్‌లలో నోటీసు బోర్డులు ఏర్పాటు చేసి నిబంధనలు పాటించాలని, ఉల్లంఘనలు జరిగితే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. పోలీసులతో సహకరించి స్థానికంగా మమేకమై ఉండాలని సూచించారు. మొయినాబాద్ ప్రాంతం పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చెందుతోందని, వారాంతపు సెలవుల్లో నగరవాసులు ఎక్కువగా వస్తున్నారని చెప్పారు. మైనర్లకు వసతి కల్పించకూడదని, అవాంఛనీయ ఘటనలు జరగకుండా జాగ్రత్తగా వ్యవహరించాలని యజమానులకు సలహా ఇచ్చారు. ఈ ప్రాంతానికి చెడ్డపేరు రాకుండా అందరూ కలిసి మెలిసి ఉండాలన్నారు. త్వరలో రిసార్టులు, ఫాంహౌస్‌లపై తనిఖీలు జరుగుతాయని, ఈగిల్ టీమ్, డాగ్ స్క్వాడ్ బృందాలు ఇప్పటికే పలు ప్రాంతాల్లో తనిఖీలు చేశాయని గుర్తు చేశారు. నేర నియంత్రణలో అందరూ భాగస్వాములమవ్వాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో చేవెళ్ల డివిజన్ డీసీపీ యోగేష్ గౌతం, ఏసీపీ కిషన్ గౌడ్, మొయినాబాద్ సీఐ మల్లిఖార్జున రెడ్డి, చేవెళ్ల, షాబాద్, శంకరపల్లి, మోకిల పోలీస్ స్టేషన్ల సీఐలు పాల్గొన్నారు.

## ఓఆర్ఆర్‌పై ఇంజినీరింగ్ విద్యార్థి దుర్మరణం

**శంషాబాద్, జూలై 4 (జనంసాక్షి) :**
శంషాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలోని ఓఆర్ఆర్ పెద్దగోల్కొండ సమీపంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో ఓ యువ ఇంజినీరింగ్ విద్యార్థి మృతి చెందాడు. శంషాబాద్ ఫ్యూచర్ సిటీ ఇన్‌స్పెక్టర్ కె. నరేందర్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం. పటాన్‌చెరువులోని ఓ ప్రైవేట్ హాస్టల్ లో ఉంటూ ఇంజినీరింగ్ చదువుతున్న బైరెడ్డి సవంత్ రెడ్డి (21) తన స్నేహితుడు సాయి రెడ్డికి చెందిన ఇన్నోవా క్రిస్టా కారు అనంతరం తెల్లవారుజాము న పెద్ద గోల్కొండ నుంచి గచ్చిబౌలి వైపు వెళ్తుండగా, అతివేగం కారణం గా కారు అదుపుతప్పి ముందుగా వెళ్తున్న రెడీమిక్స్ వాహనం నెం. టిఎస్29టి9780ను వెనుక నుంచి బలంగా ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో కారు ముందు భాగం పూర్తిగా నుజ్జు నుజ్జు కాగా, డ్రైవింగ్ సీటులో ఉన్న సవంత్ రెడ్డి తీవ్ర రక్తగాయాలతో అక్కడికక్కడే మృతి చెందాడు. ఘటనపై మృతుడి బంధువు ఫిర్యాదు మేరకు శంషాబాద్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు ఇన్‌స్పెక్టర్ తెలిపారు.



## దొడ్డి కొమురయ్య ఆశయాలను ముందుకు తీసుకెళ్లాలి

**తెలంగాణ ఉద్యమకారుడు, సీనియర్ జర్నలిస్ట్ పాశం యాదగిరి**

**ముషీరాబాద్, జూలై 04 (జనం సాక్షి):** దొడ్డి కొమురయ్య ఆశయాలను నేటి తరానికి చేరవేసి వాటిని ముందుకు తీసుకెళ్లాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని తెలంగాణ ఉద్యమ కారుడు, సీనియర్ జర్నలిస్ట్ పాశం యాదగిరి అన్నారు. ఈ మేరకు శనివారం తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట తొలి అమరుడు దొడ్డి కొమురయ్య 80వ వర్ధంతి సందర్భంగా ఘన నివాళి కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆయన మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్రం ఏర్పడినప్పటికీ ప్రజలు ఇంకా బానిస సంకెళ్ల నుంచి పూర్తిగా విముక్తి చెందలేదని ఆవేదన వ్యక్తం చేశారు. పెట్టుబడిదారుల ఏజెంట్ల పాలనే కొనసాగుతోందని విమర్శిస్తూ, ప్రజలంతా ఐక్యంగా మరో ప్రజా పోరాటానికి సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. దొడ్డి కొమురయ్య అభిమానులు, ప్రజాస్వామిక వాదులు ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. భూమి కోసం, భుక్తి కోసం, వెట్టి చాకిరి నిర్మూలన కోసం ప్రాణత్యాగం చేసిన దొడ్డి కొమురయ్య త్యాగాలను స్మరించుకున్నారు. అనంతరం ప్రజా కళామండలి కళాకారులు జాన్ ఆధ్వర్యంలో ఆలపించిన చైతన్య గీతాలు సభికులను విశేషంగా ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో డాక్టర్ మండల ఐలయ్య, డాక్టర్ పబ్బతి శ్రీకృష్ణ, కడమంచి రాంబాబు, జాన్, దయ్యాల శ్రీనివాస్, కడకంచి వెంకటేష్, దొడ్డి చంద్రం, దొడ్డి మల్లయ్య, అవుకు సత్యం తదితరులు పాల్గొన్నారు.

# 'చిల్లర' కష్టాలకు చెక్..

**రోజుకు రూ. 2 వేల నుంచి రూ.2.5 కోట్లకు యూపీఐ ఆదాయం**

*రాకెట్ వేగంతో ఆర్టీసీ డిజిటల్ ప్రయాణం*

- 11 నెలల్లో 42.75 కోట్ల డిజిటల్ టికెట్లు
- రూ.505.95 కోట్ల నగదు సంస్థ ఖాతాలో
- యూపీఐ లావాదేవీల్లో 1265.99 శాతం వృద్ధి




**ముషీరాబాద్, జూలై 04(జనంసాక్షి) :**
ఒకప్పుడు ఆర్టీసీ బస్సు ఎక్కాలంటే జేబులో చిల్లర ఉందా లేదా అని చూసుకోవడం ప్రయాణికులకు తలనొప్పిగా మారేది. కండక్టర్‌తో చిన్న చిన్న వాదనలు నిత్యం జరిగేవి. కానీ ఇప్పుడు ఆ కాలం చెల్లిపోయింది. జేబులో ఒక్క రూపాయి నగదు లేకపోయినా స్మార్ట్‌ఫోన్ ఉంటే చాలు.. నిశ్చింతగా బస్సెక్కి ప్రయాణించవచ్చనే ధీమా ప్రయాణికుల్లో పెరిగింది. టీజీఎస్ఆర్టీసీ ప్రవేశపెట్టిన యూపీఐ డిజిటల్ చెల్లింపుల విధానం సంస్థ చరిత్రలోనే సరికొత్త విప్లవానికి తెరలేపింది. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఈ విధానానికి ప్రయాణికుల నుంచి అద్భుతమైన స్పందన వెల్లువెత్తుతోంది. ప్రారంభంలో రోజుకు కేవలం రూ. 2 వేలతో మొదలైన డిజిటల్ లావాదేవీలు నేడు రూ. 2.5 కోట్ల మైలురాయిని అందుకున్నాయి. గత 11 నెలల్లోనే 42.75 కోట్ల డిజిటల్ టికెట్లు జారీ చేసి రూ. 505.95 కోట్ల ఆదాయాన్ని సంస్థ ఖాతాలోకి చేర్చింది. మార్చి 2025లో 5.25 లక్షలుగా ఉన్న డిజిటల్ టికెట్ల సంఖ్య జూన్ 2026 నాటికి 64.17 లక్షలకు చేరి 1122.29 శాతం వృద్ధిని నమోదు చేసింది. యూపీఐ ఆదాయం మార్చి 2025లో రూ. 5.41 కోట్లుగా ఉండగా, జనవరి 2026లో రూ. 73.90 కోట్లకు చేరి 1265.99 శాతం అద్భుత వృద్ధిని సాధించింది.
టికెట్ కౌంటర్ల వద్ద నగదు వినియోగం క్రమంగా తగ్గుతోంది. మొబైల్ యాప్‌లు, కండక్టర్ల వద్ద ఉన్న క్యూఆర్ కోడ్ స్కానింగ్‌పై ప్రయాణికుల్లో నమ్మకం పెరిగింది. ఈ డిజిటల్ మార్పు సంస్థ ఆదాయానికి పూర్తి భద్రత, పారదర్శకత కల్పిస్తోంది. ప్రతి రూపాయి నేరుగా బ్యాంకు ఖాతాకు చేరుతుండటంతో లీకేజీలకు తావు లేకుండా పోయింది.
ప్రయాణికుల సమయం ఆదా, సురక్షిత లావాదేవీలు, కండక్టర్లకు చిల్లర వెతక్కునే తలనొప్పి తొలగింపు వంటి ప్రయోజనాలతో రానున్న రోజుల్లో 100 శాతం 'క్యాష్‌లెస్ ఆర్టీసీ' దిశగా అడుగులు వేగంగా పడుతున్నాయి.

### డిజిటల్ సక్సెస్ మోడల్‌గా ఆర్టీసీ

టీజీఎస్ఆర్టీసీ ఈడీ రాజశేఖర్ మాట్లాడుతూ, డిజిటలైజేషన్ ఒక్కరోజులో వచ్చిన మార్పు కాదని, ప్రయాణికుల అవసరాలను అర్థం చేసుకుని దశలవారీగా అమలు చేస్తున్న ప్రక్రియ అన్నారు. రోజుకు రూ. 2 వేలతో మొదలైన ప్రయాణం రూ. 2.5 కోట్లకు చేరడం ప్రయాణికుల నమ్మకానికి నిదర్శనమన్నారు. యూపీఐ ద్వారా వేగవంతమైన లావాదేవీలు, చిల్లర సమస్యల తొలగింపు, పారదర్శకతతో ఆర్టీసీ డిజిటల్ మోడల్‌గా నిలిచిందని చెప్పారు. రానున్న రోజుల్లో మరింత స్మార్ట్, 100 శాతం క్యాష్‌లెస్ ప్రయాణమే లక్ష్యమని తెలిపారు.

# మోడల్ సోలార్ గ్రామాలపై కడ కార్యాలయంలో అవగాహన సదస్సు

- ఉత్పత్తి జరుగుతున్న విధానాన్ని క్షేత్రస్థాయిలో పరిశీలన
- సోలార్ ప్యానెల్‌లను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి
- రెడ్‌కో వైస్ చైర్మన్, ఎండీ మొహమ్మద్ ముషర్రఫ్ అలీ ఫారూఖీ



**కొడంగల్, జూలై 04(జనం సాక్షి):** మోడల్ సోలార్ గ్రామాల కార్యక్రమంపై కొడంగల్ కడ కార్యాలయంలో శనివారం గ్రామ సర్పంచ్‌లకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి తెలంగాణ పునరుత్పాదక ఇంధన అభివృద్ధి సంస్థ (టీజీ రెడ్‌కో) ఉపాధ్యక్షులు, మేనేజింగ్ డైరెక్టర్ మొహమ్మద్ ముషర్రఫ్ అలీ ఫారూఖీ, జిల్లా కలెక్టర్ దీపక్ తివారీ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.
ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామాల్లో రూఫ్‌టాప్ సోలార్ వ్యవస్థల ఏర్పాటును ప్రోత్సహించడం ద్వారా పునరుత్పాదక ఇంధన వినియోగాన్ని పెంచడంతో పాటు మోడల్ సోలార్ గ్రామాల అభివృద్ధికి దోహదపడుతుందని తెలిపారు. ప్రతి ఇంటిపై సోలార్ ప్యానెల్‌లు ఏర్పాటు చేసుకోవడం వల్ల విద్యుత్ బిల్లుల భారం గణనీయంగా తగ్గుతుందని పేర్కొన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అందిస్తున్న సబ్సిడీలను ప్రజలు సద్వినియోగం చేసుకుని రూఫ్‌టాప్ సోలార్ వ్యవస్థలను ఏర్పాటు చేసుకోవాలని సూచించారు.అనంతరం కొడంగల్ మున్సిపాలిటీ పరిధిలోని రెండో వార్డులో కాంసన్‌పల్లి కిష్టయ్య నివాసంపై ఏర్పాటు చేసిన రూఫ్‌టాప్ సోలార్ ప్యానెల్‌లను టీజీ రెడ్‌కో వైస్ చైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ మొహమ్మద్ ముషర్రఫ్ అలీ ఫారూఖీ పరిశీలించారు.ఈ సందర్భంగా కడా ప్రత్యేక అధికారి వెంకట్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ ప్రశాంత్, రెండో వార్డు కౌన్సిలర్ వాణిశ్రీ మధుసూదన్ యాదవ్‌తో కలిసి సోలార్ ప్యానెల్‌ల ద్వారా విద్యుత్ ఉత్పత్తి జరుగుతున్న విధానాన్ని క్షేత్రస్థాయిలో పరిశీలించారు.ఈ కార్యక్రమంలో అధికారులు,నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## చిక్కడపల్లి సిటీ సెంట్రల్ లైబ్రరీ వద్ద నిరుద్యోగుల నిరసన

**అన్ని నోటిఫికేషన్లు విడుదల చేయాలని డిమాండ్**

**ముషీరాబాద్, జూలై 4 (జనం సాక్షి):** జాబ్ క్యాలెండర్ ప్రకారం అన్ని ప్రభుత్వ ఉద్యోగాల నోటిఫికేషన్లను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ శనివారం చిక్కడపల్లిలోని సిటీ సెంట్రల్ లైబ్రరీ వద్ద నిరుద్యోగులు నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా నిరుద్యోగ జేఏసీ నాయకులు మాట్లాడుతూ, నిరుద్యోగ యువత మద్దతుతో ఏర్పడిన ప్రభుత్వం వారి సమస్యల పరిష్కారంపై కఠిన వైఖరి అవలంబించకుండా, నిరుద్యోగుల పట్ల సానుకూలంగా స్పందించాలని కోరారు. జాబ్ క్యాలెండర్‌లో ప్రకటించిన షెడ్యూల్ ప్రకారం అన్ని ఉద్యోగ నోటిఫికేషన్లను తక్షణమే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. అలాగే, రాష్ట్రంలో పోలీసు శాఖలో ఎస్ఐ, పోలీస్ కానిస్టేబుల్ నియామకాల్లో పోస్టుల సంఖ్యను పెంచి, ఎక్కువ మంది నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నామన్నారు. ఈ నిరసన కార్యక్రమంలో నిరుద్యోగ జేఏసీ నాయకులు నరేష్, శంకర్ నాయక్, రవి యాదవ్, వెంకట్, వీరేష్ పాల్గొన్నారు.

# బోధన్‌లో ఎంఐఎం కాంగ్రెస్ పార్టీకి మిత్రపక్షమా..? ప్రతిపక్షమా..?

- దమ్ముంటే వైస్ చైర్మన్ తన పదవికి రాజీనామా చేయాలి
- బీఆర్ఎస్ బోధన్ పట్టణ పార్టీ అధ్యక్షులు గాండ్ల రవీందర్ యాదవ్




**బోధన్, జూలై 4 ( జనంసాక్షి ) :** కాంగ్రెస్ పార్టీ మద్దతుతో వైస్ చైర్మన్ గా పదవీ బాధ్యతలు చేపట్టిన బోధన్ పట్టణ ఎంఐఎం పార్టీ అధ్యక్షులు ఇలియాస్ కు దమ్ముంటే తన పదవికి రాజీనామా చేసి ఆందోళన బాట పట్టాలని, ఎంఐఎం కాంగ్రెస్ పార్టీకి మిత్రపక్షమా..? ప్రతిపక్షమా..? అని ముందుగా తేల్చాలని బీఆర్ఎస్ బోధన్ పట్టణ అధ్యక్షులు గాండ్ల రవీందర్ యాదవ్ డిమాండ్ చేశారు. శనివారం బోధన్ మాజీ ఎమ్మెల్యే షకీల్ స్వగృహంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో గాండ్ల రవీందర్ యాదవ్ మాట్లాడుతూ, ఎంఐఎం పార్టీ అధిష్టానం ఆదేశాలతో కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ల మద్దతుతో వైస్ చైర్మన్ గా ఎన్నికైన ఇలియాస్ అలీ ప్రభుత్వానికి వ్యతిరేకంగా నిర్వహించే ఆందోళనలో బీఆర్ఎస్ నాయకులు పాల్గొనడం లేదని చెప్పడం సిగ్గుచేటు అన్నారు. ముందుగా కాంగ్రెస్ పార్టీ మద్దతుతో వైస్ చైర్మన్ గా ఎన్నుకున్న తన పదవిని రాజీనామా చేసి మాట్లాడాలని ఆయన హితవు పలికారు. ఎంఐఎం పార్టీ బోధన్ పట్టణ అధ్యక్షులు మున్సిపల్ వైస్ చైర్మన్ తమ పార్టీ స్టాండ్ ఏంటో చెప్పాలని ఆయన స్పష్టం చేశారు. రాజకీయ జీవితంలో కేసులు సహజమేనని అయితే బోధన్ మున్సిపల్ చరిత్రలో ఎన్నడూ లేని విధంగా సోషల్ మీడియాలో ప్రచారాలు చేయడం సిగ్గుచేటు అన్నారు. బోధన్ పట్టణంలోని బీఆర్ఎస్ కౌన్సిలర్లు బోధన్ ఎమ్మెల్యే, ప్రభుత్వ సలహాదారు సుదర్శన్ రెడ్డికి తమ వార్డులలో నిధులు మంజూరు చేయాలని విన్నవించడం జరిగిందని అయితే వార్డులకు నిధులు మంజూరు చేయకుంటే తమను గెలిపించిన ప్రజలతో కలిసి ఆందోళన బాట పట్టేందుకు సైతం బీఆర్ఎస్ కౌన్సిలర్లు సిద్ధంగా ఉన్నారనే విషయాన్ని గ్రహించాలన్నారు. రాజకీయ పబ్బం కోసం చిల్లర రాజకీయాలు మానుకోవాలన్నారు. సుదర్శన్ రెడ్డికి ఎదురు తిరిగినప్పుడు తనపై కేసులు నమోదయ్యాయని అయితే వాటిని చట్టానికి లోబడి ఎదుర్కోవడం జరుగుతుందని అంతేగాని సోషల్ మీడియాలో విచిత్ర ప్రచారాలు చేస్తూ, కుటుంబాలను రోడ్డుపై తీసుకొచ్చిన సందర్భాలు లేవని ఆయన గుర్తు చేశారు. ఇప్పటికైనా ఎంఐఎం తమ పార్టీ స్టాండ్ ను బహిర్గతం చేసి ప్రజా సమస్యల పరిష్కారంలో ఆందోళన చేస్తే బీఆర్ఎస్ పార్టీ కౌన్సిలర్లు పూర్తి మద్దతు ఇస్తారని బోధన్ పట్టణ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు గాండ్ల రవీందర్ యాదవ్ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు గుమ్ముల అశోక్ రెడ్డి, ముబీన్, అజార్ తదితరులు పాల్గొన్నారు.

# సుంకిరెడ్డి మెగా ఉచిత కంటి వైద్య శిబిరం ప్రారంభం

- పేదలకు ఆరోగ్య సేవలు అందించడం మరువలేనిది
- గ్రామీణులకు ఐక్యత ఫౌండేషన్ ద్వారా ఉచిత సేవలు
- ఉచితంగా కంటి శుక్లాల శస్త్రచికిత్సలు, అద్దాలు పంపిణీ
- తెలంగాణ రాష్ట్ర టాస్క్ సిఓఓ, ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి



**తలకొండపల్లి, జూలై 4 ( జనంసాక్షి ) :** గ్రామీణ ప్రాంత ప్రజలకు ఉచిత కంటి వైద్య సేవలు అందించడం మరువలేని సేవ అని రాష్ట్ర టాస్క్ సీఓఓ, ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి అన్నారు. శనివారం తలకొండపల్లి మండల కేంద్రంలోని దేవకీ గార్డెన్స్‌లో ఐక్యత ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సుంకిరెడ్డి మెగా ఉచిత కంటి వైద్య శిబిరాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, "ఐక్యత ఆరోగ్య భరోసా" కార్యక్రమంలో భాగంగా గత రెండేళ్లుగా మాడ్గుల, ఆమనగల్, వెల్దండ, కల్వకుర్తి మండలాల్లో మెగా ఉచిత కంటి వైద్య శిబిరాలను శంకర నేత్రాలయ (చెన్నై) సంయుక్త భాగస్వామ్యంలో విజయవంతంగా నిర్వహించామని తెలిపారు. తలకొండపల్లి మండలంలో ఐదో శిబిరాన్ని ఏర్పాటు చేసి పరిసర గ్రామాల ప్రజలకు అందుబాటులోకి తెచ్చామన్నారు. కంటి చూపు భగవంతుడు ప్రసాదించిన అమూల్య వరమని, చిన్న చిన్న కంటి సమస్యలను నిర్లక్ష్యం చేయకుండా ముందస్తుగా పరీక్షలు చేయించుకోవాలని ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ శిబిరంలో ఉచిత కంటి పరీక్షలు, ఉచిత కంటి అద్దాల పంపిణీతో పాటు కంటి శుక్లాలు (క్యాటరాక్ట్) ఉన్నవారికి మొబైల్ సర్జికల్ యూనిట్‌లో పూర్తి ఉచిత శస్త్రచికిత్సలు చేపట్టనున్నట్లు వివరించారు.ఇప్పటి వరకు నాలుగు శిబిరాల ద్వారా 569 మంది పేదలకు ఉచిత కంటి శస్త్రచికిత్సలు, 10 వేల మందికి పైగా ఉచిత కంటి అద్దాలు అందించామని సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి తెలిపారు. ప్రజల ఆరోగ్యమే తమకు ప్రధాన ప్రాధాన్యమని, భవిష్యత్తులో మరిన్ని గ్రామాల్లో ఇలాంటి సేవా కార్యక్రమాలను విస్తరిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో తలకొండపల్లి మండలం మరియు పరిసర గ్రామాల నుంచి వందలాది మంది ప్రజలు పాల్గొని కంటి పరీక్షలు చేయించుకున్నారు. వైద్యుల బృందం పరీక్షించి అవసరమైన వారికి ఉచిత అద్దాలు అందించి, శస్త్రచికిత్స అవసరమైన వారిని నమోదు చేసింది. ఈ సందర్భంగా శంకర నేత్రాలయ ఎన్ఆర్ఐ సభ్యులు నారాయణ రెడ్డి, తలకొండపల్లి ఎంపీడీఓ సీతారామమ్మ, స్థానిక సర్పంచులు కటికల శేఖర్ యాదవ్, భారతమ్మ, అనిత శ్రీనివాస్, జంగమ్మ బాలస్వామి, నిర్మల శ్రీశైలం, కళ్యాణ్ నాయక్, ఉపసర్పంచులు, మాజీ సర్పంచులు, సీనియర్ నాయకులు, ఐక్యత ఫౌండేషన్ సభ్యులు,

# వానా కాలం పంట కొనుగోళ్లకు 100 రోజుల ముందస్తు ప్రణాళిక

- వేగవంతంగా మిల్లింగ్ ప్రక్రియ
- సమన్వయంతో రబీ కొనుగోళ్ల ప్రక్రియ విజయవంతం
- పౌర సరఫరాల శాఖ సంచాలకులు శ్యాం ప్రసాద్ లాల్



**కరీంనగర్ బ్యూరో, జూలై 4 (జనంసాక్షి) :** రానున్న వానాకాలం పంట కొనుగోళ్ల ప్రక్రియ సజావుగా సాగేందుకు ఇప్పటినుండే ప్రణాళిక రూపొందిస్తున్నట్లు రాష్ట్ర పౌరసరఫరాల శాఖ సంచాలకులు శ్యాం ప్రసాద్ లాల్ పేర్కొన్నారు. వానా కాలం పంట కొనుగోళ్లకు 100 రోజుల ముందస్తు ప్రణాళిక, గత ఖరీఫ్ లో సేకరించిన ధాన్యం మిల్లింగ్ తదితర అంశాలపై ఉమ్మడి కరీంనగర్ జిల్లా రైస్ మిల్లర్ల అసోసియేషన్ ప్రతినిధులు, జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారులు, పౌరసరఫరాల సంస్థ జిల్లా మేనేజర్లతో కరీంనగర్ కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో రాష్ట్ర పౌరసరఫరాల శాఖ సంచాలకులు శ్యాం ప్రసాద్ లాల్ మాట్లాడుతూ... రానున్న వానాకాలం పంట కొనుగోళ్లకు ఇప్పటినుండి ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్లు తెలిపారు. గత యాసంగిలో మిల్లర్లు, అధికారుల సమన్వయ సహకారంతో రాష్ట్రంలో సుమారు 82 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేశామని వివరించారు. రానున్న వానాకాలం కొనుగోళ్లకు అధికారులు, మిల్లర్లు సమన్వయంతో ముందస్తుగా ప్రణాళిక సిద్ధం చేయాలని అన్నారు. ఈ వానాకాలంలోనూ 80 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం దిగుబడి అంచనా వేస్తున్నామని, ఇందుకు తగినట్టుగా సమాయత్తం అవ్వాలని సూచించారు. ప్రభుత్వం నిర్దేశించిన గడువు ముగిసేలోగా వంద శాతం ధాన్యం మిల్లింగ్ లక్ష్యాలను పూర్తి చేయాలని ఆయన ఆదేశించారు. సీఎంఆర్ లక్ష్యాలను సకాలంలో చేరుకోవడానికి అవసరమైతే మిల్లుల్లో పని గంటలను పెంచి, నిరంతరాయంగా మిల్లింగ్ ప్రక్రియ కొనసాగేలా చూడాలన్నారు. ప్రభుత్వం నుండి ప్రతి మిల్లుకు ఒక మానిటరింగ్ అధికారిని నియమించాలని సూచించారు. పౌరసరఫరాల శాఖ అధికారులు, తహసీల్దార్లు నిరంతరం క్షేత్రస్థాయిలో రైస్ మిల్లులను సందర్శించి మిల్లింగ్ ప్రక్రియను పర్యవేక్షించాలని సూచించారు. ఈ సమావేశంలో ఉమ్మడి కరీంనగర్ జిల్లా రైస్ మిల్లర్స్ అసోసియేషన్ ప్రతినిధులు, జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారులు, పౌరసరఫరాల సంస్థ మేనేజర్లు పాల్గొన్నారు.

# గ్రామాలకు ఇచ్చే నిధులన్నీ కేంద్రానివే..

## కాంగ్రెస్ జీతాలకు డైవర్ట్ చేస్తోంది

- రేవంత్ ప్రభుత్వం నయాపైసా ఇవ్వడం లేదు
- అందుకే అభివృద్ధి కుంటుపడుతోంది
- కాంగ్రెస్ ప్రభుత్వాన్ని నిలదీయాలి
- కథలాపూర్‌లో కేంద్ర మంత్రి బండి సంజయ్ హాట్ కామెంట్



**కథలాపూర్/మేడిపల్లి, జూలై 4 (జనం సాక్షి):** గ్రామ పంచాయతీలకు ఇచ్చే నిధులన్నీ కేంద్ర ప్రభుత్వమే ఇస్తోందని, ఆ నిధులను రాష్ట్ర ప్రభుత్వం జీతభత్యాలకు డైవర్ట్ చేస్తోందని కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ ఆరోపించారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం గ్రామాల అభివృద్ధికి నయాపైసా కూడా ఇవ్వడం లేదని విమర్శించారు.
శనివారం కథలాపూర్ మండలంలోని గంభీర్‌పూర్, పోసానిపేట, ధూంపేట్ గ్రామాల్లో సీసీ రోడ్లు, డ్రెయిన్ పనుల శంకుస్థాపన చేసిన బండి సంజయ్, గ్రామస్థుల సమస్యలను విని పరిష్కారం చేస్తానని హామీ ఇచ్చారు. గ్రామాల అభివృద్ధి కోసం వచ్చే నిధులన్నీ కేంద్రమే ఇస్తోందని, రాష్ట్ర ప్రభుత్వం ఎలాంటి నిధులు ఇవ్వడం లేదని స్పష్టం చేశారు. ఉజ్వల గ్యాస్ కనెక్షన్లు, టాయిలెట్ల నిర్మాణం వంటి పనులు కూడా కేంద్ర నిధులతోనే జరుగుతున్నాయన్నారు. ఉమ్మడి మేడిపల్లి మండలంలోని కాచారం, దమ్మన్నపేట్, దేశాయిపేట్, మన్నెగూడెం గ్రామాల్లో సీసీ రోడ్ల నిర్మాణ పనుల శంకుస్థాపన చేసిన బండి సంజయ్, రాష్ట్ర ప్రభుత్వం ఎస్ఐఆర్‌ను ఉపయోగించుకొని హిందువుల ఓట్లను తొలగించేందుకు మజ్లిస్‌తో కుమ్మక్కై కుట్ర చేస్తోందని హాట్ కామెంట్ చేశారు. రాష్ట్రంలో బీజేపీ ఎదుగుతోందనే భయంతో కాంగ్రెస్, బీఆర్ఎస్ మ్యాచ్ ఫిక్సింగ్ చేస్తున్నాయని ఎద్దేవా చేశారు.
కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ అభివృద్ధికి రూ.22 వేల కోట్లు తెచ్చినట్లు, రహదారుల నిర్మాణం కోసం రూ.10 వేల కోట్లు ఖర్చు చేస్తున్నట్లు తెలిపారు. దసరా నాటికి కరీంనగర్-వరంగల్ హైవే పనులు పూర్తి చేస్తామని, జగిత్యాల-కరీంనగర్ హైవే పనులు త్వరలో ప్రారంభిస్తామని హామీ ఇచ్చారు. గన్నేరువరం బ్రిడ్జి నిర్మాణం కూడా త్వరలో ప్రారంభమవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షులు, గ్రామ అధ్యక్షులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# విద్యార్థులకు కార్పొరేట్ స్థాయి విద్య

## రూ.200 కోట్లతో వైఐఐఆర్ఎస్ నిర్మాణం

- మూడపల్లిలో శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్
- పేద విద్యార్థుల భవిష్యత్తుకు కొత్త ఆశ..జిల్లాలో విద్యా విప్లవం
- టీజీఈడబ్ల్యూ ఐడీసీ ఆధ్వర్యంలో అత్యాధునిక విద్యాలయం

**చందుర్తి, జూలై 4 (జనం సాక్షి):** సకల సౌకర్యాలతో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూళ్లు నిర్మిస్తున్నామని, పేద విద్యార్థులకు కార్పొరేట్ స్థాయి విద్యను అందించడమే లక్ష్యమని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ అన్నారు. చందుర్తి మండలం మూడపల్లి గ్రామంలో టీజీఈడబ్ల్యూ ఐడీసీ ఆధ్వర్యంలో రూ.200 కోట్ల నిధులతో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ (వైఐఐఆర్ఎస్) నిర్మాణానికి శనివారం ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ముఖ్య అతిథులుగా హాజరై శంకుస్థాపన చేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ, యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్ వేములవాడ నియోజకవర్గానికి ఒక మణిహారంగా నిలుస్తుందన్నారు. రాష్ట్ర విద్యా విధానంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమూల మార్పులు చేస్తున్నారని, పేద విద్యార్థులకు కార్పొరేట్ స్థాయి విద్యను అందించేందుకు కృషి చేస్తున్నారని తెలిపారు. ఈ స్కూల్‌లో 2600 మంది విద్యార్థులు చదువుతారని, భవన నిర్మాణాన్ని 18 నెలల్లో పూర్తి చేస్తామన్నారు. జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ, వేములవాడ నియోజకవర్గంలో అన్ని వసతులతో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ విద్యాలయం అందుబాటులోకి వస్తుందని తెలిపారు. టీజీఈడబ్ల్యూ ఐడీసీ ఎండీ గణపతి రెడ్డి మాట్లాడుతూ, రాష్ట్రంలో 105 యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూళ్లు మంజూరు చేయగా, 60 చోట్ల పనులు మొదలయ్యాయని తెలిపారు. కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ నాగుల సత్యనారాయణ గౌడ్, వేములవాడ మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు, మార్కెట్ కమిటీ చైర్మన్లు, సర్పంచులు, నాయకులు, కార్యకర్తలు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# విద్యా వైద్య రంగాల్లో పెద్దపల్లి అగ్రస్థానం

- రూ.2.62 కోట్ల సీఎం సహాయనిధి చెక్కులు పంపిణీ
- పేదింటి ఆడపడుచులకు కల్యాణ లక్ష్మి-షాదీ ముబారక్ అండ
- ప్రభుత్వ వైద్య సేవలు అందరూ వినియోగించుకోవాలి
- ప్రజా సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం ఎమ్మెల్యే విజయరమణరావు



**పెద్దపల్లి, జూలై 4 (జనం సాక్షి):** పెద్దపల్లి జిల్లా విద్య, వైద్య రంగాల్లో అగ్రస్థానంలో ఉందని ప్రభుత్వ విప్, పెద్దపల్లి ఎమ్మెల్యే విజయరమణ రావు అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని ఆర్ఆర్ గార్డెన్స్‌లో నియోజకవర్గ వ్యాప్తంగా 578 మంది సీఎం రిలీఫ్ ఫండ్ (సీఎంఆర్ఎఫ్) లబ్ధిదారులకు రూ.2.62 కోట్లు విలువైన చెక్కులు పంపిణీ చేశారు. అదేవిధంగా పెద్దపల్లి మండలం, పట్టణ పరిధిలోని 101 మంది కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ లబ్ధిదారులకు రూ.1.01 కోట్ల విలువైన చెక్కులు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయరమణ రావు మాట్లాడుతూ, అనారోగ్య సమస్యలతో బాధపడుతున్న వారికి వైద్య ఖర్చుల నిమిత్తం రాష్ట్ర ప్రభుత్వం సకాలంలో ఆర్థిక సాయం అందిస్తోందని తెలిపారు. ఇప్పటికే 348 మందికి లేటర్ ఆఫ్ క్రెడిట్ (ఎల్ఓసీ) ద్వారా రూ.9.88 కోట్లు వరకు సాయం అందించి వారికి భరోసా కల్పించామన్నారు. కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాలు కొనసాగించి పేద, మధ్యతరగతి కుటుంబాల ఆడపడుచులకు అండగా నిలుస్తున్నామని పేర్కొన్నారు. ప్రజా సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యమని, మహిళల సాధికారతకు ఈ పథకాలు దోహదపడుతున్నాయని ఎమ్మెల్యే వివరించారు. ప్రజలు ప్రభుత్వ సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. ఫ్రీ బస్సు సౌకర్యం, రైతులకు సన్న వడ్ల బోనస్, ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులు, సన్న బియ్యం, 200 యూనిట్ల ఉచిత విద్యుత్ వంటి అనేక సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తున్నామని చెప్పారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్రం సస్యశ్యామలం దిశగా పయనిస్తోందన్నారు.
రైతులకు యూరియా కొరత లేకుండా ఇప్పటికే 25 వేల మెట్రిక్ టన్నులు నిల్వ చేశామని, ఖరీఫ్ సీజన్‌లో సన్న వరి రకాలు (బీపీటీ, హెచ్ఎంటీ సోనా, జై శ్రీరామ్, తెలంగాణ సోనా, వరంగల్-44, 1638, 7715) సాగు చేయాలని సూచించారు. అధిక యూరియా వాడకం వల్ల భూమి సారవంతత తగ్గే ప్రమాదం ఉందని, ప్రత్యామ్నాయ పంటలు, ముఖ్యంగా ఆయిల్‌పామ్ సాగుపై దృష్టి సారించాలని రైతులకు సలహా ఇచ్చారు. కేంద్ర ప్రభుత్వం రైతులకు ఎలాంటి సహాయం చేయడం లేదని విమర్శించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ నూగిల్ల మల్లయ్య, పెద్దపల్లి మున్సిపల్ చైర్మన్, మాజీ ఎంపీపీ గోపగాని సారయ్య గౌడ్, వ్యవసాయ మార్కెట్ చైర్మన్లు, డైరెక్టర్లు, కౌన్సిలర్లు, సర్పంచులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## వానాకాలం వ్యవసాయ సాగుకు

# అన్ని శాఖలు సమన్వయంతో సన్నద్ధం

- రైతులకు విత్తనాలు, ఎరువులు సకాలంలో అందాలి
- నకిలీ విత్తనాలు, ఎరువులపై కఠిన చర్యలు
- సీజనల్ వ్యాధుల నియంత్రణకు ముందస్తు చర్యలు
- మధ్యాహ్న భోజన పథకం నాణ్యతతో అమలు

**కామారెడ్డి, జూలై 4 (జనం సాక్షి):** వానాకాలం-2026 వ్యవసాయ సీజన్‌ను విజయవంతం చేసేందుకు అన్ని శాఖలు సమన్వయంతో పని చేయాలని జిల్లా కలెక్టర్ ఆశీష్ సాంగ్వాన్ సూచించారు. రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు హైదరాబాద్ నుంచి నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా కలెక్టర్ పాల్గొని, తర్వాత జిల్లా అధికారులతో సమీక్ష నిర్వహించారు.
వ్యవసాయం, త్రాగునీరు, సాగునీరు, ప్రజారోగ్యం, విద్య, ఉద్యానవనం, ఆయిల్‌పామ్ విస్తరణ, రైతు రిజిస్ట్రీ, సూక్ష్మ సాగునీటి ప్రాజెక్టులు, మధ్యాహ్న భోజన పథకం తదితర అంశాలపై సమగ్ర సమీక్ష జరిగింది. రైతులకు విత్తనాలు, ఎరువులు సకాలంలో అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని, నకిలీ విత్తనాలు, ఎరువుల అక్రమ రవాణా, నిల్వలపై కఠిన చర్యలు చేపట్టాలని ఆదేశించారు. రైతు రిజిస్ట్రీ నమోదును వేగవంతం చేసి పంటల వైవిధ్యీకరణకు ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు.
వర్షాకాలంలో సీజనల్ వ్యాధుల నియంత్రణకు ప్రత్యేక చర్యలు చేపట్టాలని, జిల్లా స్థాయిలో కంట్రోల్ రూమ్‌లు, ర్యాపిడ్ రెస్పాన్స్ బృందాలు సిద్ధంగా ఉంచాలని ఆదేశించారు. ప్రభుత్వ పాఠశాలల్లో అల్పాహారం, మధ్యాహ్న భోజన పథకాలను నాణ్యతతో అమలు చేయాలని, ఆహార భద్రత, పరిశుభ్రత ప్రమాణాలు తప్పనిసరిగా పాటించాలని సూచించారు. ఫేషియల్ రికగ్నిషన్, డిజిటల్ డ్యాష్‌బోర్డ్ ద్వారా పథకాల అమలును సమర్థవంతంగా పర్యవేక్షించాలని ఆదేశించారు. జిల్లాలో వానాకాలం వ్యవసాయ సీజన్‌కు ఎలాంటి కొరత లేకుండా విత్తనాలు, ఎరువులు సరఫరా చేయాలని, ప్రత్యామ్నాయ పంటల సాగుపై రైతులకు అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ ఆశీష్ సాంగ్వాన్ జిల్లా అధికారులకు సూచించారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా అన్ని శాఖలు అప్రమత్తంగా పని చేయాలని పేర్కొన్నారు. ఈ సమీక్షలో అదనపు కలెక్టర్ విక్టర్, ప్రొహిబిషన్ డిప్యూటీ కలెక్టర్ రవితేజ్, డీఆర్‌డీఏ పీడీ దామోదర్, వ్యవసాయ శాఖ జిల్లా అధికారి మోహన్ రెడ్డి, జిల్లా పరిషత్ సీఈఓ చందర్, ఉద్యానవన శాఖ, విద్యాశాఖ, ప్రణాళిక శాఖ అధికారులు పాల్గొన్నారు.

# అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు

## ప్రారంభోత్సవాలు చేసిన జిల్లా ఇంచార్జి మంత్రి సీతక్క



**నిజామాబాద్ జిల్లా ప్రతినిధి జూలై 04: జనం సాక్షి**
నిజామాబాద్ జిల్లా ఇందల్వాయి మండలం వెంగల్ పాడ్, తిర్మన్ పల్లి గ్రామాలలో పలు అభివృద్ధి పనులకు శనివారం జిల్లా ఇంచార్జి మంత్రి, రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, మహిళ శిశు సంక్షేమం, గ్రామీణ నీటి సరఫరా శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క శంకుస్థాపనలు చేశారు. రాంపూర్ తండా నుండి వెంగల్ పాడ్ తండా వరకు రూ.5.48 కోట్ల అంచనా వ్యయంతో చేపడుతున్న బీ.టీ రోడ్డు నిర్మాణానికి, అలాగే కే.కే తండా నుండి మెగ్యానాయక్ తండా వరకు రూ. 2.94 కోట్ల వ్యయంతో చేపడుతున్న రోడ్డు నిర్మాణ పనులకు భూమి పూజ చేశారు. అనంతరం తిర్మన్ పల్లిలో గల ప్రభుత్వ గిరిజన సంక్షేమ రెసిడెన్షియల్ జూనియర్ కళాశాలలో అదనపు సదుపాయాల కల్పనలో భాగంగా నూతనంగా నిర్మించిన వసతి గృహ భవన సముదాయం, కిచెన్ డైనింగ్ హాల్ లను లాంఛనంగా ప్రారంభించారు. పాఠశాల ఆవరణలో మొక్కలు నాటారు. నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ ఆర్.భూపతి రెడ్డి మంత్రితో కలిసి శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ, మారుమూల గిరిజన తండాలు, గ్రామాలలో అభివృద్ధి పనులలో పాల్గొనడం ఎంతో సంతోషం కలిగించిందని అన్నారు. గిరిజన ప్రాంతాల అభివృద్ధికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి పని చేస్తోందని తెలిపారు. రూరల్ ఎమ్మెల్యే భూపతి రెడ్డి మాట్లాడుతూ, విద్యారంగ అభివృద్ధి కోసం ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందని గుర్తు చేశారు. పిల్లలు చక్కగా చదువుకుని ఉన్నత స్థాయిలో రాణించాలన్నదే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆశయమని అన్నారు. ప్రభుత్వ అభిమతానికి అనుగుణంగా రూరల్ నియోజకవర్గంలో గిరిజన తండాలు, ట్రైబల్ వెల్ఫేర్ విద్యా సంస్థల్లో మౌలిక సదుపాయాలు మెరుగుపరుస్తున్నామని తెలిపారు. ఏకధాటిగా వర్షం కురుస్తున్నా లెక్క చేయకుండా స్థానిక ప్రజలు, గిరిజనులు మంత్రికి ఘన స్వాగతం పలికి, ఎంతో ఉత్సాహంగా ఈ కార్యక్రమాల్లో పాల్గొన్నారు. కళాశాల విద్యార్థినులతో కలిసి సంప్రదాయ గిరిజన నృత్యంలో మంత్రి పాల్గొన్నారు. అంతకుముందు పాఠశాల ఆవరణలో మొక్కలు నాటారు. మహిళా సంఘాల సభ్యులకు చెక్కులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమాలలో రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్ బిన్ హందాన్, అదనపు కలెక్టర్ భుజంగ రావు, రాష్ట్ర వ్యవసాయ కమిషన్ సభ్యుడు గడుగు గంగాధర్, ఐడీసీఎంఎస్ చైర్మన్ తారాచంద్ నాయక్, నిజామాబాద్ ఆర్డీఓ రాజేంద్ర కుమార్, జిల్లా పంచాయతీ అధికారి శ్రీనివాస్ రావు, నిజామాబాద్ మార్కెట్ కమిటీ చైర్మన్ ముప్ప గంగారెడ్డి, మాజీ చైర్మన్ నగేష్ రెడ్డి, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంతిరెడ్డి రాజిరెడ్డి, తిర్మన్ పల్లి సర్పంచ్ చింతల కిషన్ తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యోగుల సంక్షేమమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యం

- త్వరలో కొత్త రూపంలో ఎంప్లాయీ హెల్త్ స్కీం
- పీఆర్‌సీ, డీఏలపై సానుకూల చర్చలు
- పెండింగ్ బిల్లులు, బకాయిలు దశలవారీగా విడుదల
- పెన్షనర్ల సమస్యలపై ప్రత్యేక దృష్టి : ఎంప్లాయిస్ జేఏసీ రాష్ట్ర చైర్మన్ మారం జగదీశ్వర్



**కరీంనగర్ బ్యూరో, జులై 4 (జనంసాక్షి) :** ఉద్యోగుల సంక్షేమం, ఆరోగ్య భద్రత, ఆర్థిక ప్రయోజనాల పరిరక్షణలో తెలంగాణ ప్రభుత్వం చిత్తశుద్ధితో పని చేస్తోందని టీఎన్‌జీవోల కేంద్ర సంఘం రాష్ట్ర అధ్యక్షులు, ఎంప్లాయిస్ జేఏసీ రాష్ట్ర చైర్మన్ మారం జగదీశ్వర్ తెలిపారు. ఉద్యోగులు ఎలాంటి అపోహలకు గురికావద్దని స్పష్టం చేశారు. కరీంనగర్ జిల్లా ఎంప్లాయిస్ జేఏసీ చైర్మన్ దారం శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆయన, ఉద్యోగుల ఆరోగ్య భద్రతను మరింత బలోపేతం చేసేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని వివరించారు. త్వరలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు అధ్యక్షతన జరిగే ఉన్నత స్థాయి సమావేశంలో ఉద్యోగ సంఘాల ప్రతినిధులు, జేఏసీ నాయకులు, ప్రభుత్వ ఉన్నతాధికారులు పాల్గొని ఎంప్లాయీ హెల్త్ స్కీం అమలు విషయంలో విస్తృత చర్చ జరపనున్నట్లు తెలిపారు.
ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రత్యేక ఆదేశాల మేరకు కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులకు లభించే వైద్య సదుపాయాలకు తీసిపోని విధంగా అత్యాధునిక, పారదర్శక, నాణ్యమైన ఎంప్లాయీ హెల్త్ స్కీంను రూపొందిస్తున్నామని జగదీశ్వర్ పేర్కొన్నారు. ఎంప్లాయీ హెల్త్ ట్రస్ట్ నిర్వహణ పూర్తిగా పారదర్శకంగా ఉండేలా సమర్థులైన అధికారులు, ఉద్యోగ సంఘాల ప్రతినిధులతో కమిటీని ఏర్పాటు చేశామన్నారు. ఉద్యోగుల విశ్వాసాన్ని నిలబెట్టేలా ట్రస్ట్ సమర్థవంతంగా పని చేసేలా అన్ని చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. పీఆర్‌సీ, డీఏల అంశాలపై ప్రభుత్వం సానుకూల దృక్పథంతో ఉందని, ఉద్యోగులకు ఎలాంటి నష్టం జరగకుండా నిర్ణయాలు తీసుకుంటామని తెలిపారు. పెండింగ్ డీఏ బకాయిలు, ఏరియర్ల చెల్లింపులపై ఉద్యోగ సంఘాలతో నిరంతరం చర్చలు జరుపుతున్నామన్నారు. ముఖ్యమంత్రి సూచనల మేరకు పెండింగ్ బిల్లులను దాదాపు పూర్తిస్థాయిలో క్లియర్ చేశామని, మిగిలిన బకాయిలను దశలవారీగా విడుదల చేస్తామని వివరించారు. పెన్షనర్ల సమస్యల పరిష్కారంపైనా ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారిస్తోందని పేర్కొన్నారు. ఈ సమావేశంలో జిల్లా ఎంప్లాయిస్ జేఏసీ చైర్మన్ దారం శ్రీనివాస్ రెడ్డి, జిల్లా కార్యదర్శి సంగేం లక్ష్మణరావు, గెజిటెడ్ అధికారుల సంఘం జిల్లా అధ్యక్షులు మడిపల్లి కాళీ చరణ్ గౌడ్, వివిధ ఉద్యోగ సంఘాల నాయకులు, జేఏసీ ప్రతినిధులు పాల్గొన్నారు.

# సింగరేణి దక్షిణ భారత ఇంధన భద్రతకు కీలకం

- 10-15 ఏళ్ల దీర్ఘకాలిక ప్రణాళిక సిద్ధం చేయాలి
- కొత్త గనుల వేలంలో పాల్గొని బ్లాకులు సాధించాలి
- కోల్ గ్యాసిఫికేషన్‌లో అడుగు పెట్టాలి
- కార్మికులకు పారదర్శకంగా సమాచారం అందించాలి



**హైదరాబాద్, జూలై 04 జనం సాక్షి :** దక్షిణ భారతదేశ ఇంధన భద్రతలో సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ మరింత కీలక పాత్ర పోషించాలని కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి జి. కిషన్ రెడ్డి స్పష్టం చేశారు. శనివారం సింగరేణి భవన్‌లో సంస్థ పనితీరు, భవిష్యత్ కార్యాచరణపై సుదీర్ఘ సమీక్ష నిర్వహించిన ఆయన, రానున్న 10 నుంచి 15 ఏళ్ల కాలానికి అనుగుణంగా సమగ్ర దీర్ఘకాలిక కార్యాచరణ ప్రణాళిక సిద్ధం చేయాలని ఆదేశించారు.
దేశంలో విద్యుత్ అవసరాలు వేగంగా పెరుగుతున్న నేపథ్యంలో బొగ్గు ఉత్పత్తిని గణనీయంగా పెంచాలని, ఉత్పత్తి వ్యయాన్ని తగ్గించి పని సామర్థ్యాన్ని మెరుగుపరచాలని మంత్రి సూచించారు. బొగ్గు శాఖ నిర్వహించే రానున్న గనుల వేలంలో సింగరేణి పాల్గొని కొత్త బ్లాకులు సాధించాలని, కోల్ గ్యాసిఫికేషన్ రంగంలోనూ అడుగులు వేయాలని ఆదేశించారు. ముఖ్యంగా రామగుండం పారిశ్రామిక ప్రాంతంలోని ఫెర్టిలైజర్ పరిశ్రమలను దృష్టిలో ఉంచుకుని చిన్న స్థాయి నుంచైనా కోల్ గ్యాసిఫికేషన్ ప్రాజెక్టును చేపట్టాలని సూచించారు.
ఎల్‌నినో ప్రభావం కారణంగా వ్యవసాయం, పారిశ్రామిక రంగాల్లో విద్యుత్ డిమాండ్ పెరిగే అవకాశం ఉందని, దీనికి తగినట్లు బొగ్గు ఉత్పత్తి, సరఫరా వ్యవస్థలను ముందస్తుగా బలోపేతం చేయాలని మంత్రి పేర్కొన్నారు. రవాణా కాంట్రాక్టులను వేగంగా ఖరారు చేసి అదనపు ఉత్పత్తి సకాలంలో వినియోగదారులకు చేరేలా చూడాలని ఆదేశించారు.
సంస్థ అభివృద్ధికి కార్మికులు కీలకమని, వారికి సంస్థ వాస్తవ స్థితిగతులను పారదర్శకంగా వివరించి వారి విశ్వాసాన్ని పెంపొందించాలని మంత్రి సూచించారు. ప్రభుత్వ సంస్థలు పోటీ మార్కెట్‌లో నిలబడాలంటే నాణ్యతా ప్రమాణాలు పెంచుకుని అంకితభావంతో పని చేయాలని అన్నారు. సింగరేణి అభివృద్ధికి కేంద్రం పూర్తి సహకారం అందిస్తుందని హామీ ఇచ్చారు. సమావేశంలో సింగరేణి సీఎండీ డాక్టర్ బుద్ధప్రకాష్ జ్యోతి సంస్థలోని ప్రస్తుత సవాళ్లు, కొత్త ప్రాజెక్టులు, సెంట్రల్ పబ్లిక్ సెక్టార్ ఎంటర్‌ప్రైజెస్ స్టేటస్ తొలగింపు వల్ల ఏర్పడుతున్న అటవీ భూ సేకరణ సమస్యలను వివరించారు. ఈ అంశాలపై త్వరలో సానుకూల నిర్ణయాలు తీసుకుంటామని, ఒడిశాలోని నైనీ గని బొగ్గు రవాణా సమస్యలను పరిష్కరించడానికి రాష్ట్ర ప్రభుత్వంతో మాట్లాడతామని కిషన్ రెడ్డి హామీ ఇచ్చారు. ఈ సమీక్షలో కేంద్ర బొగ్గు శాఖ కార్యదర్శి విక్రమ్ దేవ్ దత్, సంయుక్త కార్యదర్శి సంజీవ్ కుమార్ కస్సి, సింగరేణి డైరెక్టర్లు, ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# పుస్తకాల మోత.. ఫీజుల వాత

- మధ్యతరగతికి అందని ప్రైవేట్ విద్య
- ఇద్దరు పిల్లల్లో ఒకరు ప్రైవేటు, మరొకరు ప్రభుత్వ బడి
- చదువు కోసం అప్పుల భారం
- సుప్రీం నిబంధనలు అతిక్రమించే పాఠశాలలు




**వికారాబాద్, జూలై 04 జనం సాక్షి :** ప్రస్తుతం విద్య వ్యాపారంగా మారడంతో మధ్యతరగతి తల్లిదండ్రులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఎల్‌కేజీ నుంచే లక్షలు ఫీజులు వసూలు చేస్తున్న ప్రైవేట్ పాఠశాలలు పుస్తకాల వ్యాపారం కూడా చేసి మధ్యతరగతి కుటుంబాలను ఆర్థికంగా కుదిపేస్తున్నాయి. చదువు కోసం అప్పులు తీసుకోవడం సాధారణమవుతుండగా, ఇద్దరు పిల్లలున్న ఇంట్లో ఒకరిని ప్రైవేటు బడిలో, మరొకరిని ప్రభుత్వ బడిలో చదివిస్తున్న పరిస్థితి విస్తృతమవుతోంది.
వికారాబాద్ జిల్లాలో పుట్టగొడుగుల్లా పెరుగుతున్న ప్రైవేట్ విద్యాసంస్థలు ఫీజుల మోత మోగిస్తున్నాయి. పాఠ్యపుస్తకాలను అధిక ధరలకు ఆన్‌లైన్‌లో రహస్యంగా అమ్మి అదనపు ఆదాయం పొందుతున్నాయి. విద్యార్థి సంఘాల ధర్నాలు, ఆందోళనల నేపథ్యంలో ఈ వ్యాపారాన్ని మరింత రహస్యంగా కొనసాగిస్తున్నట్లు ఆరోపణలు వస్తున్నాయి. చిన్న పిల్లలు భారీ పుస్తకాల సంచులు మోసి నానా అవస్థలు పడుతున్నారు. ఫీజుల భారం తట్టుకోలేక అనేక మధ్యతరగతి కుటుంబాలు ఒక పిల్లవాడిని ప్రైవేటు, మరొకరిని ప్రభుత్వ పాఠశాలలో చదివిస్తున్నాయి.
ప్రైవేట్ విద్యపై సరైన నియంత్రణ లేకపోవడం వల్ల సమస్యలు తీవ్రమవుతున్నాయి. సుప్రీం కోర్టు నిబంధనలను అతిక్రమిస్తూ ఎల్‌కేజీ నుంచే ఆధార్ కార్డు వివరాలు సేకరిస్తున్న పాఠశాలలు ఎక్కువగా ఉన్నాయి. ఒకటవ తరగతి నుంచి ఆరవ తరగతి వరకు ఆధార్ లేకుండా విద్యార్థులను చేర్చుకోవాలన్న సుప్రీం కోర్టు ఆదేశాలను బేఖాతరు చేస్తున్నారు. అనుమతులు లేకుండా కొత్త పాఠశాలలు వస్తున్నా అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారని ప్రజా సంఘాలు ఆరోపిస్తున్నాయి. ప్రైవేట్ పాఠశాలల్లో 25 శాతం రాయితీ కింద చేరిన విద్యార్థుల నుంచి కూడా వివిధ రూపాల్లో అదనపు డబ్బులు వసూలు చేస్తున్నారని ఆరోపణలు ఉన్నాయి. విద్యార్థుల సంఖ్యలో ప్రభుత్వ బడులు 52 శాతం, ప్రైవేటు బడులు 48 శాతం వాటా కలిగి ఉన్నాయి. ప్రభుత్వ రెసిడెన్షియల్ పాఠశాలలను మరింత బలోపేతం చేసి, పట్టణ-గ్రామీణ ప్రాంతాల్లో నాణ్యమైన విద్య అందించాలని డిమాండ్ వ్యక్తమవుతోంది. ఈనెల 10న అన్ని విద్యాసంస్థల్లో బంద్‌కు విద్యార్థి సంఘాలు పిలుపునిచ్చాయి. ఫీజుల నియంత్రణ, పుస్తకాల వ్యాపారంపై కఠిన చర్యలు తీసుకోవాలని తల్లిదండ్రులు ప్రభుత్వాన్ని కోరుతున్నారు.

జనంసాక్షి
www.janamsakshi.org
ఆదివారం
05 జూలై 2026

# నగర హోటళ్లలో నాణ్యత డొల్ల

- అపరిశుభ్ర వాతావరణం..కల్తీ పదార్థాలు
- దాడులు చేస్తున్నా పట్టించుకోకుండా అమ్మకాలు
- వందరోజుల్లో 185 కేసులు నమోదు



హైదరాబాద్, జులై 4 (జనంసాక్షి) : ఆహార కల్తీపై హెచ్-ఫాస్ట్ ఉక్కుపాదం మోపింది. నగరంలోని హోటళ్లు, రెస్టారెంట్లలో దాడులు చేసిన హెచ్-ఫాస్ట్ అధికారులు భారీగా కేసులు నమోదు చేశారు. 100 రోజుల్లో దాదాపు 185 కేసులను నమోదు చేశారు. దాడుల్లో 121.87 టన్నుల కల్తీ, నాణ్యతలేని ఆహార పదార్థాలను స్వాధీనం చేసుకున్నారు. మార్చి 19న ప్రారంభమైన హెచ్-ఫాస్ట్ దాడులకు 100 రోజులు పూర్తి అయ్యింది. ఈ వంద రోజుల్లో రాజేంద్రనగర్ జోన్‌లో అత్యధికంగా 55 కేసులు, గోల్కొండలో 44 కేసులు నమోదు అయ్యాయి. దాదాపు 27 టన్నులకు పైగా నకిలీ అల్లం, వెల్లుల్లి పేస్ట్‌ను స్వాధీనం చేసుకున్నారు. రసాయనాలతో మగ్గబెట్టిన 25.8 టన్నుల పండ్లను అధికారులు సీజ్ చేశారు. 60 టన్నులకు పైగా చికెన్ వ్యర్థాలు, 15 టన్నుల నాణ్యతలేని చికెన్, మాంసాన్ని స్వాధీనం చేసుకున్నారు. హెచ్-ఫాస్ట్ అధికారుల దాడుల్లో కల్తీ కోవా, పనీర్, పెరుగు, నెయ్యి, క్రీమ్, టీ పొడి భారీగా పట్టుబడింది. ఆరోగ్యానికి హానికరమైన 247 కేసులను జీహెచ్ఎంసీ ఫుడ్ సేఫ్టీ విభాగానికి బదిలీ చేశారు. ప్రజల ఫిర్యాదుల ఆధారంగా 90 కేసులు నమోదవగా... పనీర్ అవుట్‌లెట్లపై 70 కేసులు నమోదు అయ్యాయి. నాణ్యమైన ఆహారం విషయంలో హోటళ్లు, రెస్టారెంట్లు, బేకరీలకు హెచ్-ఫాస్ట్ అధికారులు కఠిన మార్గదర్శకాలు జారీ చేశారు. ఎఫ్ఎస్ఎస్ఏఐ లైసెన్స్, ఈఎఈక్ష విధానం, వాడిన నూనె పునర్వినియోగంపై ఆంక్షలు విధించారు. కల్తీ మాఫియాపై అవసరమైతే పీడీ యాక్ట్ ప్రయోగిస్తామని సీపీ వీసీ సజ్జనర్ హెచ్చరిక జారీ చేశారు. ప్రతి రోజు సగటున 15 కల్తీ ఆహార ఫిర్యాదులు అందుతున్నట్లు వెల్లడించారు. కల్తీ సమాచారం ఉంటే డయల్ 100, వాట్సాప్, ఫోన్ నంబర్ 8712661212కు సమాచారం ఇవ్వాలని సీపీ సజ్జనార్ విజ్ఞప్తి చేశారు.

# వర్షాభావ జిల్లాల్లో క్షేత్రస్థాయిలో పర్యటించండి

- ప్రత్యామ్నాయ పంటల ప్రణాళికలను సిద్ధం చేయండి
- రైతులకు ప్రత్యామ్నాయ పంటలపై అవగాహన కల్పించండి
- కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్‌లో సిఎస్ సంజయ్ జాజు



హైదరాబాద్, జూలై4 (జనంసాక్షి) : తక్కువ వర్షపాతం నమోదైన జిల్లాల అధికారులు అత్యంత అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్లు సిఎస్ సంజయ్ జాజు ఆదేశించారు. వర్షభావ పరిస్థితులను అధిగమించేందుకు జిల్లాల వారీగా ప్రత్యామ్నాయ పంటల ప్రణాళికలను తక్షణమే సిద్ధం చేయాలని, దీనివల్ల రైతులకు ఆదాయం పెరుగుతుందని పేర్కొన్నారు. రాష్ట్రంలోని అన్ని జిల్లాల కలెక్టర్లతో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు శనివారం వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. వ్యవసాయం, ఆరోగ్యం, సురక్షిత తాగునీరు, విద్యా శాఖల పురోగతిపై సుదీర్ఘంగా సమీక్షించిన ఆయన, రైతులకు సకాలంలో నాణ్యమైన విత్తనాలు, ఎరువుల సరఫరా జరిగేలా గట్టి నిఘా ఉంచాలని, పంటల వైవిధ్యం పై క్షేత్రస్థాయిలో విస్తృత అవగాహన కల్పించాలని అధికారులను ఆదేశించారు. ఇదే సమయంలో కాలానుగుణ వ్యాధుల నివారణకు వివిధ శాఖల మధ్య సమన్వయం తప్పనిసరని సీఎస్ స్పష్టం చేశారు. పారిశుధ్యం, దోమల నియంత్రణపై ప్రత్యేక చర్యలు చేపడుతూనే, వ్యాధుల పట్ల ప్రజల్లో అవగాహన పెంచాలని, విద్యుత్ సరఫరాను నిరంతరం పర్యవేక్షించాలని సూచించారు. గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో ఎక్కడా కొరత లేకుండా సురక్షిత తాగునీటి సరఫరాకు అత్యంత ప్రాధాన్యమివ్వాలని కలెక్టర్లను ఆదేశించారు. విద్యా శాఖకు సంబంధించి, పాఠశాలల్లో మధ్యాహ్న భోజన వంటశాలలకు అనువైన స్థలాలను గుర్తించి, అక్కడ మౌలిక సదుపాయాల అభివృద్ధిని వేగవంతం చేయాలన్నారు. ఈ ప్రాధాన్యతా అంశాలన్నింటినీ కలెక్టర్లు స్వయంగా క్షేత్రస్థాయిలో పర్యవేక్షిస్తూ, నిరంతర సమీక్షలు జరపాలని సీఎస్ సంజయ్ జాజు ఆదేశించారు.

## ప్రజారోగ్య పరిరక్షణకు పకడ్బందీ చర్యలు

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు ప్రజారోగ్య పరిరక్షణకు పకడ్బందీ చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు అధికారులను ఆదేశించారు. రాష్ట్రంలో ఆహార భద్రతా నిబంధనలను కట్టుదిట్టంగా అమలు చేయాలని, కల్తీ ఆహార పదార్థాలపై ప్రత్యేక దృష్టి సారించి నిరంతరం తనిఖీలు చేపట్టాలని సిఎస్ పేర్కొన్నారు. డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ రాష్ట్ర సచివాలయంలో శనివారం సిఎస్ సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డ్రగ్ కంట్రోలర్ విభాగం, ఫుడ్ సేఫ్టీ విభాగాలు సమన్వయంతో పని చేస్తూ రాష్ట్రంలో ఆహార భద్రతా ప్రమాణాల అమలు, నాణ్యతలపై నిరంతరం తనిఖీలు నిర్వహించి ప్రజలకు నాణ్యమైన ఆహారాన్ని అందించేందుకు తగు చర్యలు తీసుకోవాలన్నారు. ఇప్పటి వరకు ఉన్న రెండు విభాగాలను ఏకతాటిపై నడిపేందుకు తగిన ప్రతిపాదనలను వారం రోజుల్లోగా సిద్ధం చేయాలని సిఎస్ సూచించారు. దీంతో ఆయా విభాగాలు సమర్థవంతంగా విధులు నిర్వహించేందుకు అవకాశం ఉందన్నారు. ఇతర రాష్ట్రాల్లో అమలు చేస్తున్న విధానాన్ని అధ్యయనం చేసి మన రాష్ట్రంలో కూడా తగిన విధంగా అమలు చేసేందుకు తగిన ప్రణాళికలను రూపొందించాలన్నారు. రాష్ట్రంలో ఇప్పటివరకు నమోదైన కేసులు, వాటి పురోగతి, సిబ్బంది తదితర అంశాలపై చర్చించారు. సమావేశంలో సిఎం సలహాదారు, ఎక్స్-అఫీషియో ప్రత్యేక ప్రధాన కార్యదర్శి కె.రామకృష్ణారావు, డిజిపి సి.వి.ఆనంద్, సిఎంఒ ప్రిన్సిపల్ సెక్రటరీలు శేషాద్రి, ఎన్.శ్రీధర్, జిఏడి ప్రిన్సిపల్ సెక్రటరీ అహ్మద్ నదీం, అడిషనల్ డిజి(ఇంటెలిజెన్స్) విజయ్ కుమార్, వైద్యశాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ క్రిస్టినా చొంగ్తూ, జిహెచ్ఎంసి కమిషనర్ ఆర్.వి.కర్ణన్, వైద్యశాఖ కమిషనర్ సంగీతా, డ్రగ్ కంట్రోలర్ డిజి అవినాష్ మొహంతి ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# 1970 గజాల పార్కును కాపాడిన హైడ్రా

- రూ. 20 కోట్ల విలువైన భూమికి హైడ్రా ఫెన్సింగ్




హైదరాబాద్, జులై 04 (జనంసాక్షి) : పార్కుల కబ్జాలను తొలగించి.. కాలనీవాసులకు ప్రాణవాయువుతో పాటు సేదదీరేందుకు వెసులుబాటు కల్పిస్తున్న హైడ్రా శనివారం మరో పార్కును కాపాడింది. లే ఔట్ వేసినప్పుడు పార్కుగా చూపించి.. తర్వాత ప్లాట్లుగా మార్చేస్తున్న వైనాన్ని అడ్డుకుంది. మేడ్చల్ - మల్కాజిగిరి జిల్లా మేడ్చల్ మండలం, గ్రామంలోని సర్వే నంబర్ 873, 882లో 13.31 ఎకరాల మేర 256 ప్లాట్లతో సాయి శ్రీ నిలయ పేరిట 2000 సంవత్సరంలో లే ఔట్ వేశారు. ప్లాట్ నంబర్లు 111, 112, 113, 114, 115, 116 కలిపి మొత్తం 1,970 చదరపు గజాల విస్తీర్ణం పార్కు కోసం కేటాయించారు. ఇందులోని సుమారు 400 చదరపు గజాల స్థలాన్ని కొందరు అక్రమంగా ఆక్రమించి, ప్లాట్లుగా విభజించి, ప్రీకాస్ట్ కాంక్రీట్ బ్లాకులతో ప్రహరీ నిర్మించారని సాయి శ్రీ నిలయ రెసిడెన్సీ వెల్ఫేర్ సొసైటీ ప్రతినిధులు హైడ్రా ప్రజావాణిలో ఫిర్యాదు చేశారు. సంబంధిత శాఖల అధికారులతో హైడ్రా క్షేత్రస్థాయిలో పరిశీలించింది. పార్కు కబ్జాను నిర్ధారించుకుంది. శనివారం ఈ మేరకు పార్కు స్థలంలో ప్రీకాస్ట్ కాంక్రీట్ బ్లాకులతో నిర్మించిన ప్రహరీలను తొలగించింది. పార్కు హద్దులను నిర్ధారించింది. పార్కు స్థలంగా పేర్కొంటూ హైడ్రా బోర్డులు ఏర్పాటు చేసింది. పార్కు స్థలం చుట్టూ హైడ్రా ఫెన్సింగ్ వేసింది. శనివారం హైడ్రా కాపాడిన పార్కు స్థలం విలువ రూ. 20 కోట్ల వరకూ ఉంటుందని అంచనా. కబ్జాలను తొలగించి 1970 గజాల పార్కును కాపాడిన హైడ్రాకు కాలనీ నివాసితులు కృతజ్ఞతలు తెలిపారు. హైడ్రాకు ఫిర్యాదు చేసిన వెంటనే క్షేత్రస్థాయిలో పరిశీలించి.. సంబంధిత శాఖల అధికారులతో పాటు.. కాలనీవాసులతో విచారించి చర్యలు తీసుకోవడాన్ని అభినందించారు. ప్లాట్ల సేల్ డీడ్‌ల ప్రకారం ఉన్న హద్దులు ఆధారంగా పార్కు స్థలాన్ని నిర్ధారించుకుని వెంటనే ఆక్రమణలు తొలగించి పార్కుగా పేర్కొంటూ బోర్డులు ఏర్పాటు చేయడంపట్ల హర్షం వ్యక్తం చేశారు.

# సింగరేణి సేవలు విస్తరించాలి

- 10-15 ఏళ్ల దీర్ఘకాలిక కార్యాచరణతో ముందుకు సాగాలి
- సంస్థ అభివృద్ధికి సంపూర్ణ సహకారం అందిస్తాం
- కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి జి.కిషన్ రెడ్డి
- హైదరాబాద్ సింగరేణి భవన్ లో సింగరేణిపై ప్రత్యేక సమీక్ష




హైదరాబాద్ (జనంసాక్షి) : దక్షిణ భారతదేశంలో ఏకైక ప్రధాన బొగ్గు ఉత్పత్తి సంస్థగా ఉన్న సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ రానున్న రోజుల్లో తన సేవలను మరింత విస్తృత పరచాలని, కొత్త గనులు సాధించి పెరుగుతున్న దేశ ఇంధన అవసరాలకు తోడ్పాటును అందించాలని కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి జి. కిషన్ రెడ్డి అన్నారు. శనివారం హైదరాబాద్లోని సింగరేణి భవన్లో ఆయన సింగరేణి సంస్థ పనితీరు, భవిష్యత్ కార్యాచరణపై సుదీర్ఘంగా సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన సింగరేణి గనుల ఉత్పత్తి, రవాణా, ఓవర్ బారదేన తొలగింపునకు సంబంధించిన వివరాలను కొత్త గనులు వాటి ఉత్పత్తి వివరాలు, అనుమతుల స్థితిగతులపై గనుల వారీగా కూలంకశంగా సమీక్షించారు. సింగరేణి సంస్థ బొగ్గు ఉత్పత్తి పెంచడం కోసం అవసరమైన కొత్త బ్లాక్ల ను బొగ్గు శాఖ నిర్వహించే వేలం పాటలో పాల్గొని సాధించాలని సూచించారు. దేశంలో విద్యుత్ అవసరాలు వేగంగా పెరుగుతున్న నేపథ్యంలో రానున్న 10 నుంచి 15 సంవత్సరాలకు అనుగుణంగా సమగ్ర కార్యాచరణ ప్రణాళికను సిద్ధం చేయాలని ఆదేశించారు. దేశ ఇంధన రంగంలో ఇంకా సుదీర్ఘ కాలం బొగ్గు కీలక పాత్ర పోషించనున్నదని కనుక బొగ్గు ఉత్పత్తిని గణనీయంగా పెంచడంపై దృష్టి సారించాలని, ఉత్పత్తి వ్యయాన్ని తగ్గిస్తూ, పని సామర్థ్యాన్ని మరింతగా పెంచే చర్యలు చేపట్టాలని సూచించారు. సంస్థ వాణిజ్యపరమైన విజయాలకే పరిమితం కాకుండా దేశ భవిష్యత్ ఇంధన అవసరాలను దృష్టిలో ఉంచుకుని దీర్ఘకాలిక వ్యూహాలతో ముందుకు సాగాలని ఆయన సూచించారు. దేశంలో కోల్ గ్యాసిఫికేషన్‌కు విస్తృత అవకాశాలు ఉన్నాయని, దక్షిణ భారత దేశంలో ఉన్న ఏకైన ప్రభుత్వ రంగ బొగ్గు సంస్థగా ప్రారంభ దశలో చిన్న స్థాయిలో అయినా కోల్ గ్యాసిఫికేషన్ ప్రాజెక్టు చేపట్టడంపై దృష్టి సారించాలని సూచించారు. ముఖ్యంగా రామగుండం పారిశ్రామిక ప్రాంతంలో ఉన్న ఫెర్టిలైజర్స్ తదితర పరిశ్రమలను దృష్టిలో ఉంచుకొని ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవటానికి కోల్ గ్యాసిఫికేషన్ కు పూనుకోవాలన్నారు. ఎల్ నినో ప్రభావం తీవ్రంగా ఉండనున్న నేపథ్యంలో వ్యవసాయ, ఇతర పారిశ్రామిక రంగాల్లో విద్యుత్ వినియోగం తీవ్రంగా పెరిగే అవకాశం ఉన్నందున విద్యుత్ ఉత్పాదనకు తగినంత బొగ్గు అందించడానికి కోలిండియా తోపాటు సింగరేణి కూడా సంసిద్ధంగా ఉండాలని పేర్కొన్నారు. రానున్న రోజుల్లో విద్యుత్ అవసరాలు పెరగనున్న నేపథ్యంలో బొగ్గు ఉత్పత్తి, సరఫరా వ్యవస్థలను ముందుగానే బలోపేతం చేసి విద్యుత్ ఉత్పత్తికి నిరంతర ఇంధన సరఫరా ఉండేలా చర్యలు చేపట్టాలని సూచించారు. ఈ సమావేశంలో సింగరేణి సీఎండీ డాక్టర్ బుద్ధప్రకాష్ జ్యోతి, కేంద్ర బొగ్గు శాఖ కార్యదర్శి విక్రమ్ దేవ్ దత్, సంయుక్త కార్యదర్శి సంజీవ్ కుమార్ కస్సి, కేంద్ర బొగ్గు శాఖ మంత్రి ప్రైవేట్ సెక్రటరీ పంకజ్ జైన్, బొగ్గు శాఖ సలహాదారులు వీరా రెడ్డి, సింగరేణి డైరెక్టర్లు ఎల్ వి సూర్యనారాయణ, కె.వెంకటేశ్వర్లు, గౌతమ్ పోట్రు, ఎం.తిరుమలరావు, ఈడీ(కోల్ మూమెంట్) బి.వెంకన్న, జీఎం(కో ఆర్డినేషన్, మార్కెటింగ్) టి.శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# నీలోఫర్‌లో పసికందును వదిలేసిన తల్లిదండ్రులు

హైదరాబాద్, జులై4 (జనంసాక్షి) : అనారోగ్యంతో బాధపడుతున్న రోజుల పసికందును తల్లిదండ్రులు నిర్దయగా వదిలేసి వెళ్లిపోయారు. ఈ దారుణ ఘటన నగరంలోని నాంపల్లి నీలోఫర్ ఆస్పత్రిలో చోటు చేసుకుంది. ఒడిశాకు చెందిన దంపతులు తమ ఆరు రోజుల మగ శిశువును ఆస్పత్రిలో చేర్చారు. శిశువు శ్వాసకోస సమస్యతో బాధపడు తున్నాడు. ఏప్రిల్ 25న శిశువును నీలోఫర్‌లో చేర్చిన తల్లిదండ్రులు అక్కడి నుంచి అదృశ్యమయ్యారు. పసికందుకు సంబంధించిన వారు ఎవరూ లేకపోవడంతో ఆస్పత్రి సిబ్బంది పోలీసులకు ఫిర్యాదు చేశారు. అయితే పసికందును నీలోఫర్ ఆస్పత్రి వైద్యులు ఎంతో జాగ్రత్తగా చూసుకున్నారు. ఎన్‌బీసీయూలో చికిత్స అందించి.. శిశువును కాపాడారు. ఆసుపత్రి ఆర్ఎంఒ ఫిర్యాదు మేరకు నాంపల్లి పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. పసికందును సంరక్షణ కోసం శిశు విహార్‌కు తరలిస్తున్నట్లు పోలీసులు వెల్లడించారు. శిశువు తల్లిదండ్రులను త్వరలోనే పట్టుకుంటామని తెలిపారు.


# బంగారంతో లోదుస్తుల తయారీ

### ఇరాక్ ఎంపీ అవినీతి బట్టబయలు

బాగ్దాద్, జులై4 (జనంసాక్షి) : బాత్‌రూమ్‌లోని కమోడ్‌లను కూడా కొందరు సంపన్నులు బంగారంతో తయారు చేసుకున్న ఉదంతాలు మనకు తెలుసు. కానీ ఇరాక్‌లోని ఒక ఎంపీ ఇంటిపై దాడి చేసిన అవినీతి నిరోధక శాఖ అధికారులు విలువైన వజ్రాలు, బంగారం, కట్టల కట్టల డబ్బు, ఖరీదైన వస్తువులు చూసి ఆశ్చర్య పోలేదు కానీ, బంగారంతో తయారు చేసిన ఖరీదైన లోదుస్తుల జతను చూసి షాక్ తిన్నారు. దీంతో ఈ బికినీ జత సామాజిక మాధ్యమంలో వైరల్‌గా మారింది. తీవ్ర అవినీతి ఆరోపణలు ఉన్న ఈ మహిళా ఎంపీ అలియా నస్ఫీఫ్ ఇంటి నుంచి అధికారులు 1.33 కోట్ల డాలర్లు అంటే సుమారు రూ. 148 కోట్లు నగదు, బంగారం, నగలు, వజ్రాలు, ఇతర వస్తువులు స్వాధీనం చేసుకున్నారు.

# రాష్ట్ర ప్రభుత్వ కనువిప్పు కోసమే కేటీఆర్ పర్యటన

- మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్



కాళేశ్వరం, జూలై 4 (జనం సాక్షి) : గోదావరినదిలో వృధాగా పోతున్న నీటిని ఎత్తిపోసే అవకాశం ఉన్నా ప్రభుత్వం వహిస్తున్న నిర్లక్ష్యాన్ని ఎండగడుతూ రాష్ట్ర ప్రభుత్వానికి కనువిప్పు కలిగే విధంగా బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ భూపాలపల్లి జిల్లా కాళేశ్వరం వద్ద కల కన్నెపల్లి పంపుహౌజ్ పర్యటన చేపట్టినట్లు మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ తెలిపారు. నేడు కేటీఆర్ పర్యటన నేపథ్యంలో ఆయన కన్నెపల్లి పంపుహౌజ్‌ను సందర్శించిన అనంతరం మీడియాతో మాట్లాడారు. మేడిగడ్డ బరాజ్ పిల్లర్లు దెబ్బతిన్నాయన్న సాకుతో ప్రభుత్వం రెండేళ్లుగా ప్రాజెక్టులో నీళ్లు ఆపడం లేదన్నారు. మేడిగడ్డ బరాజ్‌కు సంబంధం లేకుండా కన్నెపల్లి పంపుహౌజ్ ద్వారా నీటిని ఎత్తిపోసే అవకాశం ఉందని, ప్రతి రోజు ఒక టీఎంసీ నీరు వృదాగా పోతున్నా ముఖ్యమంత్రి, స్థానిక ఎమ్మెల్యే చోద్యం చూస్తున్నారని అన్నారు. రెండేళ్లుగా ప్రాజెక్టుల్లో నీళ్లు ఆపకపోవడం మూలంగా ఈ ప్రాంతంలో భూగర్బజలాలు అడుగంటి పోయి రైతులు సాగునీటి కోసం ఇబ్బందులు పడుతున్నారని ఈ విషయాలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లేందుకే మాజీ మంత్రి , బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కన్నెపల్లి పంపుహౌజ్ సందర్శన చేపట్టినట్లు ఆయన వివరించారు. కేటీఆర్ పర్యటన సందర్భంగా నియోజకవర్గంలోని బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు, అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొని దిగ్విజయం చేయాలని ఆయన పిలుపునిచ్చారు.

# చినుకు పడితే రోడ్డంతా చెరువే!



సిరికొండ (జనం సాక్షి) : చిన్నపాటి వర్షం కురిసినా సిరికొండ మండలం రాజుల్‌గూడ గ్రామం నుంచి నారాయణపూర్ గ్రామం వరకు రహదారి చెరువును తలపిస్తోంది. అడుగడుగునా గుంతలు, వాటిలో నిలిచిపోయిన వర్షపు నీటితో వాహనదారులు ప్రాణాలను అరచేతిలో పెట్టుకుని ప్రయాణించాల్సిన పరిస్థితి నెలకొంది. రహదారిపై ఎక్కడ గుంత ఉందో, ఎక్కడ రోడ్డు ఉందో గుర్తించలేని దుస్థితి ఏర్పడింది. వర్షం కురిసిన ప్రతిసారీ ఈ మార్గంలో ప్రయాణం దుర్భరంగా మారుతోంది. ముఖ్యంగా రాత్రి వేళల్లో గుంతలు కనిపించక ద్విచక్ర వాహనదారులు ప్రమాదాలకు గురవుతున్నా అధికారులు మాత్రం చూసీచూడనట్లు వ్యవహరిస్తున్నారని గ్రామస్థులు మండిపడు తున్నారు. నిత్యం ఈ రహదారిపై రాకపోకలు సాగించే విద్యార్థులు, రైతులు, ఉద్యోగులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. రహదారి మరమ్మతుల కోసం పలుమార్లు అధికారుల దృష్టికి తీసుకెళ్లినా ఎలాంటి చర్యలు చేపట్టలేదని గ్రామస్థులు వాపోయారు. మరిన్ని ప్రమాదాలు జరిగేలోపు గుంతలను పూడ్చి రహదారికి తక్షణమే మరమ్మతులు చేపట్టాలని వారు డిమాండ్ చేశారు. ప్రజల ప్రాణాలకు ముప్పుగా మారిన ఈ రహదారిపై ఇప్పటికైనా అధికారులు స్పందించాలని, స్థానిక ఎమ్మెల్యే అనిల్ జాదవ్ ప్రత్యేక చొరవ తీసుకుని శాశ్వత పరిష్కారం చూపించాలని గ్రామస్థులు కోరుతున్నారు.

# ప్రజల మధ్య నుంచి ఎదిగిన ప్రజానాయకుడు రేవంత్ రెడ్డి

- అలాంటి నాయకుడిపై విపక్షాలు వ్యక్తిగత విమర్శలు చేయడం మానుకోవాలి
- మంత్రి దనసరి అనసూయ సీతక్క



నిజామాబాద్, జూలై 4 (జనంసాక్షి) : కొండారెడ్డి పల్లెలో పుట్టి జెడ్పీటీసీగా ప్రజా జీవితాన్ని ప్రారంభించిన రేవంత్ రెడ్డి నేడు రాష్ట్ర ముఖ్యమంత్రిగా ప్రజల ఆశయాలను నెరవేర్చే నాయకుడిగా ఎదిగారని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి డా. దనసరి అనసూయ సీతక్క అన్నారు. ప్రజా జీవితంలో 20 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. ప్రజల మధ్య నుంచి ఎదిగిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని వ్యక్తిగతంగా లక్ష్యంగా చేసుకుని బీజేపీ, బీఆర్ఎస్ నాయకులు విమర్శలు చేయడం మానుకోవాలని సూచించారు. ప్రజా సమస్యలు, ప్రభుత్వ విధానాలపై నిర్మాణాత్మకంగా మాట్లాడితేనే ప్రతిపక్షాలకు గౌరవం లభిస్తుందని అన్నారు. నిజామాబాద్ జిల్లా పర్యటనలో భాగంగా వివిధ అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొన్న అనంతరం మీడియాతో మాట్లాడిన మంత్రి సీతక్క, ప్రజల మధ్య నుంచే ఎదిగిన నాయకుడిగా రేవంత్ రెడ్డి ప్రజల కష్టసుఖాలను ప్రత్యక్షంగా తెలుసుకుని పాలన సాగిస్తున్నారని పేర్కొన్నారు. రైతు, యువత, మహిళలు, పేదల సమస్యలను అర్థం చేసుకుని వాటి పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తున్న ప్రజానాయకుడని కొనియాడారు. రాష్ట్రాన్ని మరింత అభివృద్ధి పథంలో నడిపించాలని, ఆయనకు ఆయురారోగ్యాలు కలగాలని ఆకాంక్షించారు. నిజామాబాద్ రూరల్ నియోజకవర్గంలో ఎమ్మెల్యే భూపతి రెడ్డి విజ్ఞప్తి మేరకు గిరిజన సంక్షేమానికి సంబంధించిన హాస్టళ్లు, వసతి గృహాలు, డైనింగ్ హాళ్లు ప్రారంభించామని తెలిపారు. విద్యార్థులకు మెరుగైన మౌలిక వసతులు కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమని చెప్పారు. తండాలకు రహదారి సౌకర్యం కల్పించేందుకు రూ.7 కోట్లతో రెండు రోడ్లను ప్రారంభించామని, పంచాయతీరాజ్ శాఖ ద్వారా సుమారు రూ.80 కోట్లు, ఆర్అండ్‌బీ శాఖ ద్వారా మరో రూ.90 కోట్లతో రోడ్ల అభివృద్ధి పనులు మంజూరయ్యాయని తెలిపారు. టెండర్లు పూర్తయ్యాయని, వర్షాకాలం అనంతరం పనులు ప్రారంభమవుతాయని చెప్పారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం రాష్ట్రాలపై ఆర్థిక భారం మోపుతోందని మంత్రి సీతక్క ఆరోపించారు. మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో కేంద్ర వాటాను తగ్గించి రాష్ట్రాలపై అదనపు భారం మోపిందని అన్నారు.




Printed, Published and Owned by M.M.RAHMAN Printed at M/s. Manair Enterprises, Plot No. 16E/4, IDA, Kattedan, Ranga Reddy Dist, Telangana - 500077, Published at Flat No. 301, 8-2-273, 276 & 277, 3rd Floor,Pavani Estate, Indradhanush Complex,Road No. 2, Banjara Hills,Hyderabad – 500034, Telangana, Editor : M.M.RAHMAN RNI No. APTEL/2013/50370